26-7Pg1exHMNWJQE.qxdo/p:26-7Pg1exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

26-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 177 పేజీలు: 12 వెల: 6.50


ముంబయిలో భారీ వర్షాలు
విమానాలకు అంతరాయం

5లో


లోక్‌సభలో కంగన
తొలి ప్రసంగం

# నరహంతకుల ఆటలు సాగనివ్వం

## శాంతి భద్రతల్లో రాష్ట్రాన్ని నం.1 చేస్తా

## మహిళలపై అసభ్య పోస్టులు పెట్టినా చర్యలే

## శాంతిభద్రతలపై అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పించిన సిఎం చంద్రబాబు



గురువారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై 25,ప్రభాతవార్తప్రతినిధి:** నేరస్తులెవ్వరు చట్టం దృష్టి నుంచి తప్పించుకోలేరని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.నేరాలు చేసిన నరహంతక శక్తుల ఆటలు సాగనీయ మన్నారు. రౌడీయిజం, అరాచకాలను అత్యంత కఠినంగా అణచివేయడంతో పాటు,దేశంలోనే శాంతి భద్రతలకు ఆదర్శంగా రాష్ట్రాని నిలుపుతామన్నారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలు మానసికంగా, శారీరకంగా వేదన అనుభవించారని సిఎం చంద్ర బాబు అన్నారు. పోలీసుల అండతో వైఎస్సార్సీ నేతలు ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేశారని ఆక్షేపించారు. శాసన మండలిలో 3 రాజధానుల బిల్లు సమయంలో దుర్మార్గంగా ప్రవర్తించారన్నారు. మండలి ఛైర్మన్ పనిచేయకుండా చేసి గొడవ పడ్డారన్నారు. శాసనసభలో శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేసారు,ఆయా అంశాలను వివరిస్తూ సిఎం మాట్లాడారు.

గత ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్య మైంది. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారు. వైఎస్సార్సీ నేతలతో కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘించారు. అధికార పార్టీ నేతలతో విభేదిస్తే పోస్టింగ్‌లు ఇవ్వకుండా వీఆర్‌లో ఉంచేవారు. ఐదేళ్లపాటు విఆర్‌లో ఉన్న అధికారులూ ఉన్నారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా విధ్వంసం చేశారు. బాబ్లీ కేసు తప్ప నాపై గతంలో ఎప్పుడూ కేసులు లేవు. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక నాపై 17 కేసులు, పవన్‌కల్యాణ్‌పై 7 కేసులు నమోదుచేశారు. ప్రతిపక్ష నేతలను అణచి వేసేందుకు యత్నించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై దాదాపు 60కిపైగా కేసులు పెట్టారు. ప్రస్తుత హోం మంత్రి అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును లాకప్‌లో చిత్రహింసలు పెట్టారు. దానికి సంబంధించిన వీడియోలు చూసి నాటి సిఎం పైశాచికానందం పొందారు >>2



## పోలవరంలో కొత్త 'డయాఫ్రం'

# నిర్మాణానికి నిర్ణయం

### నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

### రేపు నీతిఆయోగ్ భేటీలో డయాఫ్రం వాల్ ప్రతిపాదన

**విజయవాడ, జులై 25, ప్రభాతవార్తప్రతినిధి:** దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్టుకు కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ఎపి మంత్రిమండలి నిర్ణయించింది.దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కు మరమ్మత్తులు జరపడం కన్నా నిపుణుల కమిటీ నివేదికకు అనుగుణంగా కొత్త నిర్మాణం చేపట్టడం శ్రేయస్కరమన్న విదేశీ నిపుణుల కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోవాలని కేబినేట్ అభిప్రాయపడింది. ఎపి కేబినెట్ భేటీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరిగింది. పోలవరం విషయంలో కీలక చర్చను సిఎం చంద్రబాబు మంత్రులతో జరిపారు. పోల >>2

## అధికార యంత్రాంగమంతా

# వరద సహాయంలోనే..

### నాలుగు రోజులుగా పడవలు, ట్రాక్టర్లపై ప్రయాణం

### ముంపుమండలాలపై దృష్టి సారించిన సిఎం చంద్రబాబు



గురువారం వరద ముంపు ప్రాంతాలకు పడవలో ప్రయాణిస్తున్న ఐఎఎస్ అధికారులు

**చింతూరు, జులై 25 ప్రభాతవార్త :** గోదావరి-శబరి నదులకు వరద పొటెత్తటంతో ఎపి ముఖ్యమంత్రి ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టిసారించారు. పాడేరు జిల్లా అధికారయంత్రాంగం మొత్తం విలీన మండలాలకు తరలించారు.ఒక్కో మండలానికి ఒక్కో ఐఎఎస్ అధికారితో పాటు యస్‌డిసి,ఇద్దరేసి తాశీల్దార్లను నియమించి వరద సహాయక చర్యలను సమీక్షిస్తున్నారు.జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ (ఐఎయస్)తో పాటు పాడేరు జేసి అభిషేక్‌గౌడ్ (ఐఎయస్), అభిషేక్(ఐఎయస్) పివో ఐటిడిఎ పాడేరు,సూరజ్‌గనోరె(ఐఎయస్) పివో ఐటిడిఎ రంపచోడవరం, ప్రశాంత్‌కుమార్ (ఐఎఎస్) రంప చోడవరం సబ్‌కలెక్టర్, ఇలా ఐదుగురు ఐఎఎస్ అధికారులతో పాటు చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,నాలుగు మండలాలకు నలుగురు యస్.డిసిలు,మండలానికి ఇద్దరు తాశీల్దార్లు ఇలా పాడేరు జిల్లా నుండి అన్ని శాఖల ఉన్నతాధికారులు నాలుగు మండలాల్లో వాలిపోయారు.

వరదలు ప్రారంభం కాగానే జిల్లా కలెక్టర్ క్రింది స్ధాయి అధికారులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ముందుకు కదులుతున్నారు.వారితో పాటు జిల్లా యస్.పి.ఆదేశాల మేరకు చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా (ఐపియస్)తో పాటు చింతూరు సిఐ గజేంద్రకుమార్, ఎటపాక సిఐ రామారావు, చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక యస్.ఐలు వారి సిబ్బంది వరదసహాయ చర్యల్లో పాల్గొంటున్నారు. కేవలం 52అడుగులు మాత్రమే గోదావరి నదికి వరద వచ్చి తగ్గినా మళ్లీ భద్రాచలంవద్ద గురువారం నుండి గోదా >>2



### ఇప్పుడున్న కౌలురైతు చట్టం

# రద్దు చేస్తాం

### 2016 నాటి చట్టం మళ్లీ అమలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ. జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వంలో వెబ్ ల్యాండ్ పేరుతో రైతు భరోసా ఎగ్గొట్టారని ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెడతామని, గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా రైతు భరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇప్పుడున్న కౌలు రైతు చట్టం రద్దు చేస్తామన్నారు. ఒసి కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వకూడదని చట్టంలో పెట్టారని వెల్లడించారు. 2019లో జగన్ చేసిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఒసి రైతులకు కూడా రైతు భరోసాఇవ్వాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు మండలిలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు. కేవలం ఎస్సీ, ఎస్టీ, బిసి కౌలు >>2

### హత్యల వివరాలు చెప్తే

# విచారణ జరిపిస్తాం

### జగన్‌కు సలహా ఇచ్చిన రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ, జులై25, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇప్పటికీ తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు కొనసాగుతున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వైకాంగ్రెస్‌పై దాడుల అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు ఆమె మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ ఢిల్లీ వీధుల్లో సిగ్గులేకుండా మాట్లాడు తున్నారని వైఎస్సార్సీ నాయకుడిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 30మందికిపైగా వైఎస్సార్సీ కార్యకర్తలు దాడుల్లో మరణిస్తే జగన్ ఎందుకు ఆ కుటుంబాలను పరామర్శించలేదన్నారు.ఎందుకు వినుకొండ మాత్రమే ఎందుకు వెళ్లారన్నారు.అక్కడ వ్యక్తిగత తగువులతో అవాంఛనీయం అంశం చోటు చేసుకుందన్నారు.నేరస్తులను వదిలిపెట్టమన్నారు. ఈ అంశాన్ని జగన్ రాజకీయం చేస్తున్నారన్నారు. తమ పార్టీ కక్షసాధింపు చర్యలకు పాల్పడద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇటు వంటి చర్యలకు పాల్పడ వద్దని తమ సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. మంత్రి నారా లోకేశ్ రెడ్‌బుక్ గుర్తొస్తే ఆయనకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని ఢిల్లీలో జగన్ అబద్దాలు చెప్పారు. హత్యకు గురైనవారి పేర్లు అడిగితే ఆయన చెప్పలేకపోయారు. అసెంబ్లీకివచ్చి ఆ పేర్లు చెప్పే దమ్ము జగన్‌కులేదా? అసెంబ్లీలో అడగ కుండా ఢిల్లీలోమాట్లాడితే ఏంలాభం? రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆయన కుట్ర చేస్తున్నారు. అధికారంలోఉన్నప్పుడు ఎలాప్రవర్తించారో మర్చిపో యారా? శాంతి భద్రతల గురించి మాట్లాడే హక్కు ఆయనకుఉందా? హోంమంత్రిగాజగన్‌ను అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నా. హత్యల వివరాలు అందిస్తే తగిన విచారణ చేయిస్తాం. తప్పుడు వివరాలు ఇచ్చినట్టు తేలినా చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యక్తిగతంశాలకు రాజకీయా లను ఆపాదించడం అంత మంచిది కాదన్నారు. తనను రాష్ట్రంలో తమ పార్టీ వారిపై జరిగిన దాడులు వివరాలు అడిగిన అసెంబ్లీ సభ్యులు సభకు ఎందుకు రాలేదన్నారు. మాజీ సిఎం జగన్ తన ఇంట్లోనే ఉన్నారన్నారు. ఆయన సభకు రావొచ్చుకాదంటూ ప్రశ్నించారు. ఈ దశలో స్పీకరు అయ్యన్నపాత్రుడు జోక్యం చేసుకుని మధ్యాహ్నం శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేస్తున్నందున హోంమంత్రి అనిత అడిగిన ప్రశ్న పరిధిలో బదులిచ్చినందున కూర్చోవాలని రూలింగ్ ఇచ్చారు.



వరదనీటితో కళకళలాడుతున్న శ్రీశైలం జలాశయం

### శ్రీశైలం రిజర్వాయర్‌కు

# జలకళ

### భారీగా చేరుతున్న వరద

**శ్రీశైలంప్రాజేక్టు,జులై25,ప్రభాతావార్త:** కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీశైలం డ్యాంకు తరుముకు వస్తుంది. ఎగువన ఉన్న జలాశయాలు నిండు కుండలను తలపిస్తూ సాగిపోదాం రా మల్లన్న సిగకు అన్నట్లుగా వడివడిగా ముందుకు దూసుకు వస్తుంది. వాగులు,వంకలు,సెలఏటి గట్లను సైతం ఒక్కటిగా చేసుకుంటూ నీలం సాగర్ డ్యాంకు వచ్చి చేరుతుంది. జలశయాల క్రస్ట్‌గేట్ల నుండి జాలు వారుతున్న అందాలను సందర్శకులు తనివితీరా ఆశ్వదిస్తున్నారు.రోజురోజకు శ్రీశైలంకు అత్యధిక క్యూసెక్కులు వచ్చిచేరుతున్న నీటితో జలకళను సంతరించుకోని కొత్త పుంతలు తోక్కుతుంది. జూరాల ప్రాజెక్టుకు అత్యధిక కూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో గరిష్టస్థాయి నీటినిల్వలను మొయింటెన్ చెసుకుంటూ జలాశయం ఇంజనీర్లు మిగులు నీటిని క్రస్ట్‌గేట్లను తెరచి దిగువ శ్రీశైలం రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వరద నీటిని విద్యుత్ ఉత్పత్తికి వాడుకుంటూ నీటిని విడుదల చేయడం జరుగుతుంది.పరుగుపరుగునా >>2

### వాసుదేవరెడ్డిపై

# లుకవుట్ నోటీసులు

**విజయవాడ.జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణంలో అభియోగాలు ఎదుర్కొంటున్న ఎపి స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ గత ఎండి ఐఆర్‌టిఎస్ అధికారి డి. వాసుదేవరెడ్డి నెలన్నర రోజులుగా పరారీలో ఉన్నారు. ఇప్పటికే పలు అభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన కోసం సిఐడి ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. వాసుదేవరెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశం ఉందన్న సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అజ్ఞాతంలో ఉన్న ఆయన మరోవైపు అరెస్టు నుంచి తప్పించుకునేందుకు తన న్యాయ వాదులతో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విజయవాడలోని ఎపిఎస్‌బిసిఎల్ ప్రధాన కార్యాలయం నుంచి కీలక ఫైళ్లు, కంప్యూటర్ పరిక రాలు, ఇతర కీలక పత్రాలు చోరీ చేశారన్న అభి యోగాలతో చేసిన ఫిర్యాదు మేరకు జూన్ 6న సిఐడి అధికారులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి ఇంట్లో సిఐడి సోదాలు నిర్వహిం చింది. అప్పటికే ఆయన పరారయ్యారు. ఎపిలో మద్యం అమ్మకాల్లో జరిగిన >>2



గురువారం సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తోన్న సిపిఎం నాయకులు

### ప్రజా సమస్యలు

# పరిష్కరించండి

### సిఎం చంద్రబాబుకు సిపిఎం నేతల వినతి

**విజయవాడ, జులై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు,ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పూర్తి ప్రాధాన్యతను ఇచ్చే దిశలోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని సిపిఎం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం కలుసుకుని విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఎన్నికల ప్రణాళికలోను,సైపర్‌సిక్స్‌తో సహా చేసిన కొన్ని వాగ్దానాలు అమలు జరిపేందుకు కాల పరిమితితో కూడిన షెడ్యూలను ప్రకటించాలని కోరారు. లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,మెగా డిఎస్సీ వంటి వాగ్దానాలను వెంటనే అమలులోకి తెచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం,రాజ్యాంగం 5వ షెడ్యూల్ నిబంధనలు ప్రకారం భూమికి భూమితో పాటు నష్ట పరిహారం, పునరావాస ప్యాకేజీ తాజా పరిచి అమలు చేయాలని,ప్రస్తుతం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని,నిర్దేశిత ప్రాంతాల్లోనే వారి కాలనీలలో నివాస యోగ్యమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని కోరారు. ఇందుకు సిఎం చంద్రబాబు స్పందిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో సిపిఎం తమకు సహకరించాలని, మంచి సూచనలు ఇవ్వాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరరావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గపూర్,రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వై.వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసిన వారిలో ఉన్నారు.

### శాంతి భద్రతలు

# ఒక్కరోజులో దారికి రావు

### డి. సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,జులై 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అదుపులోకి తీసుకుని రావడం ఒక్కరోజులో జరిగే పనికాదని ఎపి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.దీనిపై ఒక సమగ్రమైన, లోతైన చర్చ జరగాలన్నారు. రాష్ట్రంలో జగన్ దుశ్చర్యలకు ఎంతమంది అన్యాయం అయ్యారనే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఎవ్వరెవ్వరికి అన్యాయం జరిగిందనే అంశంపై స్పష్టతత కూడిన చర్చ జరగాల్సి ఉందన్నారు. ఎన్డీఎ నాయకుల మంతా ఏదో రీతిలో ఇబ్బందులు పడ్డామన్నారు. కేసులు పెట్టారు, వేధించారు. ఎయిర్‌పోర్టునుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. దళితులు, మహిళలపై దాడులు జరగాయన్నారు. దీనిపై ఒక్కరోజంతా అసెంబ్లీ సెషన్‌ను నిర్వహించాల న్నారు. గతంలో సంఘటనలను మనసులో పెట్టు కుని, ఎన్డీఎ నాయకులెవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ప్రభుత్వానికి >>2

## రూ. 2,91,159 కోట్లతో

# తెలంగాణ బడ్జెట్

2లో

26-7pg2exHMNWJQE.qxd:26-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





లోక్‌సభ మాజీ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ జయంతి సందర్భంగా పార్లమెంటు సెంట్రల్ హాలులోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ ఓంబిర్లా

# రూ. 2,91,159 కోట్లతో తెలంగాణ బడ్జెట్

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జూలై 25(ప్రభాతవార్త):** 2024-25 సంవత్సరానికి రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు సభ ఆమోదం కోసం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. భట్టి విక్రమార్క గురువారం శాసనసభలో తెలంగాణ రాష్ట్ర పూర్తిస్థాయి పద్దులతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ రెవెన్యూ వ్యయం రూ.2020,945కోట్లు, మూలధన వ్యయం రూ.33,487కోట్లుగా ప్రతిపాదించారు. అభివృద్ధి సంక్షేమాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపొందించామని తెలిపారు. పన్ను ఆదాయం రూ. 1,38,181.26కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28కోట్లు కేంద్రం గ్రాంట్లు రూ. 21,636.15కోట్లుగా వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ ఏడాది రూ.57112కోట్లు అప్పులు తీసుకోవాలని సభకు వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల బాధ్యత స్వీకరించి వాటిని తీర్చేందుకు చర్యలు శ్రీకారం చుట్టాం. మాప్రభుత్వం ఏర్పాటైన తరువాత 35118 కోట్లు రుణాలు తీసుకొగా గత ప్రభుత్వం చేసిన అప్పులలో అసలు వడ్డీలతో కలిపి 42,892 కోట్లురూపాయల బకాయిలు చెల్లించామని భట్టి విక్రమార్క తెలిపారు. మా ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ గత ప్రభుత్వం తీసుకున్న రుణం అసలు వడ్డీని రూ.7774కోట్లు ఎక్కువ చెల్లించాము. గతప్రభుత్వం నిర్వాకం వల్ల చివరికి అప్పులు కట్టడానికి అప్పులు తీసుకునే పరిస్థితికి రాష్ట్రం దిగజారిందని ఆవేదన చెందారు.రాష్ట్రం క్లిష్టపరిస్థితిలో ఉన్నా సంక్షేమాన్ని మేం విస్మరించలేదని నేటి వరకు రూ. 34,579 కోట్లు వ్యయం చేశామని తెలిపారు. పోలీసు,వైద్య,ఇతర రంగాలలో ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలను అందజేశాం అని తెలిపారు. భారత ప్రథమప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ "ఏ పని అయినా ఆగ వచ్చు కానీ వ్యవసాయం ఆగదు" అని చెప్పిన అంశాన్ని మేం బలంగా విశ్వసిస్తాం కనుకనే ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.72,659 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు అందించే పథకం ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభిస్తామని తెలిపారు. రైతుభరోసా కింద ఏడాదికి ఎకరాకు 15వేలు చెల్లిస్తాం అని వివరించారు. పాడిపశువుల పెంపకం గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయదారులకు అదనపు ఆదాయం సృష్టిస్తుంది. వ్యవసాయ అనుబంధ రంగం పాడిపరిశ్రమ కొనసాగాలని ఇందులో [illegible] భూమిలేని 62శాతం ఉంటారని వారి ఆర్థిక అభివృద్ధి కోసం 1,980కోట్లు కేటాయింపులు ప్రతిపాదించామని తెలిపారు. గ్యాస్ రూ.500కు సిలిండర్ మధ్యతరగతివారికి సరఫరాచేయడానికి 723కోట్ల రూపాయలు ప్రతిపాదించామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు ప్రతి నియోజకవర్గంకు 3500చొప్పున మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణంకు సహకారం అందిస్తామని ఎస్సీలకు ఐదులక్షలు, ఎస్టీలకు ఆరులక్షలు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఈ ఇళ్ళు కనీసం 400 చ.అడుగులు ఆర్‌సిసి కప్పుతో వంటగది,టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయని భట్టితెలిపారు.

# ఆటలు సాగనివ్వం

>> అని చంద్రబాబు అన్నారు. కేసులు ఉన్న సభ్యులు ఓసారి లేవాలని సిఎం కోరగా పవన్‌కళ్యాణ్, నారా లోకేశ్ సహా చాలా మంది తమ స్థానాల్లో నిలుచున్నారు. అనంతరం సిఎం మాట్లాడుతూ రాజకీయ పోరాటం చేసిన అందరిపైనా కేసులు పెట్టారన్నారు. ఎప్పటికీ బయటకు రానీయకూడదనుకున్నారని కానీ ప్రజలు నేరుగా అసెంబ్లీకి పంపించారని చెప్పారు. రాయలసీమలో ఫ్యాక్షనిజం పోవడానికి టిడిపి హయాంలో చేపట్టిన చర్యలే కారణమని చంద్రబాబు తెలిపారు. రాజకీయ ప్రేరేపిత కేసులపై సమీక్షిస్తామన్నారు.అక్రమ కేసులు పెట్టిన అధికారులను కచ్చితంగా శిక్షించేందుకు సిద్ధమని ప్రకటించారు. శాసనసభలో 'శాంతి భద్రతలపై శ్వేతపత్రం' విడుదల చేయడం వెనుక ప్రజల్లో ధైర్యాన్ని నింపడమే, కావాలంటే రక్షణ కల్పిస్తామన్నారు.ఈ అంశంపై అర్ధరాత్రి మరింత లోతుగా చర్చించాలన్నారు.ఈ అంశంపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కోరినట్టు మరో సెషన్ నిర్వహిస్తామన్నారు.ఎన్నికల ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టే పరిస్థితి తీసుకుని రావొద్దని సిఎం చంద్రబాబు సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా శిక్షిస్తామన్నారు. సామాజిక మాధ్యమాల కట్టడికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని తెలిపారు.మహిళలపై అసభ్యపోస్టులు పెట్టినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు మానసికంగా,శారీరకంగా వేదన అనుభవించారన్నారు.పోలీసుల అండతో వైకాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజాస్వామ్య పునాదులపై దాడులు చేసారని ఆక్షేపించారు.శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లు సమయంలో దుర్మార్గంగా ప్రవర్తించారన్నారు. మండలి చైర్మన్ పనిచేయకుండా చేసి గొడవ పెట్టారన్నారు. ప్రజా స్వామ్యం అపహాస్యమైంది. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారు. గత ప్రభుత్వంలో కొందరు మంత్రులు,వైకాంగ్రెస్ పార్టీ నేతలతో కుమ్మక్కై పోలీసు అధికారులు నిబంధనలు ఉల్లంఘించారన్నారు. అధికార పార్టీ నేతలతో విజిలెన్స్ పోస్టింగులు ఇప్పించారన్నారు.గత ప్రభుత్వంలో అత్యంత హైలైటంగా వ్యవహరించారు.ఎందుకు ఏమీ అనేది లేకుండా కేసులు పెట్టి హింసించారు. నాపై గతంలో బాబ్లీ కేసు తప్ప ఎటువంటి కేసులు లేని పరిస్థితి గమనించాలన్నారు.గత ఐదేళ్లలో ఇష్టం వచ్చినట్లు కేసులు పెట్టారు. తాము సభలు పెడితే రాళ్లు విసిరారు. ఎంత మంది అన్యాయంగా అధికార పార్టీ దుర్మార్గాలకు బలయ్యారో గమనించాలన్నారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రోజంతా అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చిద్దామన్నారు. వివిధ వర్గాలు, ఉద్యోగులు, అమరావతి రైతులు తప్పుడు కేసులు పెట్టారన్నారు.ఈ కేసులు ఏం చేయాలనే దానిపై సమీక్షిస్తామన్నారు.తప్పుడు కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవడం ఖాయం అని స్పష్టం చేసారు. మన నాయకులు,వ్యవస్థ చట్టాన్ని చేతుల్లోకి తీసుకో వద్దు. చాలా మందికి బాధగా ఉంది, ఆవేశం ఉంది. నాయకులుగా మనమే కాదు, కార్యకర్తల్లోను ఆవేశం ఉందన్నారు. కక్షసాధింపుకు ప్రజలు మనకు అధికారం ఇవ్వలేదన్నారు. సినిమాల్లో నటించే పవన్ కళ్యాణ్‌ను రోడ్డు మీద పడుకునేలా చేసారు. ఆడబిడ్డకు రక్షణ కల్పించే బాధ్యత తీసుకోకుండా ఓ బాధితురాలు నన్ను కోరింది, మాకేం చేయవద్దు, రక్షణ కల్పించే బాధ్యత తీసుకోండి చాలు అని మాత్రమే కోరారని ఆమె మాటలువదిపోలేదన్నారు. ఫ్యామిలీ విషయాలపై కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.ఈ వ్యవహారంలో కచ్చితంగా సోషల్ మీడియా మీద ప్రత్యేక ఫోకస్ పెడతామన్నారు. ఆడబిడ్డలను ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేస్తే ఏం చేయొచ్చో, చేసి చూపిస్తామని హెచ్చరించారు.

# సహాయంలోనే..

>> వరి వరద ఉధృతి పెరుగుతుంది. రహదారులన్నీ నీటమునగటంతో ప్రత్యామ్నాయ రహదారులు, లాంచిలు, పడవలు, ట్రాక్టర్లల్లో ఐఎఎస్ అధికారులు వరద సహాయక సామాగ్రితో పాటు నీటిపై ప్రయాణంలో వాడే జాకెట్ వేసుకుని ముంపు గ్రామాల ప్రజలకు అండగా మేమున్నాము అంటున్నారు. రహదారులన్నీ నీట మునగటంతో కాళ్లతో వెళ్లే పరిస్థితి లేదు.అవకాశం ఉన్న వరకు కారులో,బోటు, మునిగినచోట ట్రాక్టర్లలో,గ్రామాలు మునిగినచోట పడవల్లో తిరుగుతూ ప్రజాసేవలో ఐఎఎస్ అధికారులు నిమగ్నమయ్యారు.ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆదుకోవాలని ఇంతమంది అధికారులు తరలిరావలంతో ముంపు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండం, గోదావరి, శబరి నదులపై ఉన్న డ్యాములన్నీ నిండుకుంటూ మారటంతో ఆగష్టులో మరింత భారీ వరదలు రావచ్చు భయం మాత్రం ముంపు మండలాల ప్రజలను వెంటాడుతుంది.అయినా అధికారులు చేపడుతున్న సేవలతో విలీన మండలాల ప్రజల్లో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ కొండతధైర్యం నింపడం సుభపరిణామం.



కర్నాటకలోని చిక్‌మగళూరు బస్‌స్టాండ్‌లో గోతులలో నీరు నిండి ఉన్నందుకు నిరసనగా రోడ్డును నాగలితో దున్నుతున్న వైనం

# కౌలురైతు చట్టం రద్దు చేస్తాం

>>రైతులకు మాత్రమే రైతు భరోసా అందించారని ఎమ్మెల్సీ లక్ష్మణరావు చెప్పారు. వచ్చే ఏడాది రైతులకు ప్రభుత్వం మంచి ఇన్సూరెన్స్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
ఈ ఏడాది వరకు పాత విధానంలో మాత్రమే ఇన్సూరెన్స్ అమలు చేస్తామన్నారు. కేంద్రం సాయంతో వచ్చే ఏడాది మంచి ఇన్సూరెన్స్ పథకం అమలు చేసి రైతులకు మరింత మేలు చేస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఖరీఫ్, రబీ, సమయంలో కూడా రైతులు నష్టపోకుండా ఇన్సూరెన్స్ అందేలా చేస్తామన్నారు. బెస్ట్ ఇన్సూరెన్స్ పథకం వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామన్నారు. 2016 నుంచి 2019 వరకు అందిన విధంగా ఇన్సూరెన్స్ ప్రయోజన ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# జలకళ

>> సాగి వస్తున్న వరద నీటి జలతాకిడి శ్రీశైలం రిజర్వాయర్‌లో సందడి చేస్తుంది. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 2,29,908 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 22,697 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 2095 క్యూసెక్కుల నీరు మొత్తం 2,54,700 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.శ్రీశైలం నీలంసాగర్ డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంది.శ్రీశైలం రెండవ జలవిద్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 31,784 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం జలాశయంకు మరో 30 అడుగుల నీరు వచ్చిచేరితే డ్యాం నీటిమట్టం గరిష్టస్థాయికి చేరుకుంటుంది.

# నోటీసులు

>> అవినీతిలో కీలక సూత్రదారులకు పూర్తి సహకారాన్ని వాసుదేవరెడ్డి అందించారని సిఐడి ఆరోపిస్తుంది.ఆయనకు సంబంధించిన రికార్డులను ఇప్పటికి సిఐడి స్వాధీనంలో ఉన్నాయంటున్నారు. వాసుదేవరెడ్డి ఎవ్వరేవ్వరికి మద్యం అక్రమాలకు సంబంధించి కీలకంగా దగ్గరగా ఉన్నారో వారిపై దాడులకు సీఐడీ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# మారిటానియాలో పడవబోల్తా, 15 మందిమృతి

**అబూజా, జులై 25:** ఆఫ్రికాలోని మారిటానియా సముద్రతీరంలో ఘోర బోటు ప్రమాదం జరిగింది. యూరప్ దిశగా వెళుతున్న బోటు బోల్తా పడి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 150 మంది గల్లంతయినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ తాజాగా వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపింది. సుమారు 300 మంది వలసదారులతో వెళుతున్న బోటు మారిటానియా రాజధాని నాఖ్కోట్ సమీపంలో ప్రమాదవశాత్తూ బోలానతపడింది సమాచారం అందుకున్న కోస్టుగార్డు సిబ్బంది 120 మందిని రక్షించినట్లు బుధవారం ఐఒఎం ప్రకటన విడుదలచేసింది. దురదృష్టవ శాత్తూ 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపింది. పశ్చిమ ఆఫ్రికాకు చెందిన వేలాదిమంది స్పెయిన్‌కు చెందిన కానరీ దీవులకు వలస వెళుతున్నారు.

# 'డయాఫ్రం' నిర్మాణానికి నిర్ణయం

>> వరం ప్రాజెక్టు తాజా అంచనాలు, డయాఫ్రం వాల్ స్థితిగతులపై కేబినెట్‌లో కీలక సమీక్ష చేసింది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సాయం చేస్తామని కేంద్రం ప్రకటించింది. ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సాయం ప్రకటిస్తామని తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ క్రమంలోనే పోలవరం ప్రాజెక్టుపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఢిల్లీకి వెళ్లనున్న క్రమంలో కేంద్ర మంత్రులతో చర్చించాల్సిన అంశాలపై సిఎం చంద్రబాబు కేబినెట్‌లో చర్చించారు.. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2024-25ని ప్రవేశపెట్టారు. ఇందులో ఎపికి మంచి కేటాయింపులే దక్కాయి. బడ్జెట్ 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై వరాల జల్లు కురిసిందని చెప్పాలి. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు చెప్పారు. అంతేకాదు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎపివిభజన చట్టానికి అనుగుణంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సంపూర్ణ సాయం చేస్తామని తెలిపారు. ఎపి రాష్ట్రం, రైతులకు పోలవరం జీవనాడి అని పేర్కొన్నారు. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందని నిర్మలమ్మ వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామన్నారు. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామని తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర కెబినేట్‌లో రాష్ట్రానికిజీవనాడి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నూతన ధయాఫ్రం నిర్మించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ నెల 27న ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో పెట్టేందుకు మంత్రివర్గం తీర్మానంతప్పనిసరి, దాంతో అత్యవసర కేబినేట్ ఏర్పాటు చేసి ధయాఫ్రంపు ఏకగ్రీవం చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించారు.ఈ నెల 26వ తేది సాయంత్రం సిఎం చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.ఆ రాత్రి అక్కడ బసచేసి, ఈనెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో పోలవరం డయాఫ్రం వాల్ నూతన నిర్మాణ ప్రతిపాదన చేస్తారు.

# దారికి రావు

>> చెడ్డపేరు వస్తోందన్నారు. ఎవ్వరిపైనా కక్ష సాధింపు చర్యలుండవన్నారు.చట్టాన్ని చెప్పు చేతల్లోకి తీసుకున్న వారికి న్యాయపరమై అంశాల ఆధారంగానే చర్యలు ఉంటాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ప్రతి అంశాన్ని చర్చిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-07-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి రా. 11.31
ఉత్తరాభాద్ర మ. 2.29
వర్జ్యం రా. 1.44-3.14
దు. ఉ. 8.29-9.21, 2) మ. 12.48-1.40
శుభసమయం : ఉ. 9.15-10.00,
సా. 5.20-6.15
రాహుకాలం - ఉ. 10.30-12.00

## వారాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృషభం :** పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం:** పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. సోదరుల నుండి కీలక సమాచారం.

**కర్కాటకం :** వ్యవహారాలలో అరోధాలు ఏర్పడిన అధిగమిస్తారు. వివాదాలు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వృత్తి, ఉద్యోగాలలో పదోన్నతులు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సాయంతో తొలగించుకొంటారు.

**ధనుస్సు:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. బాకీలు వసులవుతాయి.

**మకరం:** కొత్త ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**కుంభం:** ఆర్థిక వ్యవహారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ధన, వస్తు లాభాలు పొందుతారు. చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 169129
2nd Prize Rs.7000/- 27171
3rd Prize Rs.3500/-
06345 24400 35594 37151 54507
64961 66386 73208 81916 91404
4th Prize Rs.200/-
0538 1091 2298 2653 4040
4582 4605 5456 7793 8107
5th Prize Rs.100/-
0523 1910 2688 3311 3358
4742 5274 7025 7526 9250
6th Prize Rs.50/-
0231 2171 3539 5672 7309 8608
0355 2245 3699 5702 7322 8652
0377 2306 3749 5847 7483 8739
0393 2341 3812 6124 7524 8959
0923 2359 3936 6139 7664 9372
0925 2642 4001 6151 7730 9418
0992 2708 4013 6254 7751 9508
1145 2777 4119 6311 7791 9509
1291 2838 4301 6330 8089 9562
1361 3132 4621 6395 8103 9571
1365 3133 4728 6611 8231 9619
1407 3239 4876 6621 8256 9716
1441 3340 4900 6747 8275 9723
1816 3434 4991 6749 8372 9735
1869 3436 5083 6765 8373 9828
2001 3499 5419 7085 8378
2077 3518 5521 7197 8392

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 917194
2nd Prize Rs.7000/- 44352
3rd Prize Rs.3500/-
02415 06318 07349 11607 20960
23809 37495 60323 62497 77336
4th Prize Rs.200/-
0237 2212 3327 4171 4844
5298 5980 6943 8123 8211
5th Prize Rs.100/-
0092 0596 2247 5378 5571
5809 7114 8142 8852 9819
6th Prize Rs.50/-
0036 1710 3233 5299 6969 8594
0041 1789 3264 5369 7000 8630
0262 1854 3378 5411 7208 8839
0311 1907 3386 5476 7275 9014
0428 1979 3437 5577 7293 9121
0589 2014 3622 5601 7340 9197
0642 2088 3748 5631 7421 9310
0656 2096 3759 6018 7449 9370
0786 2229 4089 6027 7478 9428
0795 2238 4102 6085 7545 9539
0921 2532 4299 6101 7595 9586
0949 2690 4423 6157 7664 9645
1169 2908 4508 6288 7881 9853
1545 3072 4530 6499 7985 9872
1551 3090 4560 6711 8173 9897
1586 3115 5099 6831 8351
1611 3137 5203 6911 8438

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 349753
2nd Prize Rs.7000/- 36695
3rd Prize Rs.3500/-
01022 20177 28508 28545 28856
31509 55439 60981 70107 79036
4th Prize Rs.200/-
2065 2540 4524 5623 6345
6624 7186 7525 8153 9178
5th Prize Rs.100/-
0157 0814 2040 2301 2914
3814 4877 6039 7564 8040
6th Prize Rs.50/-
0011 1623 3124 5402 6953 8607
0354 1716 3282 5573 7258 8992
0411 1951 3288 5594 7457 9283
0537 2026 3409 5669 7537 9326
0671 2192 3426 5671 7594 9351
0930 2222 3673 5710 7614 9374
0952 2302 3845 6140 7808 9492
0956 2306 3852 6167 7903 9545
0974 2402 4012 6270 7961 9554
1023 2483 4189 6320 8038 9567
1090 2526 4519 6451 8053 9702
1187 2529 4643 6547 8084 9837
1471 2554 4650 6601 8103 9922
1475 2619 4772 6613 8213 9924
1519 2807 4968 6774 8463 9978
1525 2858 5367 6780 8486
1587 3010 5373 6821 8547

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 268847
2nd Prize Rs.7000/- 54630
3rd Prize Rs.3500/-
16403 54747 57355 57924 64127
77611 79277 87142 91699 97684
4th Prize Rs.200/-
0638 1587 2028 2419 2859
4606 6641 8474 8855 9432
5th Prize Rs.100/-
1337 1519 1617 2944 3114
3216 4226 4872 7765 7781
6th Prize Rs.50/-
0120 1801 4114 6209 7479 8934
0137 1833 4311 6241 7899 9096
0186 2004 4354 6286 7976 9101
0347 2015 4408 6305 8007 9116
0350 2071 4521 6398 8106 9189
0351 2205 4543 6618 8177 9304
0542 2291 4636 6742 8178 9361
0643 2405 4903 6864 8185 9362
0661 2474 4945 6875 8188 9368
0776 2569 5040 7000 8349 9424
0867 2607 5316 7048 8422 9480
0884 2835 5410 7137 8423 9486
0900 2936 5572 7245 8497 9676
1076 3225 5747 7265 8562 9714
1381 3430 5881 7352 8670 9808
1446 3787 6169 7363 8787
1463 4099 6205 7448 8860

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 628345
2nd Prize Rs.7000/- 88561
3rd Prize Rs.3500/-
08679 18439 22163 25023 33631
37388 67358 68574 69437 95178
4th Prize Rs.200/-
0612 1800 5775 5830 6109
6397 6467 6564 6571 7296
5th Prize Rs.100/-
2281 2285 3216 3328 5231
6327 6445 7318 8541 9810
6th Prize Rs.50/-
0102 1827 3140 5053 6873 8398
0405 1835 3187 5214 6893 8540
0451 2048 3209 5402 7048 8745
0454 2111 3468 5404 7193 8937
0543 2240 3514 5452 7236 8938
0843 2243 3576 5465 7286 9018
0959 2258 3707 5526 7542 9155
1171 2496 3725 5600 7675 9181
1175 2505 3857 5887 7700 9205
1313 2554 3945 6071 7797 9258
1386 2612 4126 6091 7830 9391
1593 2663 4301 6172 8058 9763
1661 2695 4368 6216 8090 9811
1756 2912 4386 6412 8148 9862
1778 2916 4502 6494 8150 9864
1807 2995 4532 6576 8238
1820 3007 4802 6661 8290

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 442201
2nd Prize Rs.7000/- 82442
3rd Prize Rs.3500/-
05480 25508 33871 36935 37103
42335 49857 68980 75133 81781
4th Prize Rs.200/-
0743 0946 2281 2360 5422
5895 6677 6858 6870 9239
5th Prize Rs.100/-
0522 2794 3283 5261 5938
5991 6251 6492 8563 8836
6th Prize Rs.50/-
0066 0881 3258 5094 7089 8985
0085 0934 3429 5096 7272 9070
0098 0983 3455 5100 7531 9130
0141 1175 3524 5136 7543 9135
0259 1613 3643 5212 7577 9140
0330 1637 3681 5442 7851 9367
0336 1722 3714 5479 7887 9383
0369 1748 3876 5585 8033 9541
0460 2144 3882 5639 8147 9643
0608 2404 4036 5756 8224 9700
0658 2513 4496 6045 8279 9712
0717 2521 4503 6063 8361 9728
0747 2587 4555 6187 8400 9732
0748 2861 4901 6417 8606 9894
0788 3001 4910 6535 8758 9932
0828 3025 4945 6718 8863
0847 3122 5061 6778 8887

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 735818
2nd Prize Rs.7000/- 92306
3rd Prize Rs.3500/-
13466 13923 24233 35153 46293
57732 68925 79897 81399 81658
4th Prize Rs.200/-
1186 1628 2975 3784 4111
5329 5533 6211 6409 6956
5th Prize Rs.100/-
0443 1058 1916 3319 4810
5382 6036 6135 8221 9940
6th Prize Rs.50/-
0131 1611 3475 5905 7221 8816
0148 1989 3639 5922 7239 8869
0195 2109 3818 6073 7376 8886
0298 2330 3914 6113 7536 8944
0321 2474 3968 6133 7667 8958
0338 2542 4370 6190 7749 9162
0371 2622 4664 6328 7838 9194
0381 2647 4693 6387 7905 9241
0579 2678 4760 6416 8101 9250
0658 2811 4902 6497 8189 9366
0883 2957 5178 6683 8363 9378
1045 2976 5203 6745 8392 9625
1123 3101 5426 6751 8468 9868
1267 3149 5628 6869 8469 9911
1348 3155 5731 6982 8490 9937
1403 3164 5796 7156 8604
1545 3189 5844 7170 8812

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 523548
2nd Prize Rs.7000/- 34909
3rd Prize Rs.3500/-
12461 23356 23942 34726 45278
56595 67755 78209 89283 91945
4th Prize Rs.200/-
0644 2833 3016 3051 3376
7653 7886 8250 9677 9832
5th Prize Rs.100/-
0115 1720 2020 2382 5128
6747 8207 9062 9457 9494
6th Prize Rs.50/-
0170 1804 3854 5456 7201 8635
0214 1838 4037 5479 7208 8774
0228 1860 4139 5597 7220 8865
0376 1912 4233 5626 7373 8965
0575 2075 4668 5838 7382 9152
0588 2171 4683 5852 7384 9426
0690 2211 4723 5915 7610 9452
0735 2244 4790 5958 7857 9537
0749 2252 4830 6084 7980 9574
0774 2426 4898 6131 8145 9624
0802 2778 4900 6326 8297 9665
0820 2802 5048 6482 8333 9716
0844 2883 5156 6504 8383 9724
1050 3435 5270 6522 8395 9739
1155 3537 5287 6693 8439 9901
1353 3686 5338 6784 8443
1485 3758 5392 7099 8553

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 883688
2nd Prize Rs.7000/- 50455
3rd Prize Rs.3500/-
01691 07453 17170 21862 54741
69464 77265 82131 83689 89853
4th Prize Rs.200/-
0315 1010 1101 2260 2521
3884 6940 7691 7976 8724
5th Prize Rs.100/-
0294 1782 2445 2716 3076
4049 6599 7613 9933 9952
6th Prize Rs.50/-
0550 2738 4265 5966 7313 8497
0675 2980 4291 6048 7357 9079
0677 3096 4294 6137 7410 9142
0820 3183 4549 6222 7415 9170
0932 3262 4636 6237 7464 9173
1145 3342 4648 6294 7541 9374
1233 3519 4797 6462 7583 9386
1488 3554 4844 6491 7683 9517
1573 3561 4947 6674 7686 9599
1608 3601 5156 6683 7832 9634
1620 3611 5159 6703 7965 9668
1760 3967 5168 6751 8166 9721
1856 3980 5524 6855 8249 9769
2163 4006 5636 7003 8294 9785
2198 4156 5708 7020 8314 9941
2350 4171 5801 7130 8380
2702 4179 5812 7225 8473

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 926800
2nd Prize Rs.7000/- 52728
3rd Prize Rs.3500/-
02416 08413 19178 23949 58216
59160 59760 85023 89049 91684
4th Prize Rs.200/-
2401 3180 3391 3736 4147
4997 5446 6043 8483 9088
5th Prize Rs.100/-
1265 2190 2681 3417 5379
5975 6829 7443 8347 9879
6th Prize Rs.50/-
0360 2356 3424 5419 6844 8480
0543 2363 3433 5508 7147 8553
0845 2420 3604 5546 7172 8758
1076 2425 3641 5804 7179 8775
1144 2586 3698 5986 7391 8904
1159 2611 3800 5989 7492 9075
1278 2624 4251 6005 7515 9082
1667 2890 4380 6015 7706 9227
1703 2931 4670 6032 7861 9320
1747 2940 4700 6223 7884 9384
1752 3101 4775 6227 7939 9399
1776 3114 4812 6260 7979 9624
2049 3154 4971 6299 8052 9730
2093 3193 5009 6586 8147 9806
2168 3300 5033 6595 8166 9895
2210 3397 5039 6752 8251
2347 3405 5201 6818 8256

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:25/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 316393
2nd Prize Rs.1000000/- 736847
3rd Prize Rs.7000/- 56083
4th Prize Rs.3500/-
02615 06873 20342 21298 23665
25049 40638 68365 87440 99752
5th Prize Rs.200/-
1291 2719 3758 4941 6682
7100 7104 7506 8242 8585
6th Prize Rs.100/-
2263 3526 3928 3945 5121
5506 6106 7304 9229 9278
7th Prize Rs.50/-
033 169 292 387 446
598 641 729 889 995
8st Prize Rs.100000/- 316393
9st Prize Rs. 50000/- 16393
10st Prize Rs. 30000/- 6393
11st Prize Rs. 1000/- 393
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 929330
2nd Prize Rs.1000000/- 986964
3rd Prize Rs.7000/- 12643
4th Prize Rs.3500/-
03348 08723 18004 19113 33618
35862 49891 54142 87050 96586
5th Prize Rs.200/-
0591 1001 1169 2068 2218
3117 4431 5051 7436 8586
6th Prize Rs.100/-
0987 0994 2497 2824 3002
4564 5242 5575 6225 8288
7th Prize Rs.50/-
006 166 275 372 432
558 611 767 843 949
8st Prize Rs.100000/- 929330
9st Prize Rs. 50000/- 29330
10st Prize Rs. 30000/- 9330
11st Prize Rs. 1000/- 330
12st Prize Rs. 100/- 30
13st Prize Rs. 10/- 0

# తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడే
# బిసిలకు మేలు : మంత్రి సవిత



విజయవాడ, జూలై 25: మంత్రి సవితకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి యువ నాయకులు

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే బిసిలకు మేలు జరిగిందని రాష్ట్రచేనేత జౌళిశాఖా మంత్రి ఎస్.సవిత తేల్చిచెప్పారు. బిజేపి యువమోర్చా నాయకులు గురువారం ఉదయం మంగళగిరిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సమస్యలపై వినతి పత్రం అందచేసారు. వినతి పత్రాన్ని పరిశీలించిన మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బిసిలు అణగదొక్కబడ్డారని ఆరోపించారు. బిసిలకు అందే సంక్షేమపథకాలను పక్కదారి పట్టించి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసారని, రాజకీయంగానూ వేదించారని గుర్తు చేసారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిసిల కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసామని చెప్పారు. బిసిలకు రాజ్యాధి కారం తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో యువ మోర్చా ప్రధానకార్యదర్శి ఆవుల నాగేంద్ర కుమార్, లీగల్‌సెల్ స్టేట్ కన్వీనర్ చంద్రశేఖర్ యాదవ్, ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షులు చిన్ని చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**చేనేత ప్రదర్శనకు పకడ్బందిగా ఏర్పాట్లు :**
వచ్చేనెల 7వతేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసే చేనేత ఎగ్జిబిషన్‌కు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్రచేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేశించారు. చేనేత ప్రదర్శనకకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేసేందుకు గురువారం ఆమె విజయవాడలోని స్టెల్లా కళా శాల, ఏప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. వర్షాలు కురిసేఅవకాశం ఉన్నందున వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

26-7Pg3exHMNWJQEPR.qxd:26-7Pg3exHMNWJQEPR.qxd 1/1/02 6:51 AM Page 1



# బంగారుతాపడం పనులకు 'బ్రేక్'పడిందా?

**- తిరుమలేశుని ఆలయంలో ద్వారపాలకుల తలుపులు,మహాద్వారం, బంగారువాకిలి బంగారుమలాం ఎప్పుడో?**



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన బంగారువాకిలిలో ద్వారపాలకులుగా ఉన్న జయవిజయుల తలుపులు బంగారు తాపడం చేయాల్సిన పనులకు "బ్రేక్"పడిందా?అనే అనుమానాలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఎప్పుడో గత ఏడాది పూర్తి చేయాల్సిన ఈ పనులు ఇంకా నాన్చుతూనే ఉన్నారు. ఇప్పటికే తిరుమలేశుని ఆలయంలోపల మహాద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారుమయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలక మండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటి వరకు పనులు మొదలుకాలేదు.అదే సమయంలో గత మార్చినెలలో అప్పటి ధర్మకర్తల మండలి సమావేశంలోనూ 1.69కోట్ల రూపాయలు అంచనాతో బంగారువాకిలిలో ఉన్న జయవిజయుల తలుపులు బంగారు తాపడం చేయాలని నిర్ణయించింది. అయితే ఈ పనులు ఎప్పుడో పూర్తికావలసి ఉన్నా గత ప్రభుత్వం మారడం, ధర్మకర్తలమండలి వైతొలగడంతో ఈ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి.ఈ పనులు పూర్తయితే ఆలయంలోపల బంగారువాకిలి తరహాలో జయవిజయులు కొలువైన తలుపులు కూడా మరింత తళతళ మెరిసిపోతాయి. ఆలయ పవిత్రత పెంపొందించడంలో భాగంగా బంగారుమలాం పనులుచేయాలని నిర్ణయించినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ ముందుకు సాగలేదు. ప్రస్తుతం రోజువారీగా 1.50లక్షలమంది తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో (ఉదయం వేళ సుప్రభాతసేవ,విఐపి బ్రేక్ తప్ప)మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా...గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. రోజువారీగా 75వేల మంది వరకు భక్తులు ఆ వేంకన్న దర్శనం చేసుకోగలుగుతున్నారు. వీరంతా కూడా జయ విజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. బంగారు స్వామిగా కీర్తింపబడుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు.రెండున్నరేళ్ళ క్రిందట అప్పటి పాలకమండలి తీర్మానం చేసినా ఈ పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. వెంకన్న ఆలయంలో మహద్వారం నుంచి బంగారు వాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని ,ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపట్టేందుకు కూడా పాలకమండలి నిర్ణయించింది. ప్రధానమైన మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని టిటిడి నిర్ణయం తీసుకున్నా ఆచరణకు నోచుకోలేదు. మరో రెండునెలల్లో ఏడుకొండలవెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. ఈ సమయంలో ఈ బంగారు తాపడం పనులు ఎంతవరకు సాధ్యమవుతుందనేది ప్రస్తుతం టిటిడి ఇఒగా ఉన్న జె.శ్యామలరావు నేతృత్వంలోని అధికారులు ఆలోచన చేయాల్సి ఉంది. మరీ నూతన ధర్మకర్తలమండలి ఏర్పాటు తరువాత మరోసారి ఈ విషయంగా చర్చించి నిర్ణయం తీసు కుంటారా? అనేది కూడా టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతోంది.



## ఇండియా కూటమితో పొత్తు కోసమే ఢిల్లీకి జగన్: మంత్రి పయ్యావుల

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండియా కూటమితో పొత్తు కోసమే వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ ఢిల్లీ వెళ్లినట్టు ఉందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శాసనసభ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బుధవారం జగన్ ఢిల్లీలో ధర్నా చేయడం ఒక ప్రహసనంగా జరిగిందన్నారు. ఆయన చేసిన ఆరోపణలకు అక్కడి మీడియా అడిగిన ప్రశ్నలకు జగన్ జవాబు చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంపై అంత అభిమానం, ఆసక్తి, ఆందోళన ఉంటే తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొకపోతే అసెంబ్లీకి రావొచ్చు కదా అని ప్రశ్నించారు. ఢిల్లీ నుంచి అమరావతికి వచ్చిన జగన్ అసెంబ్లీకి రావాలి. ఆయన చెబుతున్న రాజకీయ హత్యల వివరాలు సభలో పెట్టాలి. ఆ అంశంపై చర్చకు సమాధానం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఢిల్లీ రోడ్లపై ఏపీలో శాంతిభద్రతల గురించి గగ్గోలు పెట్టడం దేనికి? రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అందులో శాంతిభద్రతలఅంశంపై శ్వేత పత్రం విడుదల చేస్తున్నాం"అని పయ్యావుల తెలిపారు.జగన్ అసెంబ్లీకి రావడానికి ఎందుకు భయపడు తున్నారన్నారు.రాష్ట్రంలో ప్రజలకు పూర్తి రక్షణ కల్పిస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు మెరుగైన సేవల దిశగా అడుగులు

**- టిటిడి అదనపు ఇఒగా వెంకయ్యచౌదరికి కీలక బాధ్యతలు**



**తిరుమల,జులై 25 ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఇఒగా మరో కీలక ఐఆర్ఎస్ అధికారి సిహెచ్. వెంకయ్య చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను కీలకపదవిలో నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం తిరుమల జెఇఒ పోస్టును గత వైసిపి ప్రభుత్వం ఏకంగా అదనపు ఇఒ పోస్టు సృష్టించి ఆ స్థానంలో అప్పటి డిఆర్‌డిఇఎస్ అధికారి ఏవి ధర్మారెడ్డిని కీలకంగా వ్యవహరించేలా నియమించిన విషయం విదితమే. ఆయనను తప్పించడంతో గతకొంత కాలంగా ఆ పోస్టు ఖాళీగానే ఉంది. అయితే జెఇఒ పోస్టుకు ఐఎఎస్ అధికారి నియామకం అవసరం. కానీ రాష్ట్రంలోని ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం తిరుమల జెఇఒ పోస్టును అదనపు ఇఒ పోస్టుగా కొనసాగిస్తూ ఆ స్థానంలో మంచి సమర్థత, పాలన దక్షత కలిగిన ఐఆర్ఎస్ అధికారి సిహెచ్. వెంకయ్యచౌదరిని గురువారం నియమించింది. కేంద్రం నుండి ఇటీవల డిప్యూటేషన్‌పై ఆయన రాష్ట్రానికి వచ్చారు. శనివారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. గత ఐదేళ్లలో తిరుమలలో పాలన, భక్తులకు కల్పించిన దర్శనాలు, అనుసరించిన విధానాలు ,టిటిడిలో లోపభూయిష్టాలపై ఇప్పటికే ప్రక్షాళన చేపట్టిన ప్రభుత్వం గతనెలరోజులక్రిందట టిటిడి ఇఒగా సీనియర్ ఐఎఎస్ అధికారి జె.శ్యామలరావును నియమించిన విషయం విదితమే. మళ్ళీ అంతే సమర్థత కలిగిన వెంకయ్యచౌదరిని నియమించడం టిటిడి వర్గాల్లో కొంత ఆనందం వ్యక్తమవుతోంది. దేవుని చెంత సేవచేసుకునే భాగ్యం కలగడం తన పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని, బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమలలో భక్తులకు మెరుగైన దర్శనం, వసతి సౌకర్యాలు కల్పించేందుకు పూర్తిగా దృష్టి పెడతానన్నారు. మూడేళ్ళపాటు ఈ పదవిలో ఆయన కొనసాగుతారు.

## కర్ణాటక భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- మైసూరు మహారాణి ప్రమోదదేవి



**తిరుమల,జులై 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్న కర్నాటక రాష్ట్రభక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇంకా కర్నాటక సత్రాలు కూడా అందుబాటులో ఉంటాయని మైసూరు మహారాణి ప్రమోదదేవి తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో తెలుగు,కర్నాటక ప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆకాంక్షించారు. తిరుమలలో పల్లవోత్సవంలో పాల్గొన్న మైసూరు మహారాణి గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో మేఘాలయ హైకోర్టు సిజె జస్టిస్ వైద్యనాధన్



**తిరుమల,జులై 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించినట్లు మేఘాలయ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైద్యనాథన్ తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో సాంప్రదాయ దుస్తులు ధరించి జస్టిస్ వైద్యనాదన్ కుటుంబంతో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'నరేగా' పెండింగ్ బిల్లులు విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టీకూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నా ఉపాధి హామీపథకం నిధులను విడుదల చేసింది.2014-19 మధ్య పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసింది. నరేగా (ఉపాధి హామీ పథకం) పనులు చేసిన వారికి పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్లను నేడు విడుదల చేసింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ మేరకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నిధులు విడుదల చేశారు. ఏపీలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీఅధికారంలో ఉంది. ఆ తర్వాత వైసీపీ 2019 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే నరేగా బిల్లులు విడుదల కాలేదంటూ సర్పంచిలు,సంబంధిత యంత్రాంగం గత అయిదేళ్ళగా ఆందోళన చేస్తోంది.ఈ క్రమంలో ఈ బిల్లులను తాము అధికారంలోకి వస్తే చెల్లిస్తామని తెలుగుదేశం పార్టీ.జనసేన,బీజేపీ ఎన్నికల ప్రచారం సందర్భంలో స్పష్టం చేసింది.

# అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పలు కీలకాంశాలపై చర్చ



స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయ వాడ. జూలై 25, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ లో గురువారం పలు కీలక అంశాలపై ప్రశ్నోత్తరాలు కొనసాగాయి.. టీడీఆర్ బాండ్లపై చర్చ జరిగింది. ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. బి.విరుపాక్షి, డాక్టర్ దాసరి సుధలు ప్రశ్నించారు.మెగా డీఎస్సీ ద్వారా వాటిని భర్తీ చేస్తున్నట్లు మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తెలిపారు. ప్రత్యేక అవసరతల ఉన్న విద్యార్థుల నియామకాలపై కూన రవికుమార్, సంఘ విద్రోహశక్తుల నియంత్రణపై బత్తుల రామకృష్ణ, విశాఖపట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్‌పై పెన్మెత్స విష్ణుకుమార్ రాజు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులుపై తాటిపర్తి చంద్రశేఖర్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బి.విరుపాక్ష, విశ్వేశ్వరరాజులు అడిగిన

## జీరో అవర్ రద్దు, సావధాన తీర్మానాలపై చర్చ

ప్రశ్నలకు ఆయా శాఖల మంత్రులు లిఖిత పూర్వకంగా బదులు ఇచ్చారు. టీడీఆర్ బాండ్లపై చర్చ జరిగిందిఈ చర్చలో భాగంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 2019 నుంచి 24 వరకూ 3306 టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని దీనిపై శాఖాపరమైన చర్యలు, ఏసీబీ విచారణకు ఆదేశించామన్నారు. ఏసీబీ రిపోర్టు ఇంకా రావాల్సి ఉందని..తణుకులో ముగ్గురు అధికారులను ఈ వ్యవహారంలో సస్పెండ్ చేశామన్నారు. టీడీఆర్ బాండ్ల వెనకున్న వ్యక్తులు ఎవరనేది మనందరికి తెలుసని తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. తణుకు పురపాలక సంఘంలో 61 బాండ్లు జారీ చేశారని దీని విలువ తీసుకుంటే టీడీపీ హాయంలో 6000 గజాలకు మాత్రమే బాండ్లు ఇచ్చామన్నారు. గతంలో సంవత్సర కాలంలోనే 1 లక్ష, 48 వేల 400 గజాలు వరకూ బాండ్లు ఇచ్చారన్నారు. జగనన్న కాలనీ పేరుతో 25 కోట్లకు బాండ్లు ఇష్యూ చేశారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంలో సూత్రధారి ఎవ్వరో తేల్చారా లేక అధికారులపై చర్యలు మాత్రమేనా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ భూములన్నీ సంవత్సర కాలంలోనే చేతులు మారాయని, రిజిస్ట్రేషన్లు చేశారని పేర్కొన్నారు. ఈ భూముల పరిస్థితి తెలియజేయాలని కోరుతున్నామని మంత్రి అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలలో భాగంగా అడిగారు. టీడీఆర్ బాండ్ల విషయంలో సూత్రధారులు, పాత్ర ధారులపై చర్యలు తీసుకోవాలని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య డిమాండే చేశారు. విశాఖలో మాడిఫికేషన్‌ను ఆసరాగా తీసుకొని రెస్ట్రిక్టడ్ జోన్లకు టీడీఆర్ బాండ్లు జారీ చేశారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. విశాఖపట్నం మెయిన్ రోడ్డు మీద సీబీసీఎన్సీ అనే క్రిష్టియన్ మైనార్టీ సంస్థ ఉందని ఈ రోడ్డుకు 60 కోట్ల టీడీఆర్ బాండ్ల ఇష్యూ చేశారని అన్నారు. ఈ విషయంలో చిన్న బిల్డర్లను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్ళారని తెలిపారు.

## 2019-24 మధ్య పెండింగ్ బిల్లులు రూ.1,41,588 కోట్లు

**ఆర్థిక వ్యవస్థపై నేడు శ్వేతపత్రం విడుదల**

**విజయవాడ.జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 26న ఆర్థిక శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబు పలు పర్యాయాలు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఆయా సమీక్షల్లో లభించిన సమాచారాన్ని అనుసరించి 2019-24 మధ్య రూ.1,41,588 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిండి. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు రూ.వేల కోట్లలో ఉన్నట్లు తేల్చింది. పెండింగ్ బిల్లులో రూ.93 వేల కోట్లు సీఎఫ్ఎంఎస్‌లోకి అప్‌లోడ్ చేయలేదని ప్రభుత్వం పేర్కొంది. రూ.48 వేల కోట్ల మేర బిల్లులు అప్‌లోడ్ చేసినా చెల్లింపులు చేయలేదని తెలిపింది. నీటి పారుదల శాఖ, పోలవరం బిల్లులు భారీగా పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పింది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు శ్వేతపత్రంలో వెల్లడించనుంది.వివిధ ప్రాజెక్టులకు చెందిన రూ.19,324 కోట్ల మేర బకాయిలు గుర్తింపు.ఆర్థిక శాఖ నుంచి రూ.19,549 కోట్ల బిల్లుల పెండింగ్.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.14 వేల కోట్లకు పైగా బకాయిలు మున్సిపల్ శాఖలో రూ.7,700 కోట్లకు పైగా బకాయిలు గుర్తింపులోకి వచ్చాయి.అసెంబ్లీ సెషన్ల ఆఖరి రోజు శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయం తరువాత సీఎం చంద్రబాబు స్వయంగా శ్వేత పత్రాన్ని విడుదల చేస్తారు. ఇప్పటికే ప్రభుత్వం ఆరు అంశాలపై శ్వేతపత్రాలను విడుదల చేసింది. వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రాలను నేరుగా ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇప్పటికే పోలవరం, అమరావతి, భూగర్భఖనిజాలు, ఇసుక పాలసీ, రెవన్యూ వ్యవస్థ. మద్యం పాలసీ లపై సీఎం శ్వేత పత్రాలను విడుదల చేసారు.

## అధికారులు భూప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ల సమీక్షలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా



సమావేశంలో మాట్లాడుతున్న సిఎస్ సిసోడియా

**మదనపల్లె, జులై 25 ప్రభాతవార్త :** భూ ప్రక్రియ విభాగానికి సంబందించి జిల్లా కలెక్టర్ల నుంచి కిందిస్థాయి రెవెన్యూ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ(రెవెన్యూ)సిసోడియా తెలిపారు. గురువారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు, ఆయా జిల్లాల ఆర్డీఓలు, తహశీల్దార్లతో సమీక్ష సమావేశంలో సిఎస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డికేటి, చుక్కల భూములు, 22-ఎ విభాగానికి సంబంధించిన భూప్రక్రియలో అధికారులు అందరూ జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో దస్త్రాల భద్రత కూడా పాటించాలన్నారు. భూ విభాగానికి సంబంధించి బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధితులకు న్యాయం చేయాలన్నారు. 22-ఎ విభాగానికి సంబంధించి చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధి లోని రికార్డులను పకడ్బందీగా నిర్వహించా లన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూశాఖ అత్యంత కీలకమైందని ప్రతి ఉద్యోగి రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాబోయే రోజుల్లో ఏ రకమైన అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రికార్డులను భద్రపరచాలన్నారు. 20 ఏళ్ళు పూర్తి కాక ముందే ఎక్కడ కూడా డి.పట్టా ఇవ్వరాదని ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లు అయితే సర్వే చేయించాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రతి ధరఖాస్తు ఆన్‌లైన్ చేయించాలన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఉద్యోగి అంశాలపై పూర్తి అవగాహన పొందాలన్నారు.

### రైల్వే ట్రాక్‌మెన్ మృతిపై విచారణ

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైలు మార్గాల నిర్వహణ విభాగంలో ట్రాక్ మెయింటైనర్-4గా పని చేస్తున్న హరిఓం నారాయణ మృతిపై విచారణ కమిటీ విచారణ చ ఏప ట్టింది. స్థానిక రైలు మార్గాల నిర్వా హణ(బిజీ) విభాగం ఎస్ఎస్ఇ కార్యాల యంలో గురువారం చేపట్టిన ఈ విచారణఖు ఎస్ఎస్ ఇజెఇ సహా మృతునికి సంబంధించిన గ్యాంగ్‌లో పని చేస్తున్న సహచర కార్మికులను11, 12 తేదీల్లో విధుల్లో ఉన్న రైల్వే వైద్య విభాగం సిబ్బందిని కమిటీ సభ్యులు విచారించి నట్లు సమాచారం.

## అవినీతి అరాచకాలే వైఎస్సార్సీ సిద్ధాంతాలు : హోంమంత్రి అనిత



**సచివాలయం,జూలై 25,ప్రభాతవార్త :** సిద్ధాంత రీత్యా రాజకీయ పార్టీలు ఉంటాయి,వైసిపి సిద్ధాంతం ఒక్కటే తప్పులు చేయటమేనని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.ఎందుకంటే వైనాట్ 175అన్న పార్టీని ఈరోజు 11సీట్లకే ప్రజలు పరిమితం చేశారు.అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికి ఒక పులివెందుల సామాన్య ఎమ్మెల్యేగా సభలో ఉండలేక తుగ్లక్ రెడ్డి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాచేస్తారట.వైసీపీ కార్యకర్తలు,నేతలు భయపడుతున్నారో లేదో కాని నిద్రలో కూడా రెడ్‌బుక్ అని జగన్ కలవరిస్తున్నారు,అంతా భయపడుతున్నారు. రాష్ట్రానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇస్తుంటే ప్రతిపక్ష హోదా లేకపోయినా ఢిల్లీకి వెళ్ళి ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞత చెప్పకుండా,చంద్రబాబుకు మంచిపేరు రాకుండా చేసేందుకు,పెట్టుబడులు రాకుండా చేసేందుకు ఢిల్లీలో తన బృందంతో ఫోటో ఎగ్జిబిషన్ పెట్టారు.ఎమ్మెల్సీ అనంతబాబు,తోట త్రిమూర్తులు,దువ్వాడ శ్రీనివాసరావు వంటివారు టీంలో ఉన్నారు.వీరు ప్లకార్డులు పట్టుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేయడం సిగ్గుచేటు.36హత్యలు జరిగాయన్నావు 45రోజుల్లో 4మాత్రమే జరిగాయి హోంమంత్రిగా నేను అంటున్నా...ఆ 36మంది పేర్లు వెల్లడించే ధైర్యం ఉందా అని ఆమె జగన్‌కు ప్రశ్నించారు.జగన్ ఢిల్లీకి వెళ్ళింది ఎందుకో అందరికీ తెలుసు,కేసులు మాఫీ కోసం కాదా? రాష్ట్రప్రజలు కాదు సొంత తల్లి,చెల్లి నిను నమ్మే పరిస్థితి లేదు.వినుకొండలో జరిగింది రాజకీయ హత్యకాదని నీచెల్లి షర్మిల చెప్పింది నిజం కాదా...అసెంబ్లీ ఎగ్గొట్టడానికి ధర్నా ఒడ్రామా.. ప్రజా సమస్యలపై గత ప్రభుత్వం అణచివేత దోరణిలో వ్యవహరించిందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు.శాసనమండలిలో లా అండ్ అర్డర్,గంజాయి అనే అంశంపై 34పేజీల శ్వేతపత్రం కొత్త ప్రభుత్వం ప్రకటించారు.శ్వేతపత్రంలో ఒక అంశాన్ని మిస్ చేశారు.ప్రజా సమస్యలను గత ప్రభుత్వం అణచివేసింది.రాష్ట్ర,జిల్లా మండల స్థాయిలో ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగించింది.శ్వేత పత్రంలో ఈ అంశాలు ఎందుకు మిస్ చేశారు.మీరు కూడా ఇలాగే అమలు చేస్తారా? అంటే హోంమంత్రి ఒక మాట కూడా మాట్లాడలేదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిమ్స్‌కి ఒక స్టేటస్ ఉంది,విభజన ఆంధ్రప్రదేశ్‌లో నిమ్స్ తరహా ఏర్పాటు ఏమైనా ఉందా? 107,108జీవోలను రద్దుచేయాలని డిమాండ్‌చేశాం.

## ప్రారంభమైన తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవాలు

- చంద్రయాన్-3తో పాటు స్పేస్ సక్సెస్‌పై విస్తృత ప్రచారం

**శ్రీహరికోట (తడ), జూలై 24 ప్రభాతవార్త** చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత చంద్రునిపై మన ల్యాండర్, రోవర్‌లు దిగిన సమయాన్ని గుర్తుంచుకునేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుతోంది. ఆగస్టు 23న ఈ చారిత్రాత్మక ఘట్టం జరగ్గా, అంతకు నెలరోజుల ముందు నుంచే వాడవాడలా విజయోత్సవాలను తలపించే రీతిలో ఇస్రో కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికి ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో రెండురోజుల కార్యక్రమాలు పూర్తి చేశారు. బుధ, గురువారాలలో గుంటూరులో కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ముగింపు కార్యక్రమాలకు పెద్దసంఖ్యలో విద్యార్థులు, ప్రజలు హాజరైనట్లు ఇస్రో తెలిపింది. ప్రపంచ దేశాల్లో భారత్‌ను శక్తివంతంగా నిలపడం లక్ష్యంగా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు డైరెక్టర్‌గా ఉన్న ఎ.రాజరాజన్ పేర్కొన్నారు. గుంటూరు చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వం సహకారంతో ఇస్రో, షార్‌లు ఈ కార్యక్రమాలు నిర్వ హించాయి.



ఇస్రో ఆధ్వర్యంలో అంతరిక్ష ప్రయోగాలపై ప్రచారం

## కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయించడం శుభపరిణామం :బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

**సచివాలయం,జూలై 25,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15వేల కోట్లు కేటాయించడం హర్షదాయకమని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...అని రంగాలను గత జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు.ఆబాధలో నిన్న అసెంబ్లీలో ఓటర్లపై ఒక మాటను మాట్లాడాను.ఓటర్లపై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకున్నాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎవరికైనా ఓటు వేసే హక్కు ఉంటుంది.ఇటువంటివి మరలా పునరావృతం కాకుండా చూసుకుంటా,మధ్యం పై సిఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గత ప్రభుత్వంలో మద్యంలో జరిగిన, అవకతవకలపై సీఎం చంద్రబాబు డిటెయిల్డ్‌గా వివరించారు.లిక్కర్ మ్యానిఫ్యాక్చరింగ్ చేస్తుంది జగన్ బినామీలే.లిక్కర్ స్కామంతా జగన్ కనుసన్నల్లోనే నడిచింది.లిక్కర్‌లో రూ.30వేల కోట్లు జగన్ దోపిడి చేశారు. ఇదే విషయం అసెంబ్లీలో చెప్పాం. లిక్కర్ స్కామ్‌లో సిబిసిఐడి విచారణ చేస్తామని చెప్పారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేవలం రూ.200కోట్లు..మరి ఏపిలో వేలకోట్లు స్కామ్‌కు విచారణ తర్వాత అన్ని విషయాలు బయటకొస్తాం. లిక్కర్ లో క్యాష్ ట్రాన్సాక్షన్ చేయడం వలన వేల కోట్ల స్కామ్ జరిగింది.సిబిసిఐడి ద్వారానే లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు బయటకొస్తాయి.ఈడి సహకారం కూడా తీసుకుంటామనడంతో మరిన్ని వివరాలు బయటకొస్తాయి.అసెంబ్లీలో ఉండాలి కానీ ఢిల్లీ వెళ్ళి ఏం చేస్తారు.లిక్కర్ స్కామ్ బయట కొస్తాదని జగన్ ఢిల్లీ పోయాడు. జగన్ ఇక అసెంబ్లీకి రాడు స్కామ్‌లు బయటపడ తాయనే, రాష్ట్రపతి పాలన రావాలి మరలా సీఎం కావాలి రాష్ట్రాన్ని దోచుకోవాలి ఇదే జగన్ నైజం.




**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ మార్కెటింగ్ కార్యాలయం - హైదరాబాద్. - #3-6-666, బర్వాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. (TS), ఫోన్ నెం.040-29701389

రిఫరెన్స్ నెం: NFL/ZOHYD/ABD/సీడ్ ట్రేడింగ్ 2024-25/01 తేది : 26.07.2024

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన**

**సర్టిఫైడ్ వరి వంగడాల యొక్క కొనుగోలు కొరకు (ఇ-టెండర్)**

NFL, 2024-25 రబీకి, కొత్త సర్టిఫైడ్ వరి వంగడాలు సరఫరా నిమిత్తం తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు యొక్క విత్తన ఉత్పత్తి యూనిట్‌ల నుండి తెలంగాణ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో మార్కెటింగ్ కొరకు ఇ-టెండర్ ఆహ్వానిస్తోంది. వివరాలకు వెబ్‌సైట్: https://etenders.gov.in/eprocure/app (ఇ-టెండరింగ్) మరియు www.nationalfertilizers.com (హోమ్‌పేజ్) దర్శించండి. ఇ-టెండరింగ్ విధానానికి అనుగుణంగా టెండర్ డాక్యుమెంట్‌ల బిడ్ దాఖలుకు చివరి తేది: 21.08.2024 మ.13.00 గం. వరకు. ఈ టెండర్‌కు ఏవైనా సవరణ(లు) మా వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రచురించబడును.

ఏ టెండర్ లేదా అన్ని టెండర్‌లు అంగీకారం/తిరస్కారంకు NFLకు హక్కు రిజర్వ్ అయి ఉన్నది.

జోనల్ మేనేజర్ (మార్కెటింగ్)

NFL : ఒక నవరత్న కంపెనీ

26-7Pg6exHMNWJQE.qxd:26-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



# 'ఆడి' ఉత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

## ధ్వజారోహణంతో శ్రీకారం, సమీక్షలో శాసనసభ్యుడు

**శ్రీకాళహస్తి,జూలై 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారం భం అయ్యాయి. తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న శైవక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆడికృత్తిక ను బ్రహ్మోత్సవాలుగాను ఉత్సవాలుగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో బ్రహ్మోత్సవాలు చెంగల్వ రాయ స్వామి ఆలయం ఎదురుగా ధ్వజారో హణంతో శ్రీకారం చుట్టారు. ఇక ఉత్సవాల సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారు కాబట్టి వ్యాపారాలు జోరుగా సాగుతాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెపధ్యంలో ఈ నెల 24 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నెల 28 నుంచి ప్రధాన ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమారస్వామి తిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శాసనసభ సమావేశాల్లో తలమునకలై ఉండగా ఎప్పటి కప్పుడు ఆలయ అధికారులతో సమీక్షిస్తున్నారు. సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళ కళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి దృష్టి ఉంటుందన్నారు. ఉత్సవాలతో సందడి:శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళే వారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు.

ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి.

# 6 జిల్లాల్లో 235 పోక్సో కేసులు నమోదు : 96 మందికి ప్రభుత్వ పరిహారం : ఆర్‌జెడి చిన్మయిదేవి


విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి చిన్మయిదేవి

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త** విశాఖజోన్‌లో గల 6 జిల్లాల్లో 235 పోక్సో కేసులు నమోదు కాగా వారికి రూ.94 లక్షల 80 వేలు పరిహారం అందించడానికి గుర్తించినట్లు రీజినల్ జాయింట్ డైరక్టర్ చిన్మయిదేవి అన్నారు. గురువారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. ఈసందర్భంగా పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ 235 పోక్సో కేసుల్లో 96 మందికి రూ.27 లక్షల 22,500లు పరిహారాన్ని ఇవ్వమైనదన్నారు. మిగతా వారికి పరిహారం అందాల్సి ఉందన్నారు. పోక్సో కాని ఇతర కేసులు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో 123 నమోదు అయ్యాయన్నారు. ఈకేసులకు రూ.42 లక్షల 15 వేలు పరిహారం ఇవ్వాల్సి ఉండగా, 30 మందికి రూ.7లక్షల 70వేలు ఇవ్వడమైనదని అన్నారు. ఆరు జిల్లాలో 68 ఐసిడియస్ ప్రాజెక్టుల పరిధిలో 13,829 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. గర్భవతులు 60,919 మంది, బాలింతలు 57,376 మంది, ఏడు నెలలు నుండి 3సం.లోపు 3,19,315 మంది, 3సం.లు నుండి 6సం.లోపు వారు 2,82,581 మందికి పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. జోన్‌లో 12 చిల్డ్రన్‌హోమ్‌లో 357 మంది పిల్లలు, స్టేట్‌హోమ్, సర్వీసుహోమ్ ఒకటిలో 12 మంది, నాలుగు వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్‌లో 90 మందికి అన్ని వసతులుతో విద్యాబోధనకు తోడ్పాటును అందిస్తున్నామని అన్నారు. ఐదు స్వదార గృహాల్లో 80 మంది, మూడు శిశు గృహాల్లో 238 మంది ఉన్నారన్నారు. 2,206 బాల్యవివాహాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు నిర్మూలనకు రెవిన్యూ. పోలీసు శాఖలతో కలిపి ఐసిడియస్ కృషి చేస్తుందన్నారు. మహిళలు, చిన్నారులు రక్షణకు మిషన్ వాత్సల్య, మిషన్‌శక్తి కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. బేటీ బచావో,

బేటీ పడావో అనే కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించి విద్యార్థిని దశ నుండే వారి సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలు, హక్కులపై అవగాహన సదస్సులను నిర్వహించామన్నారు.

శరభవరం, శాంతినగర్ గ్రామాల్లో గలఅంగన్వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేసారు. విదులు పట్ల నిర్లక్ష్యం చేయవద్ధని, క్రమం తప్పకుండా తనిఖీలను చేయాలని సిడిపిఓ, సూపర్‌వైజర్లకు ఆమె సూచించారు.

# సెంట్రల్ రైల్వేలో రైలు మార్గం సాంకేతిక పనులు

## - తెలుగు రాష్ట్రాల నుంచి తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త** సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల నిర్వ హణకు అంతరాయం ఏర్పడింది. పూణే డివిజన్ పరిధిలోని దౌన్డ్‌స్టేషన్ యార్డులో ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ సాంకేతిక తొలి దశ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. దీంతో రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూణే నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12025 శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, 31 ఆగస్టు 01 తేదీలో రద్దు చేశారు. అలాగే సికింద్రాబాద్ నుంచి పూణే వెళ్లే నెంబర్ 12026 శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, 31 తేదీల్లో రద్దు చేశారు. దౌన్డ్-నిజామాబాద్ మధ్య తిరిగే 11409 డెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29 నుంచి ఆగస్టు 01 వరకు రద్దు చేశారు. సికింద్రాబాద్ నుంచి ముంబై ఎల్‌టిటిల మధ్య తిరిగే నెంబర్ 122200 దురంతో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న ముంబై ఎల్‌టిటి నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే నెంబర్ 12219 దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 31న రద్దు చేశారు. నిజామాబాద్ న ఉంచి పూణెల మధ్య తిరిగే నెంబర్ 11410 డెమో ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31న రద్దు చేశామన్నారు. ముంబై ఎల్‌టిటి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 18520 ఎక్స్‌ప్రెస్, ముంబై నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 11301 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 29 నుంచి ఆగస్టు 01 వరకు పూణె, మిరజ్, ఖుర్ద్వాడిల మీదుగా మళ్లించారు. నగర్‌కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16352 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే నెంబర్ 16351 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న పూణె, మీరజ్, హుబ్లీ, బళ్లారి, గుంతకల్లు మీదుగా మళ్లించారు. బెంగుళూరు నుంచి ముంబై వెళ్లే నెంబర్ 11302 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28 నుంచి 31 వరకు ఖుర్దువాడి, మిరజ్, పూణెల మీదుగా, చెన్నై నుంచి ఎక్తానగర్ వెళ్లే నెంబర్ 20919 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెలో మీదుగా, కన్యాకుమారి నుంచి పూణే వెళ్లే నెంబర్ 16382 జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28, 29 తేదీల్లో ఖుర్దువాడి, మిరజ్, పూణెల మీదుగా, ట్యూటికోరిన్ నుంచి ఓఖా వెళ్లే నెంబర్ 19567 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా, కో యంబత్తూరు నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 11014 కుర్లా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 నుంచి 31 వరకు గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా, నాగర్‌కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29 నుంచి 31 వరకు గుంతకల్లు బళ్లారి హుబ్లీ మిరజ్ పూణెల మీదుగా, కరైకల్ నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 11018 ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణెల మీదుగా మళ్లించారు. పూణె నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 16381 జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ ను ఈ నెల 30, ఆగస్టు 01 తేదీల్లో పూణె మిరజ్, ఖుర్దువడిల మీదుగా, ముంబై నుంచి నాగర్‌కోయిల్ వెళ్లే నెంబర్ 16339 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 ఆగస్టు 01 తేదీల్లో పూణె, మిరజ్, హుబ్లీ, బళ్లారి, గుంతకల్లు మీదుగా ముంబై ఎల్‌టిటి నుంచి కోయంబత్తూరు వ ఎళ్లే న ఎంబర్ 11013 కుర్లా ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30, 31 తేదీల్లో పూణె, మిరజ్, హుబ్లీ, బళ్లారి, గుంతకల్లు మీదుగా చెన్నై నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 22180 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, మిరజ్, పూణె మీదుగా, అహ్మదాబాద్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 22689 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న సూరత్, వసాయి, పూణె మిరజ్, హుబ్లీల మీదుగా, ముంబై ఎల్‌టిటి నుంచి మధురై వెళ్లే నెంబర్ 22101 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31న పూణె మిరజ్ హుబ్లీల మీదుగా, ముంబై నుంచి చెన్నై వెళ్లే నెంబర్ 22159 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 01న , పూణె, మిరజ్, ఖుర్దువాడిల మీదుగా, ముంబై ఎల్‌టిటి నుంచి కాకినాడ వెళ్లే నెంబర్ 17222 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 01న పూణె, మిరజ్, ఖుర్దువాడిల మీదుగా మళ్లించామన్నారు.

# భూసమస్యలు, భూకబ్జాలపై బాధితుల ఫిర్యాదు

## - వైఎస్సార్సీ హాయాంలో బిల్లుల కోసం పలువురు విన్నపం - రాష్ట్ర నలుమూలల నుంచి టిడిపి కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు - ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి నారంశెట్టి సుభాష్


శుక్రవారం టిడిపి కేంద్రకార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కెఎస్ జవహార్ తదితరులు

**అమరావతి, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** గడిచిన వైసిపి పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పేద, బడుగు, బలహీనవర్గాల వర్గాల భూములను కూడా వైసిపి నేతలు కబ్జాచేశారిని బాధితులు మొరపెట్టుకున్నారు. జగన్ ఇళ్లపేరుతో దగా చేశారని, విద్యార్థులకు ఫీజులు చెల్లించుకుండా మోసం చేశారని పేర్కొన్నారు. అధికారులను తొత్తులుగా చేసుకుని ఇష్టానుసారంగా వైసిపి నేతలు ప్రవర్తించారంటూ శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో పలువురు బాధితులు వాపోతూ సమస్యలను పరిష్కరించాలని నేతలకు అర్జీలు అందజేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి కెఎస్ జవహార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. వైసిపి పాలనలో అరాచకాలకు, అకృత్యాలకు రాష్ట్రంలో పేదలకే ఎక్కువగా అన్యాయం జరిగిందని, నియంత జగన్ పాలనలో ఎవరికీ తమ గోడు చెప్పుకోవాలో తెలియక,, అధికారుల వద్దకు వెళ్లినా పట్టించుకోలేదని ప్రజలు వాపోయారు. కాగా వినతులు స్వీకరించిన అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి జవహార్ మాట్లాడారు. నేడు పేదల ప్రభుత్వంగా కూటమి ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజానాయకుడు, పేదల పెన్నిధి టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు ఆదేశానుసారం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను వ రి ష్ క రి స్తు న్నా వు ని తెలపిఆరు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అంతేకాకుండా వెనువెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను విన్నవించి, పరిష్కరించాల్సిందిగా సూచించినట్టు తెలిపారు. అధికారుల కూడా మానవతా దృక్పథంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసి, అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించాలని కోరారు.

### చంద్రబాబు ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దు

**అమరావతి, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ఈనెల 27వ తేదీన (శనివారం) ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దయినందని, సీనియర్ రాష్ట్ర మంత్రులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్టీఆర్ భవన్‌లో ప్రజలకు అందుబాటులోఉంటారని శాసన మండలి సభ్యుడు, టిడిపి కేంద్ర కార్యాలయం కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు శుక్రవారం తెలిపారు. టిడిపి అధినేత, సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఈనెల 27వ తేదీన ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయం పర్యటన రద్దయిందని తెలిపారు. రాష్ట్ర సీనియర్ మంత్రులు, ఎన్టీఆర్ భవన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. వారితోపాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌యాదవ్ కూడా పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల వద్ద నుంచి వారు వినతి పత్రాలు స్వీకరిస్తారని, కావున టిడిపి శ్రేణులు, ప్రజలు గమనించాలని కోరారు.


గురువారం రాత్రి రామకుప్పం మండలం ఆరిమానుపెంట గ్రామంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

# మాపై అవినీతి మచ్చలు లేవు.. అదే మా ధైర్యం

## - సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 25 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు, లోకేష్, తనపై అవినీతి మచ్చలు లేవని అందుకే తాము ప్రజాక్షేత్రంలో ధైర్యంగా తిరుగుతున్నామని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం కుప్పం నియోజకవర్గం లోని శాంతిపురం, రామకుప్పం మండలాల్లో ఆమె విస్తృత పర్యటన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సిఎం చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించాలని వైఎస్సార్సీ ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నించిందని వారి ప్రయత్నాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. తమ కుటుంబం సొంత కాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతో హెరిటేజ్ సంస్థను స్థాపించామని ప్రజాధనం దోచుకోవాలని తమ కుటుంబం ఎప్పుడూ అనుకోదని వ్యాఖ్యానించారు. రాజకీయాలపైనే తమ కుటు ంబం ఆధారపడాలని చంద్రబాబు ఏరోజూ కోరుకోలేదని పేర్కొన్నారు. చంద్రబాబును తాము ప్రజలకు అంకితం చేశామని ఆయన ప్రజల ఆస్తి అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి ముప్పై ఏళ్ళు వెనక్కు మళ్లిందన్నారు. రాజధాని, రాష్ట్ర అభివృద్ధి పనులు విధ్వంసం చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనకు సంబంధించి ఏ ఫైల్ ముట్టుకున్నా అవినీతి, అక్రమాలు వెలుగుచూస్తున్నాయన్నారు. సహజవనరులతో పాటు అన్ని శాఖల్లో దోచుకుతిన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి ఖజానాలో రూపాయి లేకుండా చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో ప్రజలు పోగొట్టుకున్న తమ స్వాత ంత్ర్యాన్ని తెచ్చుకునేందుకు ఓటును ఆయుధంగా చేసుకుని రాక్షస పాలన అంతం చేశారన్నారు. వైఎస్సార్సీ పాలన పోయాక రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా 83శాతం ఓట్లు పోలవ్వడం దేశచరిత్రలో రికార్డు అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సిఎం చంద్రబాబు చెప్పిన విధంగా పెన్షన్ల నగదు పెంచి 1వ తారీఖునే ఇళ్లవద్దకే అందించారన్నారు. ఆగస్టు 15న రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేందుకు అవసరమైన మౌలిక వసతులు, ఏర్పాట్లను చంద్రబాబు సిద్ధం చేస్తారన్నారు. 2014-19 మధ్య కాలంలో సిఎం చంద్రబాబు తెచ్చిన పరిశ్రమలు వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం వదిలిపారిపోయాయన్నారు. వాటిని మరలా రాష్ట్రానికి తెచ్చి అభివృద్ధి చేయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం చంద్రబాబు అమలు చేస్తారని, రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడతారని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా త్వర లోనేమారబోతుందన్నారు. అంతకుముందుగ్రామాల్లో నారా భువనేశ్వరికి ప్రజలు మంగళ హార తులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు. కుప్పంలో సొంత ఇంటి నిర్మాణ పనులు పరిశీలన : సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా సొ ంతింటి

నిర్మాణ పనులు పరిశీలించారు. శాంతిపురం మండలం శివపురం వద్ద నిర్మిస్తున్న ఇంటిని పరిశీలించి కాంట్రాక్టరుతో చర్చించారు.

# పాతకక్షలతో అన్న కుటుంబాన్ని హతమార్చాడు!

## - ఆత్మహత్యకు ముందు లేఖలో పేర్కొన్న మృతుడు


క్రైమ్ (ఫైల్‌ఫోటో)

**తిరుపతి,జులై 25ప్రభాతవార్త:** ఆస్తితగాదాలు... కుటుంబ గొడవలు రక్తసంబంధీకుల్లో చిచ్చురేపి చివరకు మానవత్వాన్ని కర్కశంగా మార్చేశాయి. ఒకే కుటుంబంలో అన్నదమ్ముల మధ్య బంధం తెంచేలా చేశాయి. రెండు సంవత్సరాలుగా అన్నదమ్ముల మధ్య సాగుతున్న ఈ వ్యవహారం చివరకు అన్న కుటుంబంలోని వదినె, ఇద్దరు చిన్నారులను దారుణంగా హతమార్చి తన కసిని తీర్చుకున్నాడు. అంతటితో ఆగకుండా తానూ ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. తిరుపతిలోని పద్మావతినగర్‌లో ఉంటున్న టిపి దాస్ ముగ్గురు అన్నదమ్ములు. దాస్ రెండవ తమ్ముడు శ్రీనివాసులు మతిస్థిమితం లేనివాడు. మూడవ తమ్ముడు టిపి మోహన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, తమిళనాడు ఊత్తుకోటకు చెందిన మౌనికతో ఐదేళ్ళక్రిందట వివాహమైంది. అయితే ఆ యువతితో వివాహం మోహన్‌కు ఇష్టంలేదు. ఈ కారణంగా రెండేళ్ళక్రిందట విడిపోయారు. అప్పటినుండి మోహన్ అన్నతో తరచూ గొడవపడేవాడు. ఈ బాధతో అన్న కుటుంబంపై కక్షపెంచుకున్నాడు. తనకు కుటుంబంలేక చేశాడనే నెపంతో దాస్ భార్య సునీత(40), దేవిశ్రీ(13), నీరజ(10)లను కత్తితో గొంతుకోసి హతమార్చిన విషయం విదితమే. తనకు కుటుంబంలేక చేశాడనే నెపంతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చేశారు. మృతదేహాలకు పోస్టుమార్టమ్ నిర్వహించి బంధువులకు అప్పగించారు. కుటుంబాన్ని కోల్పోయిన మోహన్ దుఃఖాన్ని వెల్లగక్కుతున్నాడు.

### రద్దు చేసిన బెలగావీ-ఖాజీపేట ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు మీదుగా హుబ్లీ సికింద్రాబాద్‌ల మధ్య నడపాలి..

#### - ఈ రైలు రద్దుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..

**గుంతకల్లు రైల్వే, జులై 25 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే బెలగావి-ఖాజీపేట రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రారంభంలో కొల్హాపూర్-హైదరాబాద్- కొల్హాపూర్‌ల మధ్య తిరిగిన ఈరైళ్లను ప్రయాణికుల సౌకర్యార్థం కాలక్రమేనా ఈ రైలును మణుగూరు వరకు పొడిగించారు. అయితే కోవిడ్-19 కారణంగా రద్దు చేసిన ఈ రైలు సర్వీసులను బెలగావీ-ఖాజీపేటల మధ్య మాత్రమే తిరిగేది. అయితే ఏ కారణం చేతనో రైల్వే అధికారులు ఈ రైలు రద్దు చేయడంతో తెలుగు రాష్ట్రాలతోపాటు, కర్ణాటక రాష్ట్ర ప్రజల రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హుబ్లీ, గదగ్, హొస్పేట్, బళ్లారి, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్ వంటి ముఖ్యమైన పట్టణాలకు ఈ రైలు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

# ఆన్‌లైన్ యాప్‌ల మాయాజాలం - పలమనేరులో 5వేల మందికి కుచ్చుటోపి

## - ఇప్పటి వరకు రూ.30 కోట్లు మోసపోయిన బాధితులు :డిఎస్పీకి ఫిర్యాదు

**పలమనేరు,జూలై 25,ప్రభాతవార్త:** ఓ ఆన్‌లైన్ యాప్ మాయాజాలంలో ఒక్క పలమనేరులో సుమారు 5వేల మంది మూకుమ్మడిగా మోసపోయిన సంఘటన పలమనేరులో చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా పలమనేరులో దాయ్ యాప్ పేరుతో గత నెల రోజులలో ఒకరితో ప్రారంభమైన నేడు సుమారు 5 వేల మంది మోసపోయిన సంఘటన చోటు చేసుకుంది .పలమనేరు మండలంలో గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయం వద్ద సుమారు వంద మందికి పైగా బాధితులు ఓ ఆన్‌లైన్ యాప్ ద్వారా మోసపోయామని మాకు న్యాయం చేయాలని డిఎస్పీ విష్ణురఘువీర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు... .పలమనేరులో గత కొంత కాలంగా దాయ్ యాప్‌లో ఒక్కసారి పెట్టుబడి పెడితే ప్రతి రోజు పెట్టిన పెట్టుబడిలో 10శాతం వడ్డీగా చెల్లిస్తామని చొప్పిన మాటలను నమ్మి పెట్టుబడులు చేశారు. కొంత కాలం పెట్టిన పెట్టుబడిపై ప్రతి రోజు 10శాతం వడ్డీ రూపంలో నగదు వస్తుండడంతో ఒకరిని చూసి మరొక్కరు అంటు ఒకరితో ప్రారంభమైన పెట్టుబడులు పలమనేరులోనే 5వేల మందికిపైగా సుమారు రూ.30కోట్లు నగదు ఆ యాప్‌లో చెల్లించారు. అయితే మూడు రోజుల క్రితం రూ.లక్ష పెట్టుబడి ద్వారా 3రోజులలో రూ.2లక్షలు పొందవచ్చని ఆ యాప్ ద్వారా సమాచారం రావడంతో ఒక్కసారిగా చాలామంది ఆ యాప్‌లో పెట్టుబడులు పెట్టారు, అయితే గత సోమవారం (ఈనెల 22) నుండి ఆ యాప్ పని చేయకపోవడంతో ఉలిక్కిపడ్డారు. పట్టణంలోని ఆర్‌పిలు, గ్రూపు సభ్యుల సూచనతో చాలా మంది మహిళలు అప్పులు చేసి, వారి వద్ద ఉన్న బంగారును సైతం తాకట్టు పెట్టి ఆ యాప్‌లో నగదు జమ చేశారు. అయితే ప్రస్తుతం ఆ యాప్ పని చేయకపోవడంతో డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన డిఎస్పీ విష్ణురఘువీర్ మాట్లాడుతూ...ప్రజల ఆశలతో పలు ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని తరచూ పోలీసులు, పలు సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికి ప్రజలు తక్కువ సమయంలో అధిక ఆదాయం వస్తుందని ఇలాంటి యాప్‌ల ద్వారా మోస పోతున్నారని తెలిపారు. బాధితుల ఇప్పటి వరకు ఆ యాప్ నిర్వహకులను చూడలేదని తెలపడం, ఆ యాప్ ద్వారా ఎటువంటి హామీ పత్రాలు పొందకపోవడంతో అసలు సూత్రదారి ఎవరని తెలియడం లేదని, బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కృష్ణమ్మకు పంచహారతులు - హుండీ లెక్కింపుల్లో రూ.2 కోట్ల 63 లక్షలు ఆదాయం

**ఇంద్రకీలాద్రి, జూలై 25, ప్రభాత'వార్త' :** పవిత్ర కృష్ణమ్మ వారికి గురువారం నాడు పంచహారతులను సమర్పించారు. వేదపండితులు వేదనాదం పలుకుతుండగా, పసుపు, కుంకుమలను సమర్పిస్తూ హారతులందించారు. అనంతరం పవిత్ర సారెను శ్రీ కృష్ణానదీమతల్లికి సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- హుండీ లెక్కింపుల్లో రు.2కోట్ల 63లక్షలు:** దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా మొత్తం రు.2,63,18,540 ల నగదుతో పాటు బంగారం 380 గ్రాములు, వెండి 5కెజిల 540 గ్రాములు లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. విదేశీ కరెన్సీ అయిన యుఎస్‌ఎ 281 డాలర్లు, ఆస్ట్రేలియా 70 డాలర్లు, ఓమన్ 401 రియాల్స్, కెనెడా 5 డాలర్లు, యుఎఇ 10 దిర్హమ్స్, సింగపూర్ 10 డాలర్లు, యూరప్ 110 యూరోలు, ఇజ్రాయెల్20 షేకల్స్, మలేషియా 1 రింగట్స్, సౌదీ 10 రియాల్స్ ను భక్తులు హుండీల్లో కానుకలుగా సమర్పించినట్లు తెలిపారు. ఇ హుండీ ద్వారా రు.54,228లను భక్తులు సమర్పించారన్నారు. ఇఒ కెఎస్ రామారావు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపుల్లో డిప్యూటి ఇఒ లీలాకుమార్, దేవదాయశాఖాదికారులు, ఏఇఒలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్, భవానీ సేవాదారులు పాల్గొన్నారు.

**- భక్తిశ్రద్ధలతో ఆషాడం సారె:** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం గురువారం వేడుకలు నిర్వహిస్తూ సారెను దుర్గమ్మకు సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఆలయ అధికారులు మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు, వేద మంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్త బృందాల వారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తబృందాలవారికి వేదాశీర్వచనాలందించారు.


హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ హరినాథ్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**- శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు పూజలు:** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలోని శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా వేదోక్తంగా పూజాదికాలు నిర్వహించారు. అనంతరం చూడముచ్చటగా పట్టువస్త్రాలతో, దివ్యాభరణాలతో, పలు వర్ణమయ పుష్పాలంకరణతో అలంకరించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మ ఆలయంలో భక్తులకు సేవలందిస్తున్న సెక్యూరిటీ విభాగాన్ని ఇఒ కెఎస్ రామారావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీచేసి సూచనలందించారు. దుర్గమ్మను రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను గురువారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ హరినాథ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.


మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

26-7pg5exHNWMJQE.qxd:26-7pg5exHNWMJQE.qxd 1/1/02 6:15 AM Page 1





గురువారం ఢిల్లీలోని డా. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు పాఠాలు చెప్పిన రాష్ట్రపతి ముర్ము

# టీచరమ్మగా రాష్ట్రపతి

## విద్యార్థులకు పాఠాలు బోధించిన ద్రౌపది ముర్ము!


**న్యూఢిల్లీ, జులై 25 :** దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము టీచరమ్మగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. దేశ ప్రథమ పౌరురాలిగా ద్రౌపదీ ముర్ము బాధ్యతలు చేపట్టి నేటికి సరిగా రెండేళ్లు. ఈ సందర్భాన్ని ఆమె మరింత ప్రత్యేకంగా మార్చుకున్నారు. తనకెంతో ఇష్టమైన వృత్తి అయిన ఉపాధ్యాయురాలిగా మారారు. ప్రెసిడెంట్ ఎస్టేట్‌లోని డా. రాజేంద్రప్రసాద్ కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఆశ్చర్యపర్చారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తొలుత విద్యార్థుల పేరు అడిగి వారితో ముచ్చటించారు. వారి అభిరుచులు, లక్ష్యాలు తెలుసుకున్నారు. ఈతరం విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, సాంకేతికంగా వీరికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని ముర్ము అన్నారు. అనంతరం 'గ్లోబల్ వార్మింగ్'పై వారికి బోధించారు. భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. నీటి సంరక్షణ ప్రాముఖ్యాన్ని వివరించారు. పర్యావరణ మార్పు ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ పిలుపునిచ్చిన 'ఏక్ పేడ్ మాకే నామ్' గురించి ప్రస్తావించారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున ఓ మొక్కనాటాలని ఆకాంక్షించారు. ఒడిశాకు చెందిన ద్రౌపతి ముర్ము 15వ రాష్ట్రపతిగా 2022 జులై 25న ప్రమాణస్వీకారం చేశారు. దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించిన తొలి ఆదివాసీ వ్యక్తిగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. ఈ పదవి చేపట్టిన అతి పిన్న వయస్కురాలు కూడా ఈమే.

## ప్రయాణికులపై లండన్ పోలీసుల కర్కశత్వం !



**లండన్, జులై 25:** లండన్ మాంచెస్టర్ ఎయిర్‌పోర్టులో నలుగురు ప్రయాణికులపై అక్కడి పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. వారిని నేలకేసి చితకబాదారు. బ్రిటన్‌లోని ఓ విమానాశ్రయంలో అనూహ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎమర్జెన్సీ సిబ్బందిపై దాడికి దిగిన నలుగురు ప్రయాణికులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తించారు. వారిని దారుణంగా చితకబాదారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇటీవల మాంచెస్టర్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన నలుగురు ప్రయాణికులకు, అక్కడున్న ఎమర్జెన్సీ సిబ్బందికి ఓ విషయంపై వాగ్వాదం జరిగి అది కాస్త ఘర్షణకు దారితీసింది. దీంతో ఆ నలుగురు సిబ్బందిపై దాడికి దిగారు. అక్కడికి చేరుకున్న పోలీసులపైనా దాడికి దిగబోయారు. దీంతో ఆగ్రహానికి గురైన పోలీసులు ఆ ప్రయాణికులతో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు ఓ ప్రయాణికుడి కళ్లల్లో పెప్పర్ స్ప్రే కొట్టాడు. దీంతో ఎయిర్‌పోర్టులో గందరగోళ వాతావరణం ఏర్పడింది. పోలీసులు ప్రయాణికులతో క్రూరంగా ప్రవర్తించారు. ఒక వ్యక్తిని నేలకు అదిమిపెట్టి.. అతడి తలపై కాళ్లతో దారుణంగా తన్నాడు. అనంతరం వారిని అరెస్టు చేశారు. పోలీసులు తీరుపై అక్కడున్న వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రయాణికులతో పోలీసులు అలా ప్రవర్తించడం నిజంగా దారుణం అంటూ నెటిజన్లు కామెంట్లు గుప్పించారు. ఈ ఘటనపై మాంచెస్టర్ పోలీసులు తాజాగా స్పందించారు. 'ప్రయాణికులు చేసింది తప్పే కానీ వారితో ఆ ముగ్గురు పోలీసులు ప్రవర్తించిన తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇరు వర్గాలకు జరిగిన దాడిలో ఓ మహిళా పోలీసు ముక్కుకు తీవ్ర గాయమైంది. ఈ చర్యకు పాల్పడిన ఓ పోలీసు విధుల నుంచి సస్పెండ్ చేశాం. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాం' అని ప్రకటనలో పేర్కొన్నారు.

## అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్
# ఒబామాకు ఇష్టం లేదట!



**వాషింగ్టన్, జులై 25 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగడంతో ఆ స్థానంలో భారత సంతి అమెరికన్ కమలాహారిస్ పేరు దాదాపు ఖరారైనట్లు. పార్టీలో మెజారిటీ ప్రజా ప్రతినిధులు, నేతలు ఆమెకు మద్దతు ప్రకటించారు. అయితే, ఇప్పటివరకు మాజీఅధ్యక్షుడు ఒబామా మాత్రం హారిస్‌కు మద్దతుగా బహిరంగంగా ఒక్క ప్రకటన చేయకపోవడం గమనార్హం. అయితే హారిస్ అభ్యర్థిత్వంపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ట్రంప్‌పై ఆమె గెలిచే అవకాశాలు లేవని ఒబమా భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. అధ్యక్షపదవికి పోటీ పడేందుకు కమలాహారిస్ సమర్థురాలు కాదని ఒబామా భావిస్తున్నారు. సరిహద్దు ఎప్పుడు వెళ్లని ఆమె వలసదారులందరికీ ఆరోగ్యభీమా ఉండాలని మాట్లాడుతున్నారు. సవాళ్లను దాటి ముందుకెళ్లడం ఆమెకు కష్టమైన పనే అని ఆయన అనుకుంటున్నారు. అధ్యక్ష అభ్యర్థి విషయంలో పార్టీ నిర్ణయంపై ఆయన కాస్త అసంతృప్తిగా ఉన్నారు. అందుకే హారిస్‌కు మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావట్లేదు. అని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఆమె స్థానంలో అరిజోనా సెనెటర్ మార్క్ కెల్లీని అధ్యక్ష అభ్యర్థిగా ఎంచుకుంటే బాగుంటుదని ఒబామా అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే డెమోక్రటిక్ జాతీయ సదస్సులో ఈ విషయాన్ని ప్రస్తావించే అవకాశాలున్నట్లు సమాచారం. కాగా ఇటీవల జో బైడెన్ విషయంలోనూ ఆయన ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తపరిచిన సంగతితెలిసిందే. అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్‌కు విజయావకాశాలు సన్నగిల్లాయని ఒబమా తన మిత్రులతో చెప్పినట్లు తెలిసింది. ఆయనతో పాటు పలువురు సొంత పార్టీ నేతలు కూడా బైడెన్ పోటీపై వ్యతిరేకత వ్యక్తం చేయడంతో ఆయన అభ్యర్థిత్వ రేసునుంచి వైదొలిగారు. దీంతో కమలా హారిస్ పేరు తెరపైకి వచ్చింది.

## రాష్ట్రాలకే మైనింగ్ ట్యాక్స్ రాయల్టీ : సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 25:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే మైనింగ్‌పై రాయల్టీ పొందే హక్కు విషయమై సుప్రీంకోర్టు నేడు చారిత్రక తీర్పు వెలువరించింది. ఖనిజాలు కలిగిన భూములపై రాయల్టీని విధించే హక్కు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందన్న వాదనను సుప్రీంకోర్టు సమర్థించింది. వివిధ రాష్ట్రాల్లో మైనింగ్ కంపెనీల నుంచి రాయల్టీ వసూలు చేసుకునే హక్కు కేంద్ర, రాష్ట్రాల్లో ఎవరికి ఉందన్న అంశంపై దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన సుప్రీంకోర్టు తన తీర్పును వెల్లడించింది. సుప్రీంకోర్టులో సిజె డివై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం 8.1 మెజారిటీతో ఈ తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో ఖనిజ సంపద అధికంగా ఉన్న ఒడిశా, జార్ఖండ్, బెంగాల్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ప్రయోజనం కలుగబోతోంది. రాయల్టీ అనేది పన్నుతో సమానమైనది కాదని న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న అభిప్రాయపడ్డారు.

అయితే ఖనిజ హక్కులపై పన్ను విధించే విషయంలో ఆయా రాష్ట్రాలకు అనుమతి కల్పిస్తే వివిధ రాష్ట్రాల మధ్య అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుందని అన్నారు. ఇది మార్కెట్ దోపిడీకి దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టంలో మైనింగ్‌పై రాష్ట్రాలు పన్ను విధించకుండా అడ్డుకునే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

# ముంబయిలో భారీ వర్షాలు



## రైళ్లు, విమానాలకు అంతరాయం

**పుణే, జులై 25 :** ముంబయిలో కురుస్తోన్న భారీ వర్షాల కారణంగా విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. మహారాష్ట్ర భారీ వర్షాలతో అతులా కుతలం అవుతోంది. రాజధాని ముంబయి జలమయంగా మారింది. దాంతో విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థలు ప్రయాణికులకు ముందుస్తు హెచ్చరికలు జారీ చేశాయి. వర్షం కారణంగా విమాన సమయాల్లో జాప్యానికి కారణమవుతోందని, విమానాశ్రయాలకు బల్దేరేమందు ఫ్లైట్ స్టేటస్ తనిఖీ చేసుకోవాలని ఇండిగో సంస్థ సూచించింది. స్పైస్ జెట్ నుంచి కూడా ఇదే తరహా ప్రకటన వచ్చింది. ప్రస్తుతం ముంబయిలోని పలు ప్రాంతాల్లో ఉధృతి తీవ్రంగా వుంది. నగరానికి నీటిని సరఫరా చేసే ఏడు సరస్సుల్లో రెండు ఉప్పొంగుతున్నాయి. సాయన్, బెంబూర్, అంధేరి ప్రాంతాలపై ప్రభావం తీవ్రంగా వుంది. అంధేరి సబ్‌వే ద్వారా రాకపోకలును నిలిపివేశారు. శుక్రవారం ఉదయం వరకు ముంబయికి రెడ్ అలర్ట్ జారీ అయింది. పుణె, చింద్వాడ ప్రాంతాల్లో వరదనీరు చేరింది. వాతావరణ శాఖ ఇక్కడ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఖడక్‌వాస్ల డ్యామ్‌లో భారీ నీరు వచ్చి చేరుతోంది. దీంతో దిగువకు 35,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పుణె కలెక్టర్ సుహాస్ దివాసే వెల్లడించారు.

భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ముంబైలోని అంధేరి సబ్‌వేలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో కుండపోత వర్షాలతో ముంబైలోని లోతట్టు ప్రాంతాలకు పెద్ద ఎత్తున నీరు చేరింది. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా సేవలకు పెద్ద ఎత్తున అంతరాయం కలిగింది. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా సేవలకు అంతరాయం ఏర్పడి అనేక చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు పూణే, కొల్హాపూర్‌లోని పలు ప్రాంతాలు జలదిగ్బంధం ఏర్పడి జనజీవనం స్తంభించింది. పాఠశాలలు మూసివేయబడ్డాయి. ఏక్తానగర్ వంటి వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక శాఖ పడవలను ఉపయోగిస్తుంది. కొన్ని చోట్ల నడుము మట్టం వరకునీరు చేరుకుంది. ఈ క్రమంలో పలు చోట్ల రైళ్లను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రక టించారు.

ఇక పుణెలో భారీ వర్షాల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు గురువారం ఉదయం నీటమునిగిన హ్యాండ్ కార్ట్‌ను తరలించే ప్రయత్నంలో వీరు కరెంట్ షాక్‌కే బలయ్యారని పోలీసులు తెలిపారు. డెక్కన్ జింఖానా ప్రాంతంలోఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు. ఖడక్‌వాస్లా డ్యామ్ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా గురువారం డ్యాం పూర్తి స్థాయికి చేరుకుంది. కురుస్తున్న వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో మఠానది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఈ క్రమంలో పూణే జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలను 48 గంటల పాటు మూసేలని ఆదేశించారు. మునిగిపోయే ప్రమాదం ఉన్న వంతెనలపై ట్రాఫిక్‌ను నిషేధిస్తా మని ఆయన వెల్లడించారు.

# నీట్ యూజి రివైజ్డ్ ఫలితాలు విడుదల

## 5 మార్కులు కోల్పోయిన 4.2 లక్షల మంది




**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ యూజి 2024 పరీక్ష వివాదం వేళ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఫిజిక్స్ విభాగంలోని ఓ ప్రశ్నకు ఒకటే సమాధానం ఉంటుందని నిపుణుల తేల్చడంతో దాని ఆధారంగా ఫలితాలను సవరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పరీక్ష తుది ఫలితాలను ఎన్టీఏ గురువారం విడుదల చేసింది. ఇందులో 4.2 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. దీంతో టాప్ ర్యాంక్ సాధించిన వారి సంఖ్య కూడా 61 నుంచి 17కు తగ్గింది. సవరించిన ఫలితాలను విద్యార్థులు ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫిజిక్స్ విభాగంలోని అటామిక్ థియరీకి సంబంధించిన 29వ ప్రశ్నకు రెండు సమాధానాలు ఉన్నాయని, వాటిలో దేన్ని ఎంపిక చేసినా మార్కులిచ్చారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక అందించాలని ఐఐటి, ఢిల్లీని ఆదేశించింది. ఈ క్రమంలోనే సంబంధిత ప్రశ్నకు ఒక సమాధానమే ఉందని, రెండు లేవని ఆప్షన్ 4 ఒక్కటే సమాధానమని నిపుణుల కమిటీ కోర్టుకు విన్నవించింది. దాంతో ఆప్షన్ 4ను ఎంచుకున్న అభ్యర్థులకే మార్కులు ఇవ్వాలంటూ ధర్మాసనం పరీక్ష నిర్వాహకులను ఆదేశించింది. ఫలితంగా మరోసారి రివైజ్డ్ ర్యాంకులను విడుదల చేయడం అనివార్యంగా మారింది. తాజాగా ఎన్టీఏ తుది ఫలితాలను వెల్లడించగా సుమారు 4.2 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులు కోల్పోయారు. దీంతో మెరిట్ లిస్ట్ మారింది. అంతేకాదు 720కి 720 స్కోరుసాధించిన 61 మందిలో ఈ ప్రశ్నకు మార్కులు పొందిన వారు 44 మంది ఉన్నారు. వారి స్కోరు కూడా మారడంతో టాప్ ర్యాంకర్ల జాబితా 17కు తగ్గింది.

**నీట్ పేపర్ లీక్ కేసు.. చెరువులోంచి 16 ఫోన్లు స్వాధీనం:** నీట్ యుజి 2024 పరీక్ష పేపర్ లీక్ దర్యాప్తులో సిబిఐ దూకుడు పెంచింది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌కు చెందిన నిందితుడు అవినాష్ అలియాస్ బంటీకి సంబంధించిన 16 ఫోన్లను సిబిఐ అధికారులు చెరువులోంచి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిందితుడిని బీహార్‌లోని పాట్నా సిబిఐ కోర్టులో హాజరుపరచగా విచారణ నిమిత్తం జులై 30 వరకు న్యాయస్థానం కస్టడీకి అప్పగించింది. అంతకుముందు ప్రాథమిక విచారణ సందర్భంగా కేసు గురించి బంటీ కీలక విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. పేపర్ లీక్‌కు ఉపయోగించిన 16 ఫోన్లను నిందితుడు చెరువులో పడేయగా టవర్ సిగ్నల్స్ ద్వారా ట్రాక్ చేసి రికవరీ చేసినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్‌లీక్‌లో అరెస్టయిన శశి పాసవాన్‌తో నిందితుడికి సంబంధాలు ఉన్నట్లు సమాచారం.

# విమాన టికెట్ ధరల ఆకస్మిక పెంపుపై ఎంపిల ఫిర్యాదు

## స్పందించిన కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు



**న్యూఢిల్లీ, జులై 25:** దేశీయ విమానయాన సంస్థ 'ఎయిర్ విస్తారా' టికెట్ ధరలు ఆకస్మికంగా పెరుగుతున్నాయంటూ లోక్‌సభలో కొందరు ఎంపిలు ఫిర్యాదుచేశారు. స్పీకర్ ఓంబిర్లా కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర పౌరవిమానయానమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. లోక్‌సభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో డిఎంకె ఎంపి దయానిధి మారన్ ఈ సమస్యను లేవనెత్తారు. ఎయిర్ విస్తారాలో చెన్నై నుంచి ఢిల్లీకి తాను టికెట్ బుక్‌చేసుకునేందుకు ధర చూడగా తొలుత రూ. 25 వేలు చూపించిందని తెలిపారు. బుకింగ్ ప్రాసెస్ పూర్తయ్యాక పేమెంట్ చేసేటప్పుడు మాత్రం ఆ ధర రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతుందని అన్నారు.

దీనిపై వెంటనే ఓం బిర్లా స్పందిస్తూ.. ఇతర ఎంపిల నుంచి కూడా తనకు ఇలాంటి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని సభాపతి అభిప్రాయపడ్డారు. దీనికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు బదులిస్తూ.. ఈ అంశంపై దర్యాప్తు చేపడుతామని తెలిపారు. సామాన్య పౌరులకు కూడా విమాన ప్రయాణ అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తామన్నారు. 'వినియోగదారుడే దేవుడు. మాకు వారే ప్రథమ ప్రాధాన్యం. చౌక విమానయానం కోసం సాధ్యమైనంత మేర ప్రయత్నాలు చేస్తాం. అంతర్జాతీయ మార్గాల్లోనూ హాలిడే సీజన్లలో టికెట్ ధరలు అధికంగా ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా దర్యాప్తు జరుపుతాం. అయితే, ప్రస్తుత నిబంధనల ప్రకారం.. విమాన టికెట్ ధరలను ప్రభుత్వం నియంత్రించలేదు. రద్దీ, సెలవులు, విమాన ఇంధన ధర, పోటీ వంటి అంశాలపై ఈ ధరలు ఆధారపడి ఉంటాయి' అని కేంద్రమంత్రి వివరించారు.



## లోక్‌సభలో కంగన తొలి ప్రసంగం!

**న్యూఢిల్లీ, జులై 25:** బాలీవుడ్ నటి కంగన రనౌత్ పార్లమెంటులో తొలిసారి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ పార్లమెంటులో తొలి ప్రసాంగాన్ని ప్రసంగించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె .. తమ రాష్ట్రంలో గిరిజన సంగీతం, జానపద కళలు అంతరించి పోతున్నాయన్నారు. సభలో మాట్లాడిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. హిందీలో ప్రసంగించినకంగన.. మండి ప్రజల తరఫున మాట్లాందుకు అవకాశం ఇచ్చిన స్పీకర్‌కు తొలుత కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం మాట్లాడుతూ, 'మండిలో వివిధ కళా రూపాలు అంతరించిపోయే దశలో ఉన్నాయి. హిమాచల్‌లో కత్ -కుని అనే హస్తకళ ఉంది. గొర్రె చర్మాన్ని జాకెట్లు, టోపీలు, శాలువాలు, స్వెటర్లు వంటి పలు రకాల దుస్తులు తయారీకి వినియోగిస్తారు.

వీటికి విదేశాల్లో ఎంతో విలువ ఉన్నా... ఇక్కడ మాత్రం అంతరించి పోతు న్నాయి. అందువల్ల వీటికి ప్రోత్సాహమిచ్చేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాల్సిన అవసరం ఉంది. హిమాచల్ జానపదం, కళారూపాలు కూడా అంతరించి పోతున్నాయి' అని ప్రసంగంలో పేర్కొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీకి కొత్త కార్యాలయం!



**న్యూఢిల్లీ, జులై 25:** ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో న్యూఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీకి కొత్త కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం కేటాయించిది. స్థానిక లుటియన్స్ ప్రాంతంలోని పండిట్ రవి శంకర్ శుక్లా లేన్‌లో బంగ్లా నెం.1ను ఆప్‌కు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఆప్ వర్గాలు గురువారం వెల్లడించాయి. అయితే ఆప్ జాతీయపార్టీ అని ఆ పార్టీకి నూతన కార్యాలయం కేటాయించేలా కేంద్రాన్ని ఆదేశించాలని ఆపార్టీ నేతలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టు ఇటీవల స్పందించింది. ఆ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయపార్టీ అని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ పార్టీకి కొత్త కార్యాలయం కేటాయంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. అయితే జులై 25వ తేదీలోగా ఆప్‌కి కొత్త కార్యాలయం ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి గడువు విధించింది. దీంతో ఆప్‌కు కేంద్రం కొత్త కార్యాలయాన్ని కేటాయించింది. ఆమ్ ఆద్మీపార్టీకి ఇప్పటి వరకు రౌస్ అవెన్యూలో కార్యాలయం ఉందన్న విషయం అందరికీ తెలిసిందే.

# పాక్ మాజీ ప్రధానికి మరోషాక్

## సైన్యం కస్టడీకి ఇమ్రాన్‌ఖాన్!



**ఇస్లామాబాద్, జులై 25 :** వివిధ కేసుల్లో అరెస్టయి జైల్లో ఉన్న పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను మిలటరీ కస్టడీకి అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. పాకిస్థాన్‌లో గతేడాది మే 9న జరిగిన అల్లరు సంబంధించిన ఇమ్రాన్‌ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీని వచ్చే సోమవారం మిలిటరీ జైలుకు తరలించే అవకాశాలున్నాయట. ఓ కేసువిచారణ నిమిత్తం గురువారం జైలు నుంచి కోర్టుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. 'మమ్మల్ని మిలిటరీ జైలుకు పంపించేందుకు వారుకుట్రలు చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ మా పార్టీకి చెందిన కార్యకర్తలను నిర్బంది చిత్ర హింసలకు గురుచేస్తున్నాయి. నాపైనా అలాంటి చర్యలకు పాల్పడాలని చూస్తున్నారు. అని ఆరోపించారు. తన సైన్యం కస్టడీకి అప్పగించకుండా అడ్డుకోవాలని కోరుతూ లాహోర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

మే 9నాటి అల్లర్లకు సంబంధించిన వ్యవహారంలో సిసిటివి ఫుటేజ్‌లు మిస్ అయ్యాయని, వాటిని దొంగిలించిన వారే అసలు నేరస్తులని అన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను పౌర న్యాయస్థానాల పరిధిలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనకు దిగారు. మే 9న వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు. భవనాలను ధ్వంసం చేశారు. రావల్పిండిలోని ఆర్మీ బేస్ క్యాంప్, జనరల్ హెడ్‌క్వార్టర్స్ పైనా దాడి చేశారు. ఈ హింసాత్మక ఘటన నేపథ్యంలో ఇమ్రాన్ సహా 100 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే కాక, మాజీ ప్రధాని పై దాదాపు 200 కిపైగా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం రావల్పిండిలోని జైలులో ఉన్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో దర్బార్ హాల్, అశోక్ హాల్‌కు కొత్త పేర్లు!

**న్యూఢిల్లీ, జులై 25 :** రాష్ట్రపతి భవన్‌లో దర్బార్ హాల్, అశోక్‌హాల్‌ను ఇకనుంచి కొత్త పేర్లతో పిలువనున్నారు. రాష్ట్రపతి భవన్‌ఓలని వివిధ కార్యక్రమాలకు వేదిగా ఉంటున్న దర్బార్ హాల్, అశోక్ హాల్‌ను ఇకనుంచి గణతంత్ర మండపం, అశోక్ మండపంగా పిలువనున్నారు. ఈ మేరకు ప్రెసిడెంట్ సెక్రటేరియట్ వెల్లడించింది. 'జాతీయ అవార్డుల కార్యక్రమం వంటి ప్రధాన వేడుకలను ఈ దర్బార్ హాల్‌లో నిర్వహిస్తుంటాం. ఆంగ్లేయులు, భారత పాలకులు సమావేశాలు నిర్వహించిన ప్రాంతాన్ని దర్బార్ అనేవారు. భారత్ గణతంత్ర రాజ్యంగా మారిన తర్వాత ఆ పదం ప్రాముఖ్యత కోల్పోయింది గణతంత్ర భావన భారత సమాజంలో లోతుగా పాతుకుపోయింది. అందుకే ఈ హాల్‌కు గణతంత్ర మండపం సరైంద్ని అని పేర్కొంది.

'అశోక్ హాల్ ఒక బాల్ రూమ్. అశోక్ అంటే అన్ని బాధల నుంచి విముక్తుడైన వ్యక్తి అని అర్థం' అని వెల్లడించింది. అలాగే భారత చరిత్రలో అశోక చక్రవర్తి, సమాజంలో అశోక చెట్టుకున్న ప్రాముఖ్యత దృష్ట్యా దానికి అశోక్ మండపం అని మార్చినట్లు వివరించింది. ఈ పేర్ల మార్పులపై విపక్షాలు విమర్శలు చేశాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ మాట్లాడుతూ ..'దర్బార్ అనే కాన్సెప్ట్ లేదు. కానీ షెహన్‌షా కాన్సెప్ట్ ఉండటం ఆసక్తికరంగా ఉంద్ని అని వ్యంగంగా స్పందించారు.



## రూ.34 వేల విలువ గల అక్రమ కలప పట్టివేత

కొయ్యూరు, జూలై25, ప్రభాతవార్త

ముందస్తు సమాచారంమేరకు అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహించి రూ.34వేలు విలువగల అక్రమకలప పట్టుకున్న సంఘటన వివరాలిలా ఉన్నాయి. పెదవలస అటవీరేంజ్ అధికారిణి శివరంజని నేతృత్వంలో కొయ్యూరు ఫారెస్టు సెక్షన్ అధికారి నూకరాజు, ఎఫ్‌బిఒలు రమణ, భూషణం, నాగేశ్వ రావు, గోపి మండలంలో ఆడాకుల, బాలారం పరిసరగ్రామాల్లో దాడులు నిర్వహించి తరలించడానికి సిద్ధంగా ఉంచిన 10 నల్లమద్ది దుంగలను స్వాధీనం చేసుకున్నారు. రేంజర్ శివరంజని మాట్లాడుతూ అక్రమంగా కలప తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## 11 రోజులుగా వరద నీటిలోనే యన్.హెచ్.326

**కొట్టుకొని పోయిన రహదారితో నిర్మాణ సంస్థకు భారీ నష్టం -నిలిచిపోయిన పనులతో అవస్థలు- రహదారి పునరుద్ధరణకు చర్యలు -మళ్ళీ పెరుగుతున్న గోదావరి-శబరి నదుల్లో వరద**

చింతూరు, జూలై 25, ప్రభాతవార్త



ఎపి నుంచి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి ఎన్.హెచ్.326 గత 11 రోజులుగా ఇంకా వరదనీటిలోనే మునిగి ఉంది. శబరి నదికి భారీగా వరద రావటంతో పాటు కుంభవృష్టి కురుస్తుంది. ఒక్కరోజే 200యంయం వర్షపాతం నమోదు కావటంతో చింతూరు మండలం కుయుగూరు-కల్లేరు గ్రామాల మధ్య జాతీయ రహదారి కొట్టుకోని పోయింది. వరద కాస్త తగ్గుముఖం పట్టిన తరువాత నిర్మాణ సంస్థ యస్‌బియస్ ఇన్‌ఫ్రా ఆగమేఘాల మీద రహదారి కొటుకోనిపోయిన ప్రాంతాన్ని పూడ్చివేసి రవాణా పునర్దురణకు చర్యలు చేపట్టింది. అయినా భద్రాచలం వద్ద గోదావరి నది తగ్గినట్టె తగ్గి మళ్ళీ గురువారం ఉదయం నుండి పెరుగుతుండటంతో శబరి నదిలో నీరు సైతం ఎగపోటు వేస్తుంది. జూలై 16 నుంచి నేటి వరకు రహదారి వరదనీటిలో ఉంది. దాంతో నిర్మాణ సంస్థ పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోవటంతో ఇంకా వరద పెరిగితె నిర్మాణ సంస్థ సామాగ్రి సైతం వరదల్లో కొట్టుకోని పోయే పరిస్థితి. ఇప్పటికే ఎగువ భాగంలో ఉన్న ప్రాజెక్టులన్ని నిండిపోవటంతో ఆగష్టు నెలలో సైతం ముంపు మండలాలకు వరద ప్రమాదం పొంచి ఉంది. వర్షాలు వరదల కారణంగా పనులు నిలిచి పోవటంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దాంతో సంబంధిత అధికారులు సైతం పునరాలోచనలు చేసి నష్ట నివారణ చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.

## 2,206 బాల్యవివాహాలను నిలుపుదల చేశాం : ఆర్‌జెడి చిన్మయిదేవి

రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త



విశాఖజోన్‌లో గల 6 జిల్లాల్లో 2,206 బాల్యవివాహాలను మూడు శాఖల సమన్వయంతో నిలుపుదల చేసామని రీజినల్ జాయింట్ డైరక్టర్ చిన్మయిదేవి అన్నారు. గురువారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్ఠ కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ ఆరు జిల్లాలో 68 ఐసిడియస్ ప్రాజెక్టుల పరిధిలో 13,829 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. గర్భవతులు 60,919 మంది, బాలింతలు 57,376 మంది, ఏడు నెలలు నుండి 3సం.లోపు 3,19,315 మంది,3సం.లు నుండి 6సం.లోపు వారు 2,82,581 మందికి పౌష్ఠి కాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. సిడిపిఓ ఎల్ దేవమణి, సూపర్‌వైజర్లు అరుణలత, అమ్మిరాజు, నాగజయ లక్ష్మి, అమ్మాజీ, యుడిసి సత్యకుమారి, డిఇఒ చక్రవేణి, చింతపల్లి సిడిపిఓ రమణమ్మ, కొయ్యూరు యుడిసి ప్రవీణ్‌కుమార్, అంగన్‌వాడీ వర్కర్లు రత్నకుమారి, గౌరీపార్వతి, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా అవగాహన ప్రచారం నిర్వహించిన హొండా మోటార్స్

ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

ప్రతి వ్యక్తి భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అని హొండా మోటర్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా(హెచ్‌ఎంఎస్‌ఐ) విశ్వసిస్తుంది. రోడ్డు భద్రతపై అవగాహన లక్షలాది మంది పౌరులకు చేరేలా చేసేందుకు, దేశంలోని వివిధ ప్రాంతాలలో తరచూ రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను సంస్థ నిర్వహిస్తోంది. ఆ తరహా మరో ప్రభావ వంతమైన అవగాహన ప్రచారంను విశాఖ నగరంలో నిర్వహించటం ద్వారా రహదారి భద్రత పట్ల తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది. కేంద్రీయ విద్యాలయ, సంస్కృతి గ్లోబల్ స్కూల్ మైదానంలో నిర్వహించబడిన ఈ ప్రచారం 2200 మంది పాఠశాల విద్యార్థులు, సిబ్బందిని నిమగ్నం చేస్తూ హెచ్‌ఎంఎస్‌ఐకి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. రహదారి భద్రత ప్రచారంలో సేఫ్టీ రైడింగ్ థియరీ సెషన్, డేంజర్ ప్రిడిక్షన్ ట్రైనింగ్, రోడ్ సేఫ్టీ క్విజ్, హెల్మెట్ అవేర్‌నెస్, రైడింగ్ ట్రైనర్ సెషన్ వంటి ఇంటరాక్టివ్ యాక్టివిటీలు ఉన్నాయి. ఇవి క్యాంపెయిన్ అంతటా పాల్గొన్న వారిని నిమగ్నమై ఉండేలా చేశాయి. పిల్లలే ఈ సమాజానికి భవిష్యత్తు అని హెచ్‌ఎంఎస్‌ఐ బలంగా విశ్వసిస్తోంది, రోడ్డు భద్రతపై ప్రాథమిక దశలోనే వారికి అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు లేకుండా చేయడంలో దోహదనడుతుంది.



## ఏపిలో తొలిసారిగా అరుదైన సున్నితమైన ఆర్థోపెడిక్ సర్జరీ

ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

ఆరిలోవ అపోలో హాస్పటల్స్‌లో ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ అరుదైన, సున్నితమైన భుజం ఆర్థోస్కోపీ శస్త్ర చికిత్స (రీజెనెటెన్ ఇంప్లాంట్‌తో రోటేటర్ కఫ్ రిపేర్)నిర్వహించారు. 30 ఏళ్ల మగ రోగి భుజంలో నొప్పి, బలహీనతతో 6 నెలల నుండి సంప్రదాయవాద చికిత్సకు స్పందించలేదు. అతని ఎంఆర్‌ఐ స్కాన్ రొటేటర్ కఫ్ చీలికను నిర్ధారించింది. డా.ఖాన్ రొటేటర్ కఫ్ రిపేర్ చేసి, ఆ తర్వాత బయో ఇండక్టివ్ రీజెనెటెన్ ఇంప్లాంట్‌ని చొప్పించారు. ఈ ఇంప్లాంట్ ఆవు అకిలెస్ స్నాయువు నుండి తీసుకోబడింది. ఈ ఇంప్లాంట్ మరమ్మత్తు బలాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది, స్టాండర్డ్ రిపేర్‌తో పోలిస్తే నొప్పి తగ్గడానికి, సాధారణ కార్యకలాపాలకు వేగంగా తిరిగి రావడానికి కూడా దారితీస్తుంది. ఈ రీజెనెటెన్ ఇంప్లాంట్ భవిష్యత్తులో రోటేటర్ కఫ్ చీలిక చికిత్సలో విప్లవాత్మక మార్పులు చేస్తుంది. రోగి బాగా కోలుకొని 24గంటల్లో డిశ్చార్జ్ అయ్యాడు. ఆంధ్ర రాష్ట్రంలో ఈ బయో ఇండక్టివ్ రీజెనెటెన్ ఇంప్లాంట్‌ని ఉపయోగించడం ఇదే తొలిసారి. రోగి, అతని కుటుంబం డా.ఖాన్‌తో పాటు అపోలో యాజమాన్యనికి కృతజ్ఞతలు తెలిపారు.

## హోండా పవర్ ప్రొడక్ట్ షోరూం ప్రారంభం

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



ప్రపంచ స్థాయిలో పవర్ ప్రొడక్ట్స్‌లో పేరొందిన హోండా సంస్థ అథరైజ్డ్ షోరూమ్ ఆటో ఎంటర్ప్రైజెస్‌ను విశాఖ డాబాగార్డెన్స్ జ్యోతి థియేటర్ వెనుకరోడ్డులో ప్రారంభించింది. హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ సీఎండీ ప్రెసిడెంట్ అండ్ సీఈఓ షిజికే ఇవామా, ఆపరేటింగ్ హెడ్ సేల్స్ అండ్ సర్వీస్ మార్కెటింగ్ తకుమా వడలు విశాఖలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు జనరల్ మేనేజర్ ఎన్ తిరుమలకుమార్, రీజినల్ మేనేజర్ ఆర్.శ్రీనివాసన్, ఏరియా మేనేజర్ పి.శరత్‌మోహన్ డీలర్ జీత్కుర్ జెగ్గన పాల్గొన్నారు.



## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ రోహిణిరామన్

ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్‌కుమార్‌ను తూర్పు నియోజకవర్గం పరిధిలో గల 12వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ గురువారం జీవీఎంసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. వార్డులో ఉన్న సమస్యలను తెలియ జేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ : జిల్లా ఎస్పీ దీపిక

అనకాపల్లి, జూలై 25, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఎం దీపిక అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మమేకమై ఫిర్యాదు దారుల పట్ల జవాబుదారీతనం మహిళలను వారి సమస్యలను సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. మహిళలు బాల బాలికలపై జరిగే నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎటువంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు దొంగతనాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక, డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తీవ్రమైన కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎన్ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయాలని రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎమ్ అప్పలరాజు, అనకాపల్లి, రూరల్ ఇనస్పెక్టర్ ధనుంజయ రావు, ఎస్సై తేజేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లను కూటమిలో చేర్చుకోవద్దు : 42వ వార్డు టీడీపీ నాయకులు

విశాఖపట్నం,జూలై 25, ప్రభాతవార్త



జీవీఎంసీ 42వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, ఆమెభర్త శ్రీనివాస రావు తోపాటు కుటుంబసభ్యులను కూటమిలో చేర్చుకోవద్దని ఆవార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీకి వినతి పత్రం అందజేశారు. వైసీపీ పాలనలో చంద్రబాబు విశాఖ విమానాశ్రయానికి వచ్చినప్పుడు ఘెరావ్ చేసిన వారిలో వీరి కీలక పాత్ర పోషించిందన్నారు. అంతేకాక వార్డులో టీడీపీ శ్రేణులకు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. జీవీఎంసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఆర్థికంగా వచ్చినా వైసీపీ నేతల ప్రోద్బలంతో వైసీపీ అభ్యర్థి గెలిపించుకున్న ప్రతిభలోకి చేరాలని పేర్కొన్నారు. అందువల్ల ఆళ్ల కుటుంబాన్ని కూటమిలో చేర్చుకోవద్దని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జగదీష్, మీడియా కోఆర్డినేటర్ కె.గోపాల్‌రెడ్డి, 42వ వార్డు ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ, జనపాల కృష్ణ ఉన్నారు.

## ఎస్‌ఏఆర్‌బి వైజాగ్‌ను సందర్శించిన సామ్రో

### హైదరాబాద్ జనరల్ మేనేజర్ విద్యారామన్ ఝా

విశాఖపట్నం జూలై 25, ప్రభాతవార్త

విశాఖలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సార్క్ (బ్రాంచి (స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్) ను హైదరాబాద్ సామ్రో(స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజర్ రీజినల్ ఆఫీసు) జనరల్ మేనేజర్ విద్యారామన్ ఝా ఈ రోజు సందర్శించారు. ఈసందర్భంగా విద్యారామన్ ఝామాట్లాడుతూ 2024-25ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ 1కు రికవరీలో అత్యధిక రికవరీలు సాధించిన సార్క్ విశాఖ బ్రాంచి ఎజిఎమ్ విజయలక్ష్మీని సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులోను కూడా అత్యధిక రికవరీలు సాధించాలని బ్రాంచ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈసదర్భంగా భాగంగా బ్రాంచ్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలని తమ ఉద్యోగులకు కూడా తెలియజేశారు ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ వెంట సార్క్ విశాఖపట్నంఎజియం ఎమ్ విజయలక్ష్మి చీఫ్ మేనేజర్ బి వరప్రసాద్, ఇ లాలు వై శ్రీకాంత్, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

ఎండాడ రోడ్డులో ఆటో నుండి జారిపడి తీవ్రగాయాలు పాలైన గుర్తు తెలియని వ్యక్తి గత కొన్ని రోజులుగా కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఆరిలోవ పోలీ సులు తెలియజేశారు. కాగా మృతుడికి సంబంధించిన వివరాలు తెలియపోవడంతో ఆరిలోవ పోలీ సులు విచారణ జరుపుతున్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు సంప్రదించాలని సీఐ గోవిందరావు కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధురవాడ, జూలై 25, ప్రభాతవార్త

మధురవాడ సబ్ స్టేషన్ 11కేవీ శివశక్తినగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుని శివశక్తి నగర్, సద్గురు సాయినాధ్ కాలనీ గణేష్ నగర్, శ్రీలక్ష్మినగర్, అయ్యప్పనగర్ వికలాంగుల కాలనీ కార్పెంటర్ కాలనీ, టైలర్స్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, మారికవలస సబ్‌స్టేషన్ నందు మారికవలస, జన్‌రంకోలానీ శారదా నగర్ కాలనీ పిపి2 కాలనీ శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు. కావున ఈ అసౌకర్యానికి సహకరించాలని విశాఖ ఆపరేషన్ జోన్ 3, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు వెల్లడించారు.

## మ్యూజిక్‌సిట్టింగ్స్‌లో విక్రమ్ కే.దాస్.. ఉపేంద్ర 8వ సినిమా

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు ఎస్‌ఎస్‌ఎల్ క్రియేషన్స్ పతాకంపై తలపెట్టిన 8వ చిత్రం విక్రమే కే.దాస్ మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే రీతిలో కథ, కథనంతో ఈసినిమా రూపొందిస్తున్నారు. సంగీత దర్శకుడు పృధ్వి వీనుల విందుగా సంగీతం అందిస్తున్నారు. అని చిత్ర యూనిట్ నమ్మకంగా చెబుతోంది. నిర్మాత కంచర్ల అత్యుతరావు దర్శకుడు బాలు పొలిచెర్ల శ్రద్ధతో మ్యూజిక్ సిట్టింగ్స్‌లో పాల్గొనడం జరిగింది. రెండవ సినిమా గాకంచర్ల వచ్చే నెలలోనే విడుదల కానుంది.8వ చిత్రంగా విక్రమ్ కే.దాస్ సినిమాతో హీరో కంచర్ల ఉపేంద్ర మాస్ ఇమేజ్ సంపా దించడం ఖాయం అంటున్నారు. ఈబ్యానర్ మీద ఒకేసారి ఎనిమిది సినిమాల నిర్మాణం జరగడం ఒక రికార్డుగా చెప్పుకుంటున్నారు.

## తగ్గుతూ.. పెరుగుతూ.. గోదావరి వరద ఉధృతి

కూనవరం, జూలై 25, ప్రభాతవార్త



గోదావరి వరద తగ్గుతూ.. పెరుగుతూ కొనసాగుతోంది. కూనవరం వద్ద గోదావరి నీటిమట్టం 4 అడుగుల మేర తగ్గి మళ్ళీ పుంజుకుంటూ పెరుగుతూ వస్తుంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలం వద్ద సుమారు 7 అడుగుల మేర తగ్గి మళ్లీ రెండవ ప్రమాద హెచ్చరికను దాటి 49 అడుగులతో ప్రవహిస్తోంది. అయితే మరో 2అడుగులు పెరిగి 51 అడుగుల వరకు చేరుకోవచ్చునని అధికారులు భావిస్తున్నారు. తగ్గుతూ పెరుగుతున్న ఈ గోదావరి వరదతో విలీన మండలాల ప్రజలు భీతిల్లుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. వరద బాధితులు ఇంకా పునరావాస కేంద్రంలోనే తలదాచుకుంటున్నారు.

## 27న ఏఏఎఫ్ 17వ రాష్ట్రస్థాయి ఎస్సీఎస్టీ వర్క్‌షాప్

జగదాంబ, జూలై 25, ప్రభాతవార్త



డా.అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ (ఎఎఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చాణక్య, చాంద్రుగుప్త థియేటర్స్ దగ్గర, కాకినాడ డి కన్వెన్షన్ హాల్లో 17వ రాష్ట్రస్థాయి ఎస్సీ ఎస్టీ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్టు ఎఎఫ్ రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. గురువారం బీఏకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఛలో కాకినాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు వి.చిన్నారావు, కన్వీనర్ డా.బోసుబాబు, బంటుకృష్ణారావు, కె.నాగకుమారి, పద్మా భాయ్, బి.చలపతిరావు, కె.దేముడు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సిటీ ఆపరేషన్స్ సెంటర్ సిబ్బంది ప్రజలతో గౌరవంగా మాట్లాడాలి

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా అన్నీ సర్వీసులు పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేటట్లు పర్యవేక్షించాలని జీవీఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్ అన్నారు. మహా విశాఖ నగరపాల సంస్థ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్ సెంటర్ ను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా ఏ ఏ సేవలు నిర్వహిస్తున్నారని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్‌కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా నగరంలో 500సీసీకెమెరాలు 83జంక్షన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 84పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్, 50స్మార్ట్ పోల్స్ 85అత్యవసర కాల్ బాక్సులు 10వీఎమ్‌డి బోర్డుల ద్వారా సేవలు కల్పిస్తూ జరుగుతుందని సిటీ ఆపరేషన్ సెంటర్ ఎల్ టి ఫ్లూయింటిగ్రిడ్ నిర్వహణ లో కార్యకలాపాలను 24గంటలు పర్యవేక్షించడం జరుగుచున్నదని పర్యవేక్షక ఇంజనీర్ కమిషనర్‌కు వివరించారు. అనంతరం కమిషనర్ సిటీ ఆపరేషన్స్ సెంటర్ ఉద్యోగుల వివరాలు వారి విధులతో పాటు ప్రతిరోజు ప్రజలనుంచి ఎన్నిఫిరా ్యదులు వస్తున్నాయి వాటి పరిష్కరణపై ప్రజల అభిప్రాయాలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందిస్తున్న సమాచార వివరాలు పలు జంక్షన్‌లలో సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీయగా...వాటిని వివరిస్తూ నగరంలో వీధి దీపాల నిర్వహణ, కంపాక్టర్, క్లాప్ వాహనాలుకు జివిఎస్ టోల్ ఫ్రీ నంబర్ వాట్సాప్ నంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరణపై నిత్య పరిశీలన మొదలైనవి సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఫ్లుయింటిగ్రిడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, ఆపరేషన్స్ మేనేజర్ సమీరా వివరించగా వాటిని సిఓసి స్క్రీన్ పైకమిషనర్ తిలకించారు. ప్రజలతో సిటీ ఆపరేషన్స్ సెంటర్ సిబ్బంది గౌరవప్రదంగా మాట్లాడాలని వారిసమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని టోల్ ఫ్రీ నెంబర్ వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదలను అధికారులకు చేరవేసి వాటినివెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సీఓసి సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. తదుపరి సందర్శనలో అన్ని సర్వీస్ లను మరొకసారి సమీక్షిస్తానని కమిషనర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జివిఎంసీ కార్యనిర్వాహఖ ఇంజనీరు సుబ్బారావు స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డు బ్యాచ్‌కు షాక్..

అనకాపల్లి, జూలై 25, ప్రభాతవార్త

జిల్లాలో అతిపెద్ద భూ కుంభకోణం గా ప్రచారంలోకి వచ్చిన కశింకోట మండలం విస్సన్నపేట భూములపై ఎట్టకేలకు అధికారులు స్పందించారుర కొడిగుడ్డు బ్యాచ్ అక్రమ ఈ భూ దందాపై యాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ గత ఏడాది ఫిర్యాదు చేశారు. ఎన్నికల ముందు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ స్వయంగా ఈ భూములను పరిశీలించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు తాజాగా విశాఖ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు చేయడంతో కదలిక వచ్చింది. ఈ ఫిర్యాదుకు వీఎంఆర్డీఏ అధికారులు స్పందించి వింటేజ్ మౌంట్ వ్యాలీ రిసార్ట్ యాజమాన్యం కు నోటీసులు జారీ చేశారు. తక్షణమే లే అవుట్స్‌లో జరుగుతున్న పనులు నిలిపివేయాలని క్రయ విక్రయాలు జరుపకూడదని సదరు నోటీసుకు వారం రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశించారు. విస్సన్నపేట సర్వేనెంబర్ 2108, 195/2 624లలో సుమారు 620ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేని లే అవుట్ లు వేసారు. లే అవుట్‌లో ప్రభుత్వ భూములైన గెడ్డలు వాగులు ఆక్రమించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈఆరోపణ లు కారణం గా ఈ లేఅవుట్‌లో ప్లాట్లు కొనుగోలుకు ఎవరూ ముందుకు రాలేదు ఈ లేఅవుట్ అమ్మకాల కోసం అద్భుతమైన బ్రోచర్‌ను ముద్రించారు. ఈ బ్రోచర్ మాయాజాలం, కారు చౌవుకగా వస్తుండడంతో హైదరాబాద్‌లో ఒక బకరా దీనిని కొనుగోలు చేసినట్లు సమాచారం అందుకే తన పేరిట భూములు ఉన్నట్లు నిరూపిస్తే వారికి రాసిచ్చేస్తానంటూ కొడిగుడ్డు బ్యాచ్ బహిరంగంగా సవాల్ విసిరారనే ప్రచారం సాగుతోంది. ప్రభుత్వ భూములు అక్రమించారని ఎటువంటి అనుమతులు లేవని జిల్లా యంత్రాగ్గంఆనికి ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం విశేషం నిబంధనలు ఉల్లఘించిన భారీ లేఅవుట్ వేసారని వీఎంఆర్డీఏ అధికారులకు తెలిసినా వారు కూడా స్పందించలేదు. ప్రభుత్వం మారడంతో ఈఎంఆర్డిఏ అధికారులలో మార్పు వచ్చి నోటీసులు ఇవ్వడం చూసి గ్రామసు_్తలు నవ్వుకుంటున్నారు. కాగా వైసీపీ నాయకులు ఇప్పటికే తమ పేరిత ఉన్న భూములను వేరొకరికి విక్రమించిన నేపథ్యంలో ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కూటమి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆరిలోవ, జూలై 5, ప్రభాతవార్త

ఆరిలోవ సబ్‌స్టేషన్ 33బై11 కె.వి. ఫైనాపిల్ ఎస్ఎస్‌లో దుర్గానగర్ ఫీడర్ మరమ్మత్తులు కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాండురంగపురం, నెహ్రూనగర్, దుర్గా బజార్, లక్ష్మినగర్, ఎర్నిదుర్గానగర్, పోలీస్ స్టేషన్ ఏరియా, శివాజీ నగర్, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-3 ఎ.ఇ.ఆపరేషన్స్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## జగన్‌కి ప్రజాసమస్యలు పట్టావా..? : టీడీపీ నేత బైరెడ్డి పోతనరెడ్డి

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలపై ఏమాత్రం అభిమానం లేదని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ ఉపాధ్యక్షులు ఆపార్టీ జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతనరెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించే ఉద్దేశ్యం జగన్ అండ్ కో కి అనుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లతో గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు శాషనసభకు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పట్ల చిత్తశుద్ది ఉంటే శాసనసభ సమావేశాల్లో పాల్గొని ప్రజా సమస్యలను ప్రస్తావించాలని వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. గౌరవప్రదమైన సభలో పాల్గొని ప్రభుత్వానికివ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అంశాలపై వైసీపీ ఎమ్మెల్యేలు సూచనలు ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు తమకు తక్కువసీట్లు ఇచ్చారనే అక్కస్సుతో జగన్ శాసనసభ సమావేశాలకు దుమ్మా కొడుతున్నారని భావించాల్సి వస్తుందని తెలిపారు. శాసనసభ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లేనని పోతన రెడ్డి వ్యాఖ్యానించారు ఇంకా జగన్‌కి అధికారం పై వ్యామోహం పోలేదని అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరు కాకుండా ప్రతిపక్ష హోదా కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించడాన్ని ఎద్దేవా చేశారు. దీన్నిబట్టి జగన్ కు రాష్ట్రం ప్రజల కంటే అధికార దర్పమే కావాలని మరోసారి తేటతెల్లమందని అన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం అరాచకాలే తప్పా అబివృద్ధి ని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని నియంత పాలన సాగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన జగన్ ఢీల్లిలో ఆందోళన నిర్వహించడాన్ని తప్పుపట్టారు ఎన్డీఏ కూటమి సర్కార్ రాష్ట్రాన్ని అబివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజాసంక్షేమానికి చిత్తశుద్దితో కృషి చేస్తుందని పోతన రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థులు విద్యార్థి దశ నుంచి నాయకత్వలక్షణాలు అలవరుచుకోవాలి

**హౌస్ కెప్టెన్ల ప్రయాణ స్వీకార కార్యక్రమానికి హాజరు -ఎన్‌సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్‌కుమార్**

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

విద్యార్థులు విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని 13వ ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్‌కుమార్ పేర్కొన్నారు. విద్యాసంస్థల నందు స్కూలు కెప్టెన్ హౌస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చదవుకునే వయస్సులో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. పదేళ్లపాటు కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. మంచి పౌరులుగా మారేందుకు నాయకత్వ లక్షణాలపై పట్టు సాధించాలని తెలిపారు. విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరి భవిష్యత్తుకు వారే మార్గదర్శకులని అన్నారు. నాయకత్వం వహించడమంటే బాధ్యత తీసుకోవడమే అన్నారు. విద్యార్థి దశలో బాద్యతాయుతంగా ప్రవర్తిస్తే భవిషత్తులో ఎవరికి జవాబుదారిగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. వారి భవిష్యత్తుకు వారే మార్గదర్శకులుగా నిలుస్తారన్నారు. దేశానికి కావాలసిన నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ద్వారా ముఖ్య అతిధి గౌరవ వందనాన్ని స్వీకరించి నాయకులుగా ఎంపికైన విద్యార్థులతో నాయకత్వ లక్షణాలను సక్రమంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫేక్ ప్రచారాలు మానకపోతే ఆల్ ఫేక్ జగన్ చరిత్రలో మిగిలిపోతారు

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

జూలై 1వ తేదీన పెన్షన్లు ఇవ్వలేమని ఫేక్ ప్రచారం చేశారు. వాలంటీర్ పాత్ర లేకుండీఆ సచివాలయం సిబ్బందితో ఒకేరోజు పెన్షన్లు అందించాం అని 2వేల పెన్షన్ 3వేలకు పెంచుతామని చెప్పి ఐదేళ్లకు గానీ 3వేలు చెయ్యని మీ చిత్తశుద్ధి ఎక్కడ...? అని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ వేదిక గా స్పందించారు.చెప్పింది చెప్పినట్టుగా 4వేల పెన్షన్‌కు ఏప్రిల్ మే, జూన్ నెలల ఎరియర్‌స 3వేలు కలిపి జూలై 1వ తేదీన 7వేల పెన్షన్ ఇచ్చిన చంద్రబాబునాయుడు నిబద్ధత ఎక్కడ...?క్లిష్ట సమస్యలకు సైతం పరిష్కారం చూపగల ట్రిబుల్ షూటర్ మా నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. హూద్ హూద్‌లో విశాఖ ప్రజలకు పెద్దన్నలా అండగా నిలబడినా రాజధాని లేని విభజిత రాష్ట్రానికి ఏ కష్టం తెలీకుండా ముం దుకు నడిపించినా అయనకే సాధ్యం అని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజల కోసం పుట్టిన పార్టీ మాది ఐదేళ్ళు జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా ఆఖరి 3నెలల్లో 6వేల పోస్టులలో ఫేక్ మోగ డీఎస్సీతో నిరుద్యోగులను మోసం చేసి మీరు చరిత్ర హీనులవ్వగా అధికార పగ్గాలు తీసుకున్న తక్షణమే 16,347పోస్టులలో మోగా డీఎస్సీ ప్రకటించి మానాయకుడు చరిత్ర సృష్టించారు. ప్రైవేటు ఆస్తులను దోచుకోవ దానికి మీరు తీసుకువచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ బ్రిటీష్ పాలన తలపిస్తే దాన్ని రద్దు చేసి ప్రజల పక్షాన నిలబడిన ప్రజా నాయకుడు చంద్రబాబునాయుడు. అమరావతికి 15వేల కోట్లు పోలవరానికి 10వేల కోట్లు ..ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర బడ్జెట్ లో ఏపీ రాష్ట్రానికి 60వేల కోట్లకు పైగా వచ్చాయి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని స్పష్టమైన ప్రకటన వచ్చింది కూటమి అధికారంలోకి వచ్చిన 50రోజుల్లోనే రాష్ట్రం సాధించిన అతి పెద్ద విజయాలివి రాబోయే రోజుల్లో మరిన్ని శుభవార్తలు గ్యారెంటీ ఐదేళ్లలో అస్తవ్యస్తమైన రాష్ట్రం యాబై రోజుల్లోనే కుదురుకునే దిశగా పయనిసు_్న తీరు ప్రజలు గమనిస్తున్నారు. అధికారంలో ఉన్న ప్పుడు రాష్ట్రం మంచి కోసం కనీసం పట్టించుకోని మీరు అధికారానికి దూరమైతే మాత్రం అల్లడిపోతూ ప్రశాం తంగా ఉన్న ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలని ఢీల్లీలో నిన్న మీరు చేసిన హడావిడి కూడా ప్రజలు చూస్తున్నారు. ప్రజా ప్రభుత్వంపై ఫేక్ ప్రచారాన్ని మానకపోతే ప్రజలు మీకు ఆల్‌ఫేక్ జగన్ బిరుదు ఖాయం చేస్తారు.

## అధ్యక్షా...అక్రమ టిడిఆర్ బాండ్స్ మంజూరిపై సమగ్ర దర్యాప్తు

గాజువాక, జూలై 25, ప్రభాతవార్త

విశాఖపట్నం మెట్రోలిటిన్ రీజియన్ డెవలప్మెంట్ ఆధారిటీ 2020-2024 ప్లాన్ మాడిఫికేషన్ చేసి టీడీఆర్ స్కామ్ కి వినియోగించారని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ మాడిఫికేషన్ ను ఆసరాగా తీసుకుని ఎక్కడైతే రెస్ట్రిక్టెడ్ జోన్స్ ఉంటాయో ఆ జోన్స్‌లో అన్నీ మార్చి వాటికి టీడీఆర్ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా టైటిల్ డీడ్‌లేని వాటికి కూడా టీడీఆర్‌లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎప్పటి నుండో వున్నట్లువంటి జాలారిపేట వాళ్లకి ఫైల్ మూవ్ చేసి టీడీఆర్ ఇచ్చారని అదేవిధంగా విశాఖపట్నంలో సిబిసిఎన్‌సి అనే క్రిస్టియన్ స్థలం ఉందని దానికి కూడా అలాంటి రోడ్డుకి సుమారు 60కోట్లు టీడీఆర్ ఇచ్చారని తెలిపారు. దీనిపై విచారణ జరిపించాలని కోరారు. గత పాలకులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిందుతులు ఎంతటివారైనా ఉపేక్షించవద్దని సభావతి చింతకాయల అయ్యన్నపాత్రుడికి విజ్ఞప్తి చేశారు.

## మాజీ మంత్రి ముత్తంశెట్టి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహణ

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

భీమిలి వైసీపీ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. భీమిలి నియోజకవర్గంలో సమస్యలను కార్యకర్తలు యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలు, జడ్పిటీసీలు సర్పంచులు మండల వార్డు ముఖ్య నాయకులు అందరూ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వారి సహాయ సహకరాలతో గ్రామ వార్డు అభివృద్ధి జరిగేటట్టు చూడాలని తుఫానున ప్రభావం వలన ఇబ్బంది పడు తున్న రైతులకు ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా ఉండాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో గల ఎంపీటీసీలు జడ్పిటీసిలు సర్పంచులు, మండల జీవీఎంసీ వార్డు వైసీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MAHANTHI MOUNIKA SAI PRIYA W/O KILANI RAGHAVENDRA RAO, R/O FNO.SF-3,SRI SAI RESIDENCY, VIP ROAD, VIZAG, changing my name from MAHANTHI MOUNIKA SAI PRIYA to MAHANTHI MOUNICA SAI PRIYA W/O KILANI RAGHAVENDRA RAO henceforth being called as MAHANTHI MOUNICA SAI PRIYA for all purposes. (Ro.No.16935)

★ I, THORAM VEERA NAGESHWARA RAO S/O THORAM NARAYAN MURTHY R/O FNO. 201 SAI JAGANNADHA RESIDENCY, KURMANNAPALEM, VIZAG, changing my name from THORAM VEERA NAGESHWA RA RAO to THORAM VEERA NAGESWARA RAO S/O THORAM NARAYAN MURTHY henceforth being called as THORAM VEERA NAGESWARA RAO for all purposes. (Ro.No.16910)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

డాక్యుమెంట్లు పోయినవి

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను భూమాత రియల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ తరపున మేనేజింగ్ డైరక్టర్ అగు తాళ్ళూరి పూర్ణచంద్రరావు, S/o. లేటు నరసింహారావు, డోర్ నం.55-14-62, ఫ్లాట్ నం.401 & 402, ఆర్‌ఆర్ రెసిడెన్సీ, APSEB కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530 013, ఈ దిగువ షెడ్యూలు ఆస్థి నేను శ్రీ పుప్పాల తులసీరామ్ తండ్రి అప్పలస్వామి గారి వద్ద నుండి డాక్యుమెంట్ నంబరు. 1628/2012, సర్వే నంబరు 56/2B3 లో విస్తీర్ణం 1210 చదరపు గజములు కొనుగోలు చేసి యున్నాను. మా కార్యాలయపు సిబ్బంది యగు దాసరి శ్రీనివాసరావు, S/o. లేటు సన్యాసిరావు, సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లను రామాటాకీస్ మా యొక్క ఆఫీస్ నుండి MVP కాలనీలో గల మా బ్రాంచ్ ఆఫీస్‌కు వెళ్ళు మార్గంలో సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోగొట్టుకున్నాడు. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైననూ దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌ను సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

ఆస్థి షెడ్యూల్

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ ఇలాకా, మహా విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గల, పోతినమల్లయ్యపాలెం రెవెన్యూ గ్రామం సర్వే నంబరు.56/2B3, విస్తీర్ణం 1210 చ.గజములు లేక 1011.71 చ.మీటర్లు.

తూర్పు : హౌసింగ్ బోర్డు కాలనీ
దక్షిణం : 80 అడుగుల రోడ్డు
పడమర: సర్వే నంబరు.56/2B3లో యున్న నా ఖాళీ స్థలము
ఉత్తరం : హౌసింగ్ బోర్డు కాలనీ

భూమాత రియల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ తరపున
మేనేజింగ్ డైరక్టర్, తాళ్ళూరి పూర్ణచంద్రరావు
S/o. లేటు నరసింహారావు,
డోర్ నం.48-14-85&86, శ్రీనగర్,
రామాటాకీస్ జంక్షన్, విశాఖపట్నం.
మొబైల్ నం.7799712205

## అందర్నీ ఆకట్టుకునే అలనాటి రామచంద్రుడు సినిమా

**- ఆగస్టు 2న విడుదల - కొత్త హీరో కృష్ణవంశీ**

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



విశాఖలో అలనాటి రామచంద్రుడు సినిమా యూనిట్ గురువారం సందడి చేసింది కృష్ణవంశీ మోక్ష హీరో హీరోయిన్లుగా హైనివి క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి శ్రీరామ్ జడపోలు నిర్మించగా చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ మూవీ ఆగస్టు 2న విడుదల కానుంది, నగరంలోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ హీరో కృష్ణవంశీ మాట్లాడుతూ శశాంక్ తిరుపతి మంచి సంగీతం అందించారన్నారు. తనకు విశాఖలో ప్రత్యేక అనుబంధం ఉందని స్టార్ మేకర్ సత్యానంద్ వద్ద శిక్షణ తీసుకున్నానని ఇదే తనకు తొలిసినిమా అన్నారు. సాధారణంగా తండ్రి లాంటి భర్తనే కోరుకుంటారని ఇందులో తాను సిద్దు పాత్ర చేశానని తెలిపారు. హీరోయిన్ మోక్ష మాట్లాడుతూ నిజాయితీ ఉన్న ప్రేమ కథ ఇది అని తాను కూడా చిన్నతరంలో విశాఖలోనే పెరిగానన్నారు. ఈ రాముడు సీతతో అబద్ధం ఆడితే ఎలా ఉంటుందన్న అంశంతో సినిమా-3 ఉంటుందన్నారు. హాస్యనటుడు వెంకటేష్, దర్శకుడు ఆకాష్, నటి స్నేహ తదితరులు పాల్గొన్నారు.



బిసిజి వ్యాక్సిన్ పరివేక్షణ కోసం రాష్ట్రం నుంచి విశాఖ జిల్లాకు మధురవాడ ఏరియాలో నాలుగు యుపిహెచ్‌సి పరిధిలో ఉన రుషికొండ, రిక్షాకాలనీ మిధిలాపురి, బక్కనపాలెం యుపిహెచ్‌సిలో ఎం2, కలనీ ఏరియాలో స్టేట్ ఎంఎస్‌హెచ్ లీడ్ కిషోర్‌కుమార్, హు కన్సల్టెంట్ డాక్టర్ ప్రియదర్శిని జిల్లా టిబి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, మధురవాడ టీడీ యూనిట్ సూపర్వైజర్లు వి వీరబ్రహ్మం సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మధురవాడ ప్రభాతవార్త

## మాలమహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డా.నాగల్లేశ్వరి జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



విశాఖ నగరంలో మాలమహానావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డా.మంచా నాగమల్లేశ్వరి జన్మదిన వేడుకలు గురువారం పలు సేవా కార్యక్రమాల మధ ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యులు అభిమానులు మహి ళల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాగమల్లీశ్వరిని ఘనంగా సత్కరించారు. అనంతరం జీవీఎంసీకి సంబందించిన పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రాష్ట్రల వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మతోటి పాల్‌తో పాటు న్యూహౌస్ ఫౌండేషన్ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







9లో

## పైపు లైను ద్వారా గ్యాస్ సరఫరా చేయండి

- ఐవోసిఎల్‌కు విశాఖ ఎంపి శ్రీభరత్ విజ్ఞప్తి

## అక్రమ టిడిఆర్ బాండ్స్ మంజూరుపై..
# సమగ్ర దర్యాప్తు జరిపించండి



6లో

- గత పాలకుల నిర్వాకంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- అసెంబ్లీ సమావేశంలో అంశాన్ని లేవనెత్తిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

## యంత్రాంగమంతా ...
# వరద సహాయక చర్యల్లోనే

- చింతూరు ఏజెన్సీలోని నాలుగు మండలాల్లో ఐదుగురు ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణ
- నాలుగు రోజులుగా పడవలు , ట్రాక్టర్లపై ప్రయాణం
- ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టిసారించిన సిఎం చంద్రబాబు నాయుడు



9లో

# జగన్‌కి ప్రజాసమస్యలు పట్టవా..?



6లో

- ప్రజలపై ఏ మాత్రం అభిమానం లేదు
- వైసిపి ఎమ్మెల్యేలు శాసనసభను అపహాస్యం చేస్తున్నారు
- టిడిపి నేత బైరెడ్డి పోతన రెడ్డి ఫైర్

## విద్యార్థులకు ...
# నాయకత్వ లక్షణాలు అవసరం

13 వ ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్



6లో

## ఫేక్ ప్రచారాలు మానకపోతే..
# ఆల్‌ఫేక్‌గా జగన్ మిగిలిపోతారు



6లో

- ట్విట్టర్ వేదికగా స్పందించిన మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు
- తల్లికి వందనం పథకంపై పెయిడ్ బ్యాచ్ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారంపై ఫైర్

# గుడ్డు బ్యాచ్‌కు షాక్..!

- విస్సన్నపేట రియల్టర్‌కు నోటీసులు జారీ -
అయిష్టంగానే రంగంలోకి దిగిన వీఎంఆర్డీఏ



6లో

## సిటీ ఆపరేషన్స్ సెంటర్ సిబ్బంది..
# ప్రజలతో గౌరవంగా మాట్లాడాలి

- ఫిర్యాదులను అధికారులకు చేరవేసి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి
- అన్ని సర్వీసులు సిఓసి ద్వారా పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేటట్లు పర్యవేక్షించాలి - జివిఎంసి కమిషనర్ సంపత్‌కుమార్



6లో

## వీఎంఆర్డీఏ నిర్మాణ పనులను ..
# త్వరగా పూర్తి చేయండి

- మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్



9లో

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

కార్యకర్తల సమావేశంలో మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



6లో

# భవిష్యత్‌లో అత్యధిక రికవరీలు సాధించాలి

ఎస్‌బీఐ (హైద్రాబాద్) సామ్రో జనరల్ మేనేజర్ విద్యారామన్ ఝా



6లో



## బక్కన్నపాలెం హుద్‌హుద్ ...
# లబ్ధిదారుల అవస్థలు పట్టవా..?

- మూడో రోజు కొనసాగిన నిరసనలు




9లో

# ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలి

- అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ దీపిక



6లో

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో..20 ఏళ్ల జైలు

- సంచలన తీర్పు ఇచ్చిన విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు



9లో

## వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ 11 అంకెల నుండి 10 అంకెలకు కుదింపు



మాధవధార, జూలై, 25, ప్రభాతవార్త

వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ 11 అంకెల నుండి 10అంకెలకు కుదింపు చేయడం జరిగిందని కావున వాహనదారులు ఈ విషయం గమనించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం అన్నారు. ఫైనాన్సీయర్లు మరియు భీమా సంస్థలు ఏదైనా లావాదేవీకి వెళ్లేటప్పుడు 11 అంకెల సిరీస్‌లోని పాత నంబర్‌ని సిస్టమ్‌లో నమోదు చేసినప్పుడల్లా 10 అంకెలతో కొత్త రిజిస్ట్రేషన్ నంబర్ ప్రదర్శించబడుతుందని కావున గమనించాలని రాజారత్నం తెలిపారు.ఏపీ 31 టివిఏ నుండి ఏపీ 39వికె గా ఏపీ 31 టివిబి నుండి ఏపీ 39విఎల్‌గా పైన తెలిపిన విధంగా మారుస్తామని వాహనదారులు పై విషయాన్ని గమనించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.

## బోధన సామర్థ్యం పెంపునకు అబ్జర్వర్ శిక్షణా తరగతులు

పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త



ప్రతి ఉపాధ్యాయుడు బోధన సామర్థ్యం పెంచుకోవాలని దీనికి ఈ టీచ్ టూల్ ట్రైనింగ్ ఉపయోగపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా టీచ్ టూల్ లెవెల్ 3 క్లాస్ రూమ్ అబ్జర్వేషన్స్ అబ్జర్వర్ శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. ఈ శిక్షణ అనంతరం అబ్జర్వర్స్ చే తరగతి గదిలోని బోధనభ్యసన ప్రక్రియ జరుగు జరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యాలయాలు సంస్థలను బలోపేతం చేయుటకు టీచ్ టూల్ క్లాస్ రూమ్ అబ్జర్వేషన్స్ అబ్జర్వర్ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు.

## సీతం కళాశాలలో రెండురోజుల వృత్తి నైపుణ్యాలపై కార్యశాల



మాధవధార, జూలై, 25, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సర విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలపై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా "పేషన్ కెరీర్ హబ్" వ్యవస్థాపకులు శ్రీ కె.రామలింగ రాజు విచ్చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యశాలలో విద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన కల్పించారు. కెరీర్ మీద స్పష్టత ఎలా సాదించాలి, రెస్యూమ్ ఎలా తయారు చేసుకోవాలి, ఇంటర్వ్యూ కి ఎలా ప్రిపేర్ అవ్వాలి, కమ్యూనికేషన్ ఎలా పొందించుకోవాలి, వృత్తి పరమైన నెటవర్క్ ఎలా పెంచుకోవాలి, ఇరవై ఒకటో శతాబ్దానికి అవసరం అయ్యే నైపుణ్యాలు ఏమిటి, కంపెనీలు విద్యార్థుల నుంచి ఏ నైపుణ్యాలు ఆశిస్తోంది అనే విషయాల మీద ఉపన్యాసం ఇచ్చారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా విధానం లో మార్పు రావాలని కోరారు.

## టి.నగరపాలెంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

భీమునిపట్నం జూలై, 25, ప్రభాతవార్త



భీమిలి మండలం టి.నగరపాలెం గ్రామపంచాయతీ కూడలిలో గురువారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం స్టాల్ పెట్టారు. ఈ కార్యక్రమాన్ని మండల జనసేన పార్టీ అధ్యక్షులు నక్క శ్రీధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజగిరి సురేష్ కుమార్, మండల సెక్రెటరీ పొట్నూరు కొండబాబు, పార్టీ ప్రెసిడెంట్ ఇల్లిపిల్లి నానాజీ, ఉపాధ్యక్షులు పల్లా రమణ, పొట్నూరు శివప్రకాష్, ప్రధాన కార్యదర్శి తమ్మిన ఎల్లారావు, సెక్రటరీ వెంకట అప్పారావు, యూత్ ప్రెసిడెంట్ కోరాడ గిరీష్ ,యూత్ ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, యూత్ ఉపాధ్యక్షులు అప్పలరాజు, రామకృష్ణ. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



ఆనందపురం, జూలై, 25, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి పి. సాంబమూర్తి చెప్పారు. గురువారం విద్యాలయంలో జరిగిన దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్య క్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ బి. నాగమణి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, ఎం ఎల్ హెచ్ పీ గారపాటి అరుణ, ఏఎన్ఎం దేవి పాల్గొన్నారు.

## ఆనందపురంలో ఆర్డీవో హుస్సేన్ పర్యటన

ఆనందపురం, జూలై, 25, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం భీమిలి ఇన్చార్జి ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పర్యటించారు. నారాయణ గజపతి రాజు పురంలో గతం లో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కొరకు మంజూరు చేసిన స్థలంను పరిశీలించారు. గంభీరం గ్రామంలో సర్వే నంబర్ 149 లో వెబ్ ల్యాండ్ లో మార్పుల కొరకు ఇళ్ల స్థలాల యజమానులు చేసుకున్న దరఖాస్తుపై సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. కుసులవాడ గ్రామంలో సర్వే నంబరు 55/6, 55/7 లో గల భూములు ఆర్డీవో లాగిన్ లో వివాధస్పద భూములుగా నమోదు అయి ఉన్నవి. వాటిని ఆ జాబితా నుంచి తొలిగించమని వచ్చిన వినతి మేరకు స్థల పరిశీలన చేసి అధికారులకు ఆర్డీవో పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహశీల్దారు హేమంత్ కుమార్, మండల సర్వేయర్ రాజేష్, ఆర్ఐ మణికంఠ ఉన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో సిపిఎం నాయకుల పర్యటన

**వరద బాధితుల పరామర్శ- బాధితులను ఆదుకోవాలని డిమాండ్**



వి.ఆర్.పురం, జూలై, 25, ప్రభాతవార్త

మండలంలోని రామవరం, చొప్పల్లి, సోములగూడెం, లక్ష్మీనగర్, కొప్పెల్లి, అడవివెంకన్న గూడెం తదితర గ్రామాల్లో, గురువారం సిపిఎం నాయకులు, ఆ పార్టీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు పర్యటించారు. వరదలకు పునరావాస కేంద్రాల్లో (గుడారాల్లో ) తలదాచుకుంటున్న వరద బాధితులను వారు పరామర్శించారు. వరద బాధిత కుటుంబానికి రూ. 20.వేల రూపాయల నష్టం పరిహారం అందివ్వాలని డిమాండ్ చేశారు. పర్యటనలో ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల నాయకులు వడ్లాది రమేష్, కారం సుందర రామయ్య, చీరపు తాతబాబు, నాళ్ళవరపు ప్రకాష్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు,వరద బాధితులు పాల్గొన్నారు.

## నాగులాపల్లి రుద్రభూమిని సర్వే చేసిన రెవెన్యూ యంత్రాంగం

అనకాపల్లి, జూలై, 25, ప్రభాతవార్త



నాగులాపల్లి రుద్రభూమిని గురువారం మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది సర్వే నిర్వహించారు. నాగులాపల్లి రుద్రభూమి ఆక్రమణకు గురి అయిందని, గ్రామానికి చెందిన నీలపల్లి మిర సింహరాజు ఈనెల 22 న మండల తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. రుద్రభూమిని ఆనుకుని గ్రామానికి చెందిన వ్యక్తులు దీనిని ఆక్రమించుకున్నారని, ఈ భూమి విలువ సుమారు ఐదుకోట్ల రూపాయలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది వచ్చి రుద్రభూమిని సర్వే చేసారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో అల్లరి మూకలను నివారించాలి



నర్సీపట్నం జూలై, 25, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్ విద్యార్థుల ముసుగులో అల్లరి మూకలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వీరిని నివారించాలంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ కోరారు. ఈ మేరకు గురువారం నర్సీపట్నం టౌన్ ఎస్సైలు ఉమామహేశ్వరరావు, సుధాకర్లకు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఈ అల్లరి మూకలపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాజు, ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యులు జ్ఞానేశ్, భూషణ్ పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు.**

నర్సీపట్నం, జూలై, 25, ప్రభాతవార్త



భూకబ్జాదారులపై కఠిన చర్యలు అమలు చేయాలని, కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ విశాఖ సిరిపురంలో 500 కోట్ల విలువ చేసే సాంఘిక సంక్షేమ శాఖ భూమిని కబ్జా చేసిన మత బోధకుడు. కాకినాడ రత్నకుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని కబ్జాకు గురైన భూమికి రక్షణ కల్పించాలన్నారు. ఈ భూములపై విచారణకు సిట్టింగ్ జడ్జీలతో క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరత తీర్చాలని ధర్నా




నర్సీపట్నం జూలై, 25, ప్రభాతవార్త

ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరతను పరిష్కరించాలని అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటీయు) ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ గత నలభై రోజులుగా ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరతతో నర్సీపట్నంలో నిర్మాణ పనులు మందగించాయన్నారు. ఆర్డీవో తక్షణమే స్పందించి ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరతను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటీయు) జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, జిల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్తిబాబు, డి.శివ, గోవింద్, పెంటేష్, బద్రం, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేములవలస పరిసర ప్రాంతాలకు విద్యుత్ బంద్

ఆనందపురం, జూలై, 25, ప్రభాతవార్త

ఆనందపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పోలాకి జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు, తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు పారిశ్రామిక, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.



## చోరీపై లోతుగా దర్యాప్తు..

నక్కపల్లి, జూలై, 25, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని వీవర్స్ కాలనీ ఒక ఇంటిలో జరిగిన చోరీపై సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు పర్యవేక్షణలో లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. అనకాపల్లి నుంచి క్లూస్ టీం చేరుకొని అణువణువు అనుసరించారు. కొద్ది రోజుల్లోనే గుర్తిస్తామని ఎస్సై సన్నీ బాబు స్థానిక విలేకరులకు తెలిపారు.

## గాజువాక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణనాథుడికి ఏర్పాట్లు

**శ్రీనగర్ ప్రాంతంలో భారీ గణనాథుడి కర్ర పూజా కార్యక్రమం**

గాజువాక, జూలై, 25,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం శ్రీనగర్ ప్రాంతంలో గాజువాక గణేష్ ఉత్సవ్, నూకాంబిక యూత్ ఆధ్వర్యంలో భారీ గణనాథుడు ఏర్పాటుకు కర్ర పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, పల్లా కార్తీక్ పాల్గొన్నారు. ఈ గణనాథుడిని శ్రీనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గణనాథుడి విగ్రహ నమూనాను కలకత్తా కళాకారులు తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతులు మీదుగా విగ్రహ నమూనాన్ని ప్రారంభించబోతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాట శ్రీనివాసరావు, శంకర్రావు,టిడిపి నాయకులు పప్పు రాజారావు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హుకుంపేట కె. జి. బి. విద్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్



పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త

విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ గురువారం హుకుంపేట కె.జి.బి. విద్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాల రికార్డులను పరీక్షించారు. విద్యార్థినుల చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్. జయప్రద ను ఆదేశించారు. అనంతరం ఆయన జిల్లా విద్యా శాఖ అధికారి టి.బ్రహ్మాజీరావు తో పాటు విద్యార్థినిలతో మెనూ అమలు , అభ్యసన సామర్థ్యాలు , పాఠ్య పుస్తకాల పంపిణి గురించి ఆరా తీశారు. విద్యార్థినుల సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలి

**చెత్త నుండి చంపత కేంద్రాలను మరింత అభివృద్ధి చేయాలి.. ఎంపీడీవో రత్నకుమారి**

గొలుగొండ జూలై, 25, ప్రభాతవార్త



ప్రజా ఆరోగ్యం పట్ల పంచాయతీ అధికారులు మరింత శ్రద్ధ వహించి గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు వేగవంతం చేసి మెరుగైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రత్నకుమారి అన్నారు. మండలంలో పాత కృష్ణాదేవిపేట, ఏ.ఎల్.పురం గ్రామపంచాయతీలను పిఓపిఆర్డి జీరమణితో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోచుల సుజాత, పంచాయతీ కార్యదర్శులు కిరణ్మయి, శ్రీనివాసరావు, కొత్త మల్లంపేట కార్యదర్శి శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆటలతో సందడి



నక్కపల్లి, జూలై, 25, ప్రభాతవార్త

శిక్షా సప్తా హ్ లో భాగంగా గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో ఆటలతో సందడి చేశారు. నక్కపల్లి, చినదొడ్డి గల్లు నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు కర్రాబిళ్ల, గోళీలు, తొక్కుడుబిళ్ల, కప్ప గెంతులు, దాగుడుమూతలు, ఏడు పెంకులు తదితర ఆటలాడారు. మండలంలోని ఎంఈఓ నరేష్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలో ఈ పోటీలు ఉల్లాసంగా సాగాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని చినదొడ్డిగల్లులో ఆటల్లో పాల్గొన్న విద్యార్థులు మరింతగా రాణించాలని ఎంఈఓ కోరారు.

## పశువులకు ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గూడెం కొత్తవీధి, జూలై, 25, ప్రభాతవార్త



తుపాను కారణంగా గత వారం రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పశువులకు మేకలకు అధికంగా వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని పాడి పశు రైతు యజమానులు అప్రమత్తంగా ఉండాలని సీలేరు గ్రామ సచివాలయ పశుసంవార్ధక సహాయకురాలు జోరంగి అనుష్క తెలిపారు. గురువారం పార్వతీనగర్ లో అనారోగ్యం బారిన పడిన మేకలకు వైద్యం చేశారు. వర్షాకాలంలో జలుబు, దగ్గు ,జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని నిర్లక్ష్యం చేస్తే వ్యాధి అధికమై పశువులు మరణించే అవకాశంఉందన్నారు. పశువులు, మేకలు అనారోగ్యానికి గురైతే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు.

## ఒలింపిక్స్ క్రీడాకారులకు సంఘీభావం



నక్కపల్లి, జూలై, 25, ప్రభాతవార్త

పారిస్ లో జరిగే ఒలింపిక్రీడల్లో భారత్ తరపున పాల్గొనే క్రీడాకారులకు సంఘీభావంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి లలిత, బియస్ హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో జై భారత్ జై జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ పురవీధుల్లో ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా భారత దేశం తరపున పాల్గొంటున్న అన్ని క్రీడా విభాగాలు తో పతకాలు సాధించి విజయం తో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో హాకీ కోచ్ రాంబాబు, రజిత్ ఉపాధ్యాయులు టివి, రమణ, ఏ, సత్య వతి, టి, సుందరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్ కె. బిబి, కిరణ్మయి, రమా కుమారి, శ్రీదేవి, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్....

ఎలమంచిలి,జూలై, 25, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల యలమంచిలి ఎంఏఏసిలో 'ఏ' గ్రేడ్ సాధించినందున యుజిసి అటానమస్ స్టేటస్ ను 2024 - 2025 విద్యా సంవత్సరము నుండి 2033-2034 వరకు, అనగా 10 సంవత్సరాల పాటు అటానమస్ స్టేటస్ ప్రకటించారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. వివిధ యూనివర్సిటీల నుండి అనుబంధ కళాశాల నుండి సీనియర్ లెక్చరర్స్ ప్రొఫెసర్లు ఈ కళాశాలకు విచ్చేసి అన్ని పనులను వారి సమక్షంలోనే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దీనివలన ఈ కళాశాలలో చదివిన స్టూడెంట్స్ అందరకూ సకాలంలోనే మంచి సిలబస్ తో పరీక్షల నిర్వహణ జరిగి రిజల్ట్స్ సకాలంలోనే వచ్చి జాతీయస్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధమవుట సులువు అవుతుందని అన్నారు.

## ముంపు గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టాలి

**సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ఆదేశం**

వి.ఆర్.పురం, జూలై, 25, ప్రభాతవార్త



గోదావరి వరద ముంపు గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని, రంపచోడవరం సబ్ కలెక్టర్, వి.ఆర్.పురం నోడల్ ఆఫీసర్ ఎస్.ప్రశాంత్ కుమార్ సంభందిత అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని సున్నం వారిగూడెం, కన్నాయిగూడెం, చింతరేవులపల్లి, గుండుగూడెం, తృష్టివారిగూడెం, అడవివెంకన్నగూడెం, రామవరం, చిన్నమట్టపల్లి గోదావరి ముంపు గ్రామాల్లో సబ్ కలెక్టర్, వి.ఆర్.పురం నోడల్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్,తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తదితర అధికారులు బృందం పర్యటించారు. వరద బాధితులకు అందుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు సంప్రదించాలని ఆయన సూచించారు. పర్యటనలో ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ఎటపాక సిఐ రామారావు, ఎస్.ఐ కె.నాగరాజు,ఎంపిడిఒ ఆర్.ఫణీంద్ర, వెలుగు ఎపిఎం జి. కిషోర్ బాబు, ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది, పోలీస్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాదితుల సేవలో వి.ఆర్.పురం జన సైనికులు

వి.ఆర్.పురం, జూలై, 25, ప్రభాతవార్త



మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామాల్లో వి.ఆర్.పురం జన సైనికులు గత నాలుగు రోజులుగా నిరంతరం పర్యటిస్తున్నారు. గురువారం జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల నాయకులు నాటు పడవ పై ఒడ్డిగూడెం గ్రామానికి చేరుకుని బాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఇక్కడి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటు, అధికారులను అప్రమత్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరు శేషు, యూత్ నాయకులు ముంజపు సాయిరాం, గూటాల సమ్మరాజు,శ్రీరామ్,పవన్,రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతి గదులను అందుబాటులో తీసుకురావాలి

**జిల్లా రెవెన్యూ అధికారి వినతిపత్రం ఏబీవీపీ మరియు జియస్ యు నాయకులు**



పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), గిరిజన విద్యార్థి సంఘం, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రెవెన్యూ అధికారి(డి.ఆర్.ఓ) పద్మావతిని కలిసి ఎలక్షన్ కమిషన్ అధీనంలో ఉన్న పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతి గదులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులకు గత నెల నుంచి ఆన్లైన్ ద్వారా మాత్రమే క్లాస్ లు జరుగుతున్నాయని, ఈనెల 29వ తేదీ నుంచి రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అవుతుందని, పరీక్షలు నిర్వహించడనికి తరగతి గదులు లేవని అన్నారు. విద్యార్థుల చదువుల దృష్టిలో పెట్టుకొని తరగతి గదులు త్వరతగిన త్వరలో అందుబాటులో తీసుకురావాలని డి.ఆర్.ఓ. ని కోరినట్టు అంగనైని ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిదే మాధవరావు, ఏబీవీపీ డిగ్రీ కళాశాల అధ్యక్షులు జి. జయ కుమార్, భాగ్ కన్వీనర్ మోహన్, ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ చిన్నబాయి, గిరిజన విద్యార్థి సంఘం అనంతగిరి జోనల్ అధ్యక్షులు వంగేరి నరేంద్ర,ఏబీవీపీ నాయకులు ఇషాక్ శ్రీను, సంజయ్,పంతులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## లీకైన ఆయిల్ ట్యాంకర్ పెట్రోల్ బంకులో తప్పిన పెను ప్రమాదం

కసింకోట జూలై, 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కసింకోటలోని భారత్ పెట్రోల్ బంక్‌లో ఆగి ఉన్న పెట్రోల్ ట్యాంకర్లు రంధ్రం పడి పెట్రోలు లీకైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కసింకోట బీపీసీఎల్ బంకులో పెద్ద ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుండి ట్యాంకర్ పెట్రోల్ లోడ్ చేసుకొని పశ్చిమగోదావరి జిల్లా పేరవెల్లి బంకు తీసుకు వెళ్ళవలసి ఉండగా బుధవారం సాయంత్రం కసింకోటకు రాగా సమయం అయి పోతుండడంతో లారీ డ్రైవర్ కసింకోట బీపీసీఎల్ బంకులో బుధవారం రాత్రి అక్కడే ట్యాంకర్ ను నిలిపివేశాడు. గురువారం ఉదయం టాంకర్ ను బయలుదేరుటకు సిద్ధపడి గా ట్యాంకర్ నుండి పెట్రోలు లీక్ అవ్వడం డ్రైవర్ గమనించాడు. దీంతో అప్రమత్తమైన ట్యాంకర్ డ్రైవర్ సంబంధిత బీపీసెల్ అధికారులకు స్థానిక బంకు యాజమాన్యానికి సమాచారం అందివ్వగా హుటాహుటిన తీపి సెల్ అధికారులు స్పందించి అనకాపల్లి వారి సూచనల మేరకు ఇన్ వాయిస్ ను అగ్నిమాపక సిబ్బంది సహాయంతో కసింకోట పెట్రోల్ బంక్ లో అన్లోడ్ చేశారు. అంతవరకు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయబ్రాంతులకు గురయ్యారు. ఆయనకు బంకులో బీపీసీఎల్ అధికారులు సహాయంతో అన్లోడ్ చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచండి : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త



గ్రామాల్లో పారిశుద్ధం మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కీటక జనిత వ్యాదులు, నీటి ద్వారా సంక్రమించే వ్యాదుల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీ అధికారులు, ఎం.పి.డి. ఓలు, ఇ ఓ పి ఆర్ డిలు, ఐసిడి ఎస్ అధికారులతో గురువారం చింతూరు నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 వ తేదీ నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. పారిశుధ్యపు పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనన్నారు. అధికారులు విధిగా గ్రామాల్లో పర్యటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా మలేరియా అధికారి తులసి, ఐసిడి ఎస్ పిడి సూర్యలక్ష్మి, ఎంపిడి ఓలు, ఈ ఓ పి ఆర్ డిలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొనాలి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూలై, 25,ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరు రక్తదానంచేసి ప్రాణదాతలుకావాలని, ముఖ్యంగా యువత రక్తదానశిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గాజువాక వెంకీ బాయ్స్ ఆధ్వర్యంలో ఈనెల 31 న పాత గాజువాకలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా విజయవాడలో గోడపత్రికను ఆవిష్కరించారు. శ్రీ లక్ష్మీ ఫర్నీచర్ అధినేత తిరిమిరెడ్డి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పల్లా పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వద్ద జరిగే శిబిరంలో వందలాదిగా యువత పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయనున్నారని చెప్పారు. కార్యక్రమంలో బుల్లెట్ శ్రీనివాస్, జనపరెడ్డి సురేష్, తంకల సతీష్, సాయి మోహన్ కృష్ణ, కోవిలపల్లి జోగి నాయుడు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమీక్ష

**శిధిలావస్థలో పాఠశాల అంగన్వాడి భవనాల వివరాలివ్వండి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**

గూడెం కొత్తవీధి, జూలై, 25, ప్రభాతవార్త



మండలంలో శిధిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీల వివరాలని సేకరించి నివేదిక సమర్పించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు.గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.

**దోమల పట్ల అప్రమత్తం - గ్రామాలలో సానిటైజేషన్ తప్పనిసరి**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి గ్రామంలో తప్పనిసరి సానిటైజేషన్ చేయాలని కార్యదర్శులకు సూచించారు. దోమల వ్యాప్తి చెందకుండా డ్రైనేజీలు శుభ్రం చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పాపారావు, పంచాయతీరాజ్ జెఈ జ్యోతి బాబు, ఆర్డబ్ల్యూఎస్ జెఈ భగవంత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలలో విద్యుత్‌కు అంతరాయం

భీమునిపట్నం జూలై, 25, ప్రభాతవార్త

26/07/2024 ,న 33/11కేవి చిట్టీవలస సబ్ స్టేషన్ పై మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 17.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. తగరపువలస మెయిన్ రోడ్,చిట్టీవలస, కొత్తపేట,సంతపేట, కొండపేట,బంగ్లామెట్ట, గణేష్ తీయటర్ రోడ్,ఆదర్శనగర్, సప్తగిరి లేఔట్, జ్యూట్ మిల్లు క్వార్టర్స్ లైన్, రామన్నపేట, చిల్లపేట, జీరుపేట, వూళ్ళపేట, సంగీవలస, తాటిటూరు, %ు%. నగరపాలెం, మజ్జివలస, సింగనబంద, లక్ష్మీపురం, విజయరాంపురం, నారాయణరాజుపేట గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగునని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు తెలియజేశారు.

## జైలును పరిశీలించిన న్యాయమూర్తి రమేష్



నర్సీపట్నం జూలై, 25, ప్రభాతవార్త


అనకాపల్లి సబ్ జైల్ ను మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ మరియు 11 వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రమేష్ పరిశీలించారు. జైల్లో ఖైదీలతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన నిందితులకు ఉచిత న్యాయ సహాయ అవకాశం కల్పిస్తామన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జైల్లో సమస్యలు ఉంటే కోర్టు దృష్టికి తీసుకురావాలన్నారు. జైల్లో లోంచి బయటకు వెళ్ళాక చెడు కు దూరముగా వుండాలన్నారు. జైల్ సూపర్డెంట్ గణేష్ రెడ్డి, న్యాయ సహాయకులు సాయిరాం,రోజా, తులసి, ఎమ్ ఎల్ ఎస్ సి ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,..

**ఎన్నో ఏళ్ల కల నిరీక్షణకు తెరపడిన రోజు... - పట్టణంలోనికి ఆర్టీసీ ఎక్స్ప్రెస్ సర్వీసులు...**


**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చిత్రపటానికి కూటమి నాయకులు పాలాభిషేకం...**

ఎలమంచిలి,జూలై, 25, ప్రభాతవార్త



పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌కు 15ఏళ్లుగా ఎక్స్‌ప్రెస్ బస్సులు హైవే మీదగా వెళ్లిపోవడం జరుగుతోందని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించి యలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్స్‌లోనీకి ఎక్స్ ప్రెస్ బస్సులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. గురువారం నుంచి దాదాపుగా 10 ఆర్ టి సి ఎక్స్ ప్రెస్ బస్సులు రావడం ప్రారంభించాయి. ఈ ఆర్టీసీ బస్సులు తీసుకురావడంలో మన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఫ్లెక్సీకి కి పాలాభిషేకం చేసి కాంప్లెక్స్ లో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి జనసేన పార్టీల అధ్యక్షులు గొర్లె నానాజీ, బోద్దపు శ్రీను, కొటారి నరేష్, పెయ్యల రామకృష్ణ, కరణం రవి, పల్లా సత్యనారాయణ, లంక రాజు, సద్దిపర్తి చిట్టిబాబు, మోటూరు సంతోష్, పిట్ట దాసు బాబు, ఒమ్మిదేవుడు, లోవరాజు, జనసేన, టిడిపి, బిజెపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు కృతజ్ఞతలు



యలమంచిలి పట్టణంలోనికి ఎక్స్ ప్రెస్ బస్సులు వచ్చేలా ఖుషి చేసినందుకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కి మూలజంప గ్రామంలో ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద స్వీట్లు పంచి అభినందనలు తెలియజేసిన మాజీ సర్పంచ్ వేగిరాము,మండలపార్టీ ఉపాధ్యక్షులు అందుకూరి ప్రసాద్ ప్రజల కోసం ప్రజలతోనే నా ప్రయాణం అని మరోసారి నిరూపించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలిస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్

**అవక తవకలకు పాల్పడితే కఠిన చర్యలు**

**వారం రోజుల నుండి వరద ప్రభావ మండలాల్లో మకాం వేసిన జిల్లా కలెక్టర్**



పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త

వరద ప్రభావిత మండలాల్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ సేవలు సత్ఫలిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ముందు చూపుతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలు వరద బాధితులకు ముమ్మర సహాయక చర్యలు అందించడానికి దోహద పడుతున్నాయి. వరద ప్రభావంతో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సంఘటనలు, గోదావరి, శబరి నదుల ప్రవాహంతో పాటు పలు వాగులకు సంభవిస్తున్న వరదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. కమాండ్ కంట్రోల్ రూములకు అందిన సమాచారాన్ని జిల్లా కలక్టర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక "2024 వరదలు" గ్రూపునకు అందించడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మైకుల ద్వార ప్రజలకు వెంటనే తాజా సమాచారం అందించడం, రానున్న ప్రమాదాలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలి0చడం జరుగుతున్నాయి. చింతూరు లో సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. చింతూరు డివిజన్ ఫరిధిలోని నాలుగు మండలాల్లో 149 పునవాస కేంద్రాలను ఏర్పాటు చేసారు. ప్రస్తుతం 61 పునరావాస కేంద్రాలకు సుమారు 4500 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వసతి, భోజన సదుపాయాలు, వైద్య సేవలను సమకూరుస్తున్నారు. సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే. అభిషేక్, పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి. ఓ సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్లను ముంపు మండలాల నోడల్ అధికారులుగా నియమించి బాధితులకు సత్వర సహాయ చర్యలు అందించే విధంగా పర్య వేక్షిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 1175 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని (ఆగష్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించి) అడ్వాన్స్ గా పంపిణీ చేసారు. సుమారు 34వేల కిలోల కందిపప్పు, 34 వేల లీటర్ల పామోలిన్ ఆయిల్ పంపిణీ చేసారు. 5,300 టార్చ్ లైట్లు, 25 సోలార్ లైట్లు, 20 వేల కొవ్వొత్తులు, 12 వేల కేజీల ఉప్పు ప్యాకెట్లు కొనుగోలు చేసారు. 127 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 3630 మందికి చికిత్సలు అందజేశారు. ముంపుకు గురైన 190 అంగన్వాడి కేంద్రాలలో గర్భిణిలు, మూడు నుండి ఆరు నెలల బాలింతలు, ఏడు నెలల నుండి మూడేళ్ళ చిన్నారులకు పూర్తి అనుబంధ ఆహారాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణకు 80 మంది పారిశుధ్య కార్మికుల సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చారు. అదేవిద0గా సుమారు 59 వేల కేజీల సున్నం, 21 వేల కేజీల బ్లీచింగ్, 140 లీటర్ల ఫినాయిల్ సిద్ధం చేసి పారిశుద్ధ్య నిర్వహణ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. 56 గ్రామాలకు విధ్యుత్ సరఫరా నిలిచిపోగా అధికారులు స్పందించి అవకాశం ఉన్న అన్ని గ్రామాలకు విధ్యుత్ పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేస్తున్నారు.

## ముంచంగిపుట్టు మండలం మారుమూల ప్రాంతాల్లో పాడేరు ఐటీడీఏ పీవో సుడిగాలి పర్యటన



ముంచంగిపుట్టు, జూలై, 25, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో పలు మారుమూల ప్రాంతాలను పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ ఆకస్మిక పర్యటన చేసి మారుమూల ప్రాంతాల్లో పలు కల్వర్టులు రోడ్లు అదేవిధంగా పాఠశాల వస్తే గృహాలను అంగన్వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు.వ అనంతరం సుజన కోట మత్స్యగడ్డ పరివాహ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మచ్చ మత్స్య గడ్డపై తాత్కాలికమైన టెక్నాలజీతో కూడుకున్న వంతెన ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాహసిల్దార్, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ జబ్బర్, పంచాయతీరాజ్ ఏఈ మురళి, పి ఐ యు ఏ ఈ వినిల్, డిప్యూటీ తాసిల్దార్ అప్పలస్వామి పాల్గొన్నారు.

## వరద బాధితులను ఈ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

**బాదితులు అధైర్య పడాల్సిన అవసరం లేదు - వరద బాధితులకు జమాల్ ఖాన్ భరోసా**



వి.ఆర్.పురం, జూలై, 25, ప్రభాతవార్త

గోదావరి వరద బాధితులను గత ప్రభుత్వంలా ఈ ప్రభుత్వం గాలికి వదిలివేయదని, ఈ ప్రభుత్వం ప్రతీ బాధితుడికి న్యాయంచేసి తీరుతుందని, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ జమాల్ ఖాన్ స్పష్టం చేశారు. గురువారం జమాల్ ఖాన్ కూనవరం మండలంలోని పలు వరద ముంపు గ్రామాల్లో, మరపడవలు, ట్రాక్టర్ల సహాయంతో పర్యటించారు. తొలుత కోతుల గుట్టలోని పునరావాసం కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడారు. పునరావాస కేంద్రాల్లో బాధితులు తనవంతు సాయమందిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎడవల్లి భాస్కరరావు, ఉమామహేశ్వరరావు, పోడియం అప్పారావు, బరపాటి ప్రకాష్ రావు, బొట్టు భాస్కరరావు, సూఫీ, జెకెసిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కె. రియాజ్, రమణయ్య, యాకోబు, ఎస్.కె షాజహాన్, షారుక్ పాల్గొన్నారు.

## చారిత్రక కార్గిల్ యుద్ధాన్ని యువత మరువరాదు..

**కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు:**




పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త

చారిత్రకా కార్గిల్ యుద్ధాన్ని యువత మరువ రాదని కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు, గురువారం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ కృష్ణ పిలుపు మేరకు కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు పట్టణం లో బీజేవైఎం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ పేరిట 65 మీటర్ల జాతీయ జెండా మరియు కాగాడాలతో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా అమర జవాన్ లకు అంబేద్కర్ జంక్షన్ వద్ద మౌనం పాటించి అశ్రునివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలోకేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుస ఉమా మహేశ్వర రావు,బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమన,బీజేవైఎం నాయకులు నందోలి శివ కృష్ణ, పూజారి భాను ప్రసాద్,సీనియర్ నాయకులు వెంకటరమణ, అబ్బాయ్ దొర, పాంగి రవి చంద్ర,మహిళా మోర్చా నాయకులు తాంగుల కళావతి,యువత తదితరులు పాల్గొన్నారు.

## అద్దె జానెడు..ఆక్రమణ మూరెడు..!

**వీఎంఆర్డీఏ ఆదాయానికి గండి - జేసీ మాటలు బుట్ట దాఖలు**

**ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోని అధికారి - వీఎమ్ఆర్డీఏ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిందే**



విశాఖపట్నం, జూలై, 25, ప్రభాతవార్త

వీఎమ్ఆర్డీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పార్కుల్లో ఆక్రమణలు వెలుగు చూస్తున్నాయి. ఈ విషయంపై విజిలెన్స్ అధికారి అయిన వీఎంఆర్డీఏ జెసి రవీంద్ర జీవీల కైలాసగిరి సందర్శనకు వెళ్లి ప్రక్షాళన దిశగా పర్యటించారు. అయితే జీవీల టెండర్లలో దక్కించుకున్న దుకాణాలకు సంబంధించి తీసుకున్న ప్రదేశం కన్నా రెండింతలు (ప్రదేశాన్ని) ఆక్రమించుకుంటూ నిర్మాణాలు చేపట్టడాన్ని ఆయన చూసి అడ్డుకట్ట వేసే ఆలోచన చేశారు. ఈ విషయంపై వెంటనే వివరణ ఇవ్వాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారిని అడిగి ఆక్రమణ చేస్తుంటే ఏమిచేస్తున్నారా అంటూ నిలదీశారు... వాస్తవంగా టెండర్లో ఎంత స్థలాన్ని వారికి కేటాయించారో కొల తీయించారు... రెండింతలు ఎక్కువగా ఆక్రమించుకున్నట్లు గుర్తించారు. దీనికిగాను అదనపు అద్దె చెల్లించాలని ఆదేశించారు అయితే ఈ విషయం జరిగి పది రోజులు కావస్తున్నా పట్టించుకోకపోవడం వెనక సదరు అధికారి నిర్లక్ష్యం ఉందని కొంతమంది సిబ్బంది తెలుపుతున్నారు. ఇదే విధంగా కొనసాగితే ఇంతకుముందు చైర్మన్ గా విధులు నిర్వహించిన వారి పద్ధతిలోనే మరిన్ని ఆక్రమ దుకాణాలు వచ్చే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ ఆక్రమణ ఏ స్థాయిలో ఉందంటే రూ. 11 వేలు అద్దెను ఏకంగా రూ. 1500 లకు కి ఇచ్చేశారు. వారికి కావాల్సిన వ్యక్తులకు ఎటువంటి టెండర్ లేకుండా కట్టబెట్టారు. దీంతో 10 ఏళ్ళ నుండి అద్దె చెల్లించని మిగిలిన దుకాణదారులకు అద్దె రూ. 11 వేలు అయితే ఆక్రమణ ఇచ్చిన దుకాణాల అద్దె కనీసం పాత అద్దెలో 20 శాతం కూడా లేకపోవడంతో విమర్శలు కార్యాలయంలో పలు ఫిర్యాదులందిన చర్యలు శూన్యం. ఈ విషయంపై నూతన కమిషనర్ విశ్వనాధన్ దృష్టి పెట్టి వీఎంఆర్డీఏ ఆదాయానికి గండి లేకుండా, ఆక్రమణలకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకొని వీఎంఆర్డీఏ అధికారులను, పార్కులను దారిలోకి తీసుకొస్తారని పలువురు కోరుతున్నారు. అయితే చివరగా సదరు దుకాణానికి సంబంధించిన టెండర్ దక్కించుకున్న గుత్తేదారు అద్దె ఎక్కువగా ఉండడంతో ఆ పక్కనే ఉన్న మరో రెస్టారెంట్ కి ఆ దుకాణాన్ని అప్పగించడం, మళ్ళీ కొత్త వివాదం ప్రక్రియ తెరదేసేవారు జరిగిందన్నది బహిరంగ రహస్యం. ఈ విషయంలో సదరు అధికారికి ముడుపులు అందించి దాని ఈ ప్రక్రియ కొనసాగినట్టు బహిరంగంగానే చర్చ జరుగుతోంది. పోని అలా కాకుండా ఉంటే ఆక్రమణ నిర్మాణాలు జరుగుతుంటే సదరు అధికారి ఏం చేస్తున్నట్లు! జేసి వచ్చి తనిఖీ చేసినంతవరకు ఆ అధికారి ఏం చేస్తున్నట్టు! ఇటువంటి విషయాలను పరిగణంలోకి తీసుకొని వీటిపై విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు. సదరు అధికారి చేస్తున్న వరుస తప్పిదాలను ఇప్పటికైనా పై అధికారులకు చెక్ పెట్టి వస్తుందని పలువురు తోటి ఉద్యోగులే గుసగుసలాడుకుంటున్నారు...

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో దోషికి 20 ఏళ్ల జైలు

**-సంచలన తీర్పు చెప్పిన విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు**

విశాఖ క్రైమ్, జూలై, 25, ప్రభాతవార్త

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది గురువారం సంచలన తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి .. 2020 వ సంవత్సరంలో ఆనందపురం స్టేషన్ పరిధిలో పాకెరు గ్రామానికి చెందిన నిందితుడు ఉప్పాడ గౌరీ శంకర్ (25) అదే గ్రామానికి చెందిన , బహిర్భూమి కోసం గ్రామ శివారు ప్రాంతానికి వచ్చిన మైనర్ బాలిక(12)ను కిడ్నాప్ చేసి నిర్మానుష్య ప్రదేశానికి ఎత్తుకెళ్లి లైంగిక దాడి పాల్పడ్డారు .. దీంతో బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం సదరు నిందితుడిని న్యాయస్థానము దోషిగా తేల్చింది. అనంతరం నిందితుడికి 20 ఏళ్ళ జైలు శిక్ష, రూ.10 వేల జరిమానాతో పాటుగా బాధితురాలికి రూ.4 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించింది

## వరద ప్రభావిత ప్రాంతాల సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**బాధితుల సమస్యలపై ఆరా**



చింతూరు, జూలై, 25, ప్రభాతవార్త

వరద బాధితులకు ఇబ్బంది లేకుండా వెంట వెంటనే సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చింతూరు మండలంలోని ఎజీ కోడేరు పంచాయతీలోని మల్లెతోట, ఉలుమూరు గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ..., సహాయక చర్యలు అందిస్తూ జిల్లా కలెక్టర్ పర్యటన సాగింది. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని బాల బాలికలకు ఏర్పాటుచేసిన పాలు గుడ్లు తదితర పౌష్టికాహార0నకు సంబంధించిన సరుకులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట చింతూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య, చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా, తాసిల్దార్ నజీముల్లా, ఎంపీడీవో రవిబాబు , పంచాయతీ కార్యదర్శి జి. జగజ్జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా అందరూ జాగ్రత్త వహించాలి

**డింబుగూడ లో ఇంటింటికి వెళ్లి చైతన్య పరిచిన ధారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి**



ముంచంగిపుట్టు, జూలై, 25, ప్రభాతవార్త

ప్రస్తుతం అధికంగా వర్షాలు పడుతున్న దృశ్య సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని కనుక ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఈ సమయంలో కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వాడకూడదని దారుల పంచాయతీ ప్రజలకు సర్పంచ్ పాండురంగ స్వామి సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ధారేల గ్రామపంచాయితీ పరిధి లో గల డింబుగూడ మరియు వరండపుట్ గ్రామాల్లో స్థానిక సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి గురువారం పర్యటించారు. అనంతరం వరండా పూట్ గ్రామం లో కొర్ర నిలంబర్ ఇంటి మీద చెట్టు పడడంతొ ఇల్లు కూలిపోయింది ఈ విషయం తెలుసుకొని అక్కడకు చేరుకొని నష్టపరిహారం వచ్చేటట్టు చూస్తానని అ కుటుంబానికీ హామి ఇచ్చారు .ఈ కార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి జి. అర్జయ్యా, ఇంజినిరింగ్ అసిస్టెంట్ ఏస్.గిరీష్ దొర , విఆర్వో శ్రీను వాస్ , ఏం.ఎల్.హెచ్.పీ తులసి ఏఎన్ఎంలు రాజేశ్వరి, కాంతమ్మ , స్తానిక టీడీపీ నాయకులు టీ.మాణిక్యం మరియు పంచాయితి ఆశవర్కర్ లు పాల్గోన్నారు.

## రేషన్ కార్డులేని నూతన దంపతులకు రేషన్ పంపిణీ చేయండి..


**నేడు ప్రాథమిక పాఠశాలలకు సెలవు - జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:**

పాడేరు, జూలై, 25, ప్రభాతవార్త

వివాహం చేసుకున్న నూతన దంపతులకు రేషన్ కార్డు లేకపోయినా రేషన్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం చింతూరు కమాండ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత గ్రామాలలో పారిశుద్ధ్యం మెరగు పడాలని అన్నారు. బాధితులందరకి నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేయాలని చెప్పారు. అదనంగా నిత్యావసర సరుకులు అవసరమైతే ఇండెంట్ పెట్టి తీసుకుని రావాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 5300 టార్చ్ లైట్లు చార్జింగ్ లైట్లు అందజేయడం జరిగిందన్నారు. దోమ తెరలు అడుగుతున్నారని, రెడ్ క్రాస్ ద్వారా అందిన రెండు వేల దోమ తెరలు ఇతర జిల్లాల నుండి వచ్చిన వెంటనే బాధితులకు అందించాలన్నారు.

**ప్రాథమిక పాఠశాలలకు సెలవు:-** జిల్లాలో వర్షాలు నేపథ్యంలో అన్ని ప్రాథమిక పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. అదేవిధంగా పునరావాస కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు సెలవులు కొనసాగించాలని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలలు శుక్రవారం (26.7.24) నుండి తరగతులు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. ఎస్. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, చింతూరు పిఓ కావూరు చైతన్య, పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూసైడ్‌కు ప్రయత్నించిన మహిళను కాపాడిన పోలీసులు



విశాఖ క్రైమ్, జూలై, 25, ప్రభాతవార్త

మానసిక రుగ్మత కారణంగా ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయత్నించిన మహిళను ప్రజల సహాయంతో పోలీసులు కాపాడారు. గురువారం అక్కయ్యపాలెంలో నివాసం ఉంటున్న ఒక మహిళ తన మానసిక రుగ్మత కారణముగా ఆత్మ హత్య చేసుకోవడానికి ఆర్కే బీచ్ ఏరియా వద్ద బీచ్ లోనికి ప్రమాదకరంగా వెళ్ళింది. దీంతో ప్రజలు గమనించి వెహికల్ చెకింగ్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులను కలిసి తక్షణం సదరు మహిళను నిలువరించి ఆత్మహత్య నుండి కాపాడారు . ఆమె మానసిక ఆరోగ్యం కోసం మెడిసన్స్ వాడుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు బాదితురాలికి కౌన్సిలింగ్ చేసి, తన భర్త కాటరాజు కి అప్పగించారు. తక్షణం స్పందించి, సకాలంలో బాదితురాలను ఆత్మహత్య చేసుకోకుండా కాపాడిన పోలీసు సిబ్బందిని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అభినందించారు.

## యుద్ధ వీరులను స్మరించుకుంటూ కాగడాలు, జాతీయ జెండాలతో శాంతి ర్యాలీ



దేవీపట్నం, జూలై, 25, ప్రభాతవార్త

పెనికిలపాడు,గ్రామం. మంటూరు. గ్రామపంచాయతీ. దేవిపట్నం. మండలం. పెద్ద భీంపల్లి.-2.R&R.కాలనీ నుండి,పెద్ద భీంపల్లి - 3.మడిపల్లి -2.కాలనీ, వరకు. "కార్గిల్ విజయ్ దివాస్ " 25, సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్గిల్ యుద్ధంలో అమరులైన యుద్ధ వీరులను స్మరించుకుంటూ కాగడాలతో మరియు జాతీయ జెండాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల,పెద్దలు. యువకులు, మరియు. NDA, కూటమి సభ్యులు. మరియు, భారతీయ జనతా పార్టీ. మండల, నాయకులు. మండల.అధ్యక్షులు. కారం. రామన్న.దొర. " .కుండ్ల,సాయిరామ్.రెడ్డి.' మండల ప్రధాన కార్యదర్శి'. నడిపూడి. గణపతి.రెడ్డి.' యువ, మోర్చా,మండల అధ్యక్షులు'. మండల కార్యదర్శిలు. శక్తి కేంద్ర ప్రముఖులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించండి

**ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి - ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి**

**పెందుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి**





విశాఖ క్రైమ్, జూలై, 25, ప్రభాతవార్త

సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. గురువారం ఆయన పెందుర్తి స్టేషన్ ను సందర్శించారు. ఈ సంసారబంగా పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు, స్టేషన్ ఆనుకొని ఉన్న ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, స్టేషన్ లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు.సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు . సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అలాగే సిబ్బందికి కుటుంబం , ఉద్యోగం పరమైన సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొన్నారు. కేసులను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు , సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఉన్న పూర్ణా మార్కెట్ వంటి ప్రాంతాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించి, తగు ఆదేశాలు జారీచేశారు.ఫిషింగ్ హార్బర్, పోర్టు ప్రాంతములు గల స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలన్నారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలన్నారు. , గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు .

## బక్కన్నపాలెం హుద్‌హుద్ లబ్ధిదారుల అవస్థలు పట్టవా..?

విశాఖపట్నం. జూలై 25, ప్రభాతవార్త

మా ఇళ్ళలో నీరు, కరెంట్ సదుపాయాలు లేక చాలా అవస్థలు పడుతున్న బక్కన్నపాలెం హుద్ హుద్ గృహాల లబ్ధిదారులు మధురవాడ వద్ద గల గత రెండువారాలునుంచి హుద్ హుద్ ఇల్లుల లబ్దిదారులు కాలనీలో నివసిస్తున్న నీరు కరెంట్ సౌకర్యం లేక కాలనిలో చెత్త, బాగా పెరిగిపోయిన మొక్కలతో దోమలు పాములు తిరగడంతో కాలనీవాసులు ప్లిలలు వృద్ధులతో నానా ఇబ్బందులు పడుతున్నారని ఎన్టీఆర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రమణ, ఆవేధన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కి, జీవీఎంసీ కమిషనర్, అధికారులు విద్యుత్ అధికారులు, కు కలిసి ప్రజలు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం అని ప్రజలకు కనీస వసతులు కల్పించాల్సిన బాద్యత కలిగిన అధికారులు చోద్యం చూస్తున్నారని తక్షణమే స్పందించి తాగు నీరు, కరెంట్ మౌలిక సదుపాయాలు కల్పించి కోరుతూ కాలనీ వాసులు మూడువ రోజు నిరసన ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, కె.చిన్నా రవికుమార్, గీత కీర్తి ప్రసన్న పరుశరామ్, బోగేష్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రజలకు పైపులైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయండి

**ఐ.ఓ.సి.ఎల్‌కు విశాఖ ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి**

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

విశాఖలోని ప్రజల గృహ అవసరాలను తీర్చడానికి పైపు లైన్ ద్వారా సురక్షిత విధానంలో గ్యాస్ సరఫరా చేయాలని విశాఖ ఎంపీ శ్రీ భరత్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) అధికారులకు విజ్ఞప్తి చేశారు. నోయడాలోని ఐఓసిఎల్ కార్యాలయంలో గురువారం ఆయన సంస్థ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ ఝా పైపులైన్ విభాగం డైరెక్టర్ సెంధిల్ కుమార్ లను కలిసి వివిధ అంశాలపై చర్చించారు. విశాఖలోని ప్రజల గృహ అవసరాకలు తగిన విధంగా పైపులైన్ ద్వారా గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే ఏపీలో వివిధ దశలలో ఉనన పైపు లైన్ ప్రాజెక్టులను కొనసాగించాలని కోరారు. కాకినాడ నుంచి శ్రీకాకుళం వరకు గ్యాస్ వైపు లైన్ ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన నేపథ్యంలో ఎమ్ శ్రీభరత్ ఐఓసిఎల్ అధికారులను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వీఎంఆర్డీఏ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయండి

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి భవనాలను అందుబాటులో కి తీసుకొని రావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ అదికారులను అదేశించారు. గురువారం సిరిపురం జంక్షన్లో వీఎంఆర్డీఏ నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలిచారు. ఈక్షేత్ర స్థాయి పర్యటనలో జాయింట్ కమిషనర్ రవీంద్ర కార్యదర్శి కీర్తి ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్ పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, ఎపీయుఐఎ ఎంఎల్ ప్రతినిధులు గుత్తేదారు ప్రతినిధి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి వీఎంఆర్డీఏ కార్యాలయపు సమావేశమందిరంలో వికెపిసిపిఐఆర్ సిబ్బందితో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని సంస్థ విధివిధనాలను క్షుణంగా అడిగితెలుసుకున్నారు.జాయింట్ డైరెక్టర్ శిల్పా ప్రణాళికాధికారులు సత్యనారాయణమూర్తి చైతన్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యంత్రాంగమంతా వరదసహాయక చర్యల్లోనే ..

చింతూరు జూలై 25 ప్రభాతవార్త

గోదావరి-శబరి నదులకు వరద పోటెత్తటంతో ఎపి ముఖ్యమంత్రి ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పాడేరు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం విలీన మండలాలకు తరలించారు.ఒక్కో మండలానికి ఒక్కో ఐఎయస్ అధికారితో పాటు యస్.డి.సి,ఇద్దరేసి తాశీల్దార్లను నియమించి వరద సహాయక చర్యలను సమీక్షిస్తున్నారు.జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ (ఐఎయస్)తో పాటు పాడేరు జేసి అభిషేక్‌గౌడ్(ఐఎయస్), అభిషేక్ (ఐఎయస్) పివో ఐటిడిఎ పాడేరు, సూరజ్‌గనోరె (ఐఎయస్) పివో ఐటిడిఎ రంపచోడవరం, ప్రశాంత్ కుమార్ (ఐఎయస్) రంపచోడవరం సబ్‌కలెక్టర్,ఇలా ఐదుగురు ఐఎయస్ అధికారులతో పాటు చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,నాలుగు మండలాలకు నలుగురు యస్.డిసిలు,మండలానికి ఇద్దరు తాశీల్దార్లు ఇలా పాడేరు జిల్లా నుండి అన్ని శాఖల ఉన్నతాధికారులు నాలుగు మండలాల్లో వాలిపోయారు.వరదలు ప్రారంభం కాగానే జిల్లా కలెక్టర్ క్రిందిస్థాయి అధికారులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ముందుకు కదులుతున్నారు.వారితో పాటు జిల్లా యస్.పి.ఆదేశాల మేరకు చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా (ఐపియస్)తో పాటు చింతూరు సిఐ గజేంద్రకుమార్, ఎటపాక సిఐ రామారావు, చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక యస్.ఐలు వారి సిబ్బంది వరదసహాయ చర్యల్లో పాల్గోంటున్నారు. కేవటం 52అడుగులు మాత్రమే గోదావరి నదికి వరద వచ్చి తగ్గినా మళ్ళీ భద్రాచలం వద్ద గురువారం నుండి గోదావరి వరద ఉధృతి పెరుగుతుంది. రహదారులన్ని నీట మునగటంతో ప్రత్యన్మయ రహదారులు, లాంచిలు, పడవలు, ట్రాక్టర్లల్లో ఐఎయస్ అధికారులు వరద సహాయక సామాగ్రితో పాటు నీటిపై ప్రయాణంలో వాడే జాకెట్ వేసుకోని ముంపు గ్రామాల ప్రజలకు అండగా మేమున్నాము అంటున్నారు. రహదారులన్ని నీటమునగటంతో కార్లుల వెళ్ళె పరిస్థితి లేదు.అవకాశం ఉన్న వరుకు కారులో, రోడ్డు మునిగినచోట ట్రాక్టర్‌లో, గ్రామాలు మునిగినచోట పడవల్లో తిరుగుతూ ప్రజాసేవలో ఐఎయస్ అధికారులు నిమగ్నమయ్యారు.ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆదుకోవటానికి ఇంతమంది అధికారులు తరలిరావటంతో ముంపు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండం, గోదావరి, శబరి నదులపై ఉన్న డ్యాములన్ని నిండుకుండాల మారటంతో ఆగష్టులో మరింత భారీ వరదలు రావచ్చు భయం మాత్రం ముంపు మండలాల ప్రజలను వెంటాడుతుంది. అయినా అధికారులు చేపడుతున్న చర్యలు, అలుపులేకుండా ముంపు గ్రామాల్లో ఐఎయస్ అధికారుల సేవలతో విలీన మండలాల ప్రజల్లో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చోరవ కొండతధైర్యం నింపడం సుభపరిణామం.

## నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం : జడ్పీ సీఈవో ఎం.పోలినాయుడు

విశాఖపట్నం,జూలై 25 ప్రభాతవార్త

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం.పోలినాయుడు తెలిపారు. జులై 27వ తేదీ ఉదయం 10.30గంటలకు జిల్లా పరిషత్ చైర్మ పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరుగుతుందని అన్నారు. సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పీసీఈవో విజ్ఞప్తి చేశారు.

## జివిఎంసి కమిషనర్‌ను వార్డులో పర్యటించాలని కోరిన విల్లూరి



జగదాంబ, జూలై 25, ప్రభాతవార్త

జివిఎంసి కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టిన సంపత్‌కుమార్ కు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి గురువారం కమిషనర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నిచ్చి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జివిఎంసి 33వ వార్డులో పలు సమస్యలు నెలకొన్నాయని వివరించారు. త్వరలో వార్డులో పర్యటించి త్రాగునీరు, వీధి దీపాలు,డ్రైనేజి సమస్యలు తదితర అంశాలపై దృష్టిసారించాలని కోరారు. అనంతరం చక్రవర్తి మాట్లాడుతూ సమర్ధుడైన కమిషనర్ సంపత్‌కుమార్ నేతృత్వంలో జివిఎంసి రూపురేఖలు మార్చుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

## ఈఎన్‌సీ, యూఎస్ నేవీ ఆధ్వర్యంలో ద్వైపాక్షిక చర్చలు



విశాఖపట్నం,జూలై 25 ప్రభాతవార్త

వైస్ అడ్మ్‌రాజేష్ పెంధార్కర్ యూఎస్ థర్డ్ ఫ్లీట్ కమాండర్ వైస్ అడ్మిన్ జాన్‌ఎఫ్‌జీ వేడ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఐఎన్ఎస్ భారత నావికాదళం పాల్గొన్నందుకు వైస్ అడ్మ్‌వేడ్ తన ప్రసంగం ను చేశారు. భారత నావికాదళం ద్వారా సూచించబడుతున్న తొలి నాయకత్వం భారత నావికాదళం, యుఎస్ నావికాదళాల మధ్య ఉన్నతస్థాయిలో స్నేహపూర్వ క చర్యను తీసుకువస్తాయని తెలియజేశారు. వీటి ముఖ్య సిద్ధాంతాలలో ఒకటిగా పర్యావరణ సారథ్యంపై యూఎస్ నేవీ యొక్క కొనసాగుతున్న దృష్టి పరస్పర ప్రయోజనాలకుసంబంధించిన సమస్యలపై సహకారం మరింత బలోపేతం చేయడానికి వివిధ సాంకేతిక సవాళ్లు ఈ చర్చలలో ఉంటాయని తెలిపారు.

## ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ ర్యాలీ



విశాఖపట్నం,జూలై 25 ప్రభాతవార్త

భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్గిల్ విజయోత్స వ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లా బీచ్‌రోడ్డులో గల అమరవీరుల స్థూపం వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ముఖ్య అతిధిగా పాల్గో న్నారు. ఆయన మాట్లాడుతూ 1999వ సంవత్స రంలో కార్గిల్ లోపా కిస్తాన్ దుశ్చర్యలకు పాల్పడిన సందర్భంలో జరిగిన యుద్ధంలో 527 మంది భారత సైనికులు అమరులై యుద్ధాన్ని గెలిపించడం జరిగిందని నేటికి 25సం.లు పూర్తి చేసుకున్న సందర్భంలో బిజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బీచ్‌రోడ్డులో ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ పాల్గోనడం సంతోషకరమైన విషయమని తెలిపారు. అమరులైన వీరుల కుటుంబాల సానుభూతి తెలియజేస్తూ అమరవీరుల ఆత్మశాంతి కలగాలని కాగడర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజేపి పార్వతిపురం జిల్లా ఇన్ఛార్జి ఎస్‌విఎస్ ప్రకాష్‌రెడ్డి, బిజేవైఎమ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఉప్పిలి వంశీ యాదవ్, బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.దామోదర్ యాదవ్, పొలిమేర శ్రీనివాసరావు, శ్రీరంగం దానేష్,బిజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, కోరాడ సాయి సుదర్శన్ పాల్గొన్నారు.

## ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ -సంత్రాగచ్చి మధ్య రిజర్వేషన్ లేని ప్రత్యేక రైలు

విశాఖపట్నం,జూలై 25 ప్రభాతవార్త

వర్షాలలో చిక్కుకుపోయిన ప్రయాణికుల సౌకర్యార్ధం ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుండి సంత్రాగచ్చికి ఒక వైపు అన్‌రిజర్వ్‌డ్ (రిజర్వేషన్‌లేకుండా) ప్రత్యేక రైలును నడపుతున్నట్లు రైల్వే నిర్ణయించింది. రైలు నెంబరు 02842 ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - సంత్రగచ్చి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుండి ఈ నెల 25 గురువారం 23.45 గంటలకు బయలుదేరుతుంది. మరుసటిరోజు 13.54 గంటలకు దువ్వాడ చేరుకుని 13.59 గంటలకు తిరిగి బయలుదేరుతుంది. సంత్రాగచ్చి 7గం.కు చేరుకుంటుంది. గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజ మండ్రి, సామర్లకోట, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళంరోడ్, పలాస, ఖుర్ధా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్ ,బాలాసోర్,ఖరగ్‌పూర్, గుండా సంత్రాగచ్చి చేరుకుంటుంది.

# పురిటిపెంటలో ఒకే రాత్రి రెండు చోరీలు

## - ప్రజలు బెంబేలు - బంగారం, వెండి, నగదు చోరీ



గజపతినగరం, జూలై 25 ప్రభాతవార్త : గజపతినగరం పోలీస స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు గజపతినగరం జంట గ్రామమైన పురిటిపెంట న్యూకాలనీలో బుధవారం రాత్రి రెండు వరుస దంగతనలు చోటు చేసుకున్నాయి. పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో గల పాత ఎంపిడీఓ ఆఫీస్ రోడ్‌లో నివాసముంటున్న గజపతినగరం గ్రంధాలయ లైబ్రేరియన్ పొందూరు స్వప్న ఇంటిలో చోరీ జరిగింది. ఇంటి యజమాని పొందూరు రాము, స్వప్న దంపతులు తాము కొత్తగా నిర్మించుకున్న ఇంటిలో బుధవారం రాత్రి నిద్రించి తెల్లవారుజామునే ఇంటికి వచ్చే సరికి తలుపులు తెరిచి బీరువాలు వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండడంతో ఆందోళనకు గురయాయరు ఆ తర్వాత లోపలికి వెళ్లే సరికి బీరువాలో దాచిన 8 తులాల బంగారం, ఐదు తులాల వెండి, 20 వేల రూపాయిలు నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. దీంతో గజపతినగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే పురిటపెంట న్యూకాలనీలో డాక్టర్ కృష్ణారావు హాస్పిటల్‌కు సమీపంలో గల ముద్రగడ గౌరి అనే యజమాని ఇంటిలో మరో చోరీ జరిగింది. క్రింద ఇంటిలో రేడియో మెకానిక్ షాపు నడుపుకుంటూ పై ఇంట్లో నివాసం ఉంటున్న ముద్రగడ గౌరీ బుధవారం రాత్రి వర్షంలో తడిసి వచ్చి తన చేతికి ఉన్న రెండు ఉంగరాలు, 15 వేలు నగదు షాపులో గల నగదు కౌంటర్‌లో దాచాడు. తెల్లవారుజామున క్రిందకు వచ్చి షాపు తెరిచేందుకు రాగా తలుపులు తెరిచి ఉండడంతో లబోదిబోమన్నాడు. కౌంటర్లో దాచిన తులం పావు బంగారు ఉంగరాలు 10వేల నగదు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుల మేరకు గజపతినగరం సిఐ ప్రభాకర్‌రావు ఎస్ఐ యు.మహేష్ విజయనగరం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించారు. కేసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. చోరీ జరిగిన సంఘటన స్థలాలు వద్దకు వెళ్లి ఫింగర్ ప్రింట్‌లను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ కేసులను త్వరిత గతిన ఛేదించి దొంగలను పట్టుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు.

# బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



గరివిడి, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని చుక్కవలస ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మండల అధికారుల బృందం మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా నిర్వహించే గ్రామ సందర్శనలో విద్యార్థినిలకు వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బాలికలు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యం, ఆహారం, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మండల అభివృద్ధి అధికార గవర మధుసూనరావు, తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ప్రత్యేక అధికారి వై.వి.రమణ, సిడిపిఒ ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి నిల్వలు స్థితిగతుల పరిశీలన



మక్కువ, జూలై 25 ప్రభాతవార్త : వెంగళరాయ జలాశయం నుంచి ఆయకట్టు దారులకు సాగునీరు ఈ నెల 31వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేతు మీదుగా విడుదల చేయడానికి ముహూర్తం నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు స్థితి, గతులు ప్రాజెక్టులో నీటి నిల్వలు, స్థల పరిశీలన నిమిత్తం మక్కువ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గుల్ల వెణుగోపాల్ నాయుడు పరిశీలించారు. జలవనరులశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాజాన అప్పలనాయుడు సమక్షంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ద్వారపురెడ్డి సురేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొని సాగునీరు విడుదలకు కావాల్సిన సన్నాహాలు చర్చించడం జరిగింది. ఈ సాగునీటి విడుదల కార్యక్రమానికి మక్కువ మండల అన్ని పంచాయతీల రైతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అమోఘం



కొత్తవలస, జూలై 25 ప్రభాతవార్త : మానవ సేవే మాదవ సేవగా జగదీష్‌బాబు సేవలు అమోఘమని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి అన్నారు. గురువారం మంగళపాలెంలో శ్రీ గురుదేవ చారిటుబుల్ ట్రస్టు సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేస్తే మానవ జన్మతో దేవుడా తోడుతో సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయాలు, పోఇయో కాలిపర్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో వంద మంది అంధులకు పెన్షన్, వృద్ధులకు రేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కారక్రమంలో ట్రస్టు బృందం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



నెల్లిమర్ల, జూలై 25 ప్రభాతవార్త : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి వి.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని పారసాం గ్రామంలో గురువారం జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్నత పాఠశాలను, అంగన్‌వాడీ సెంటర్‌ను, రేషన్ డిపోను, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్యాన్ని, తాగు నీటి సరఫరా పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసి సంగంరెడ్డి జగన్నాథం,ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ డి.ధర్మరాజులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బంగారం, నగదు చోరీ

బొబ్బిలి, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని గొర్లె సీతారంపురం గ్రామంలో నగదు బంగారం చోరీ చేసినట్లు సి.ఐ నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గొర్లె సీతారాంపుం గ్రామంలో నివసిస్తున్న జలుమూరి బాస్కరరావు ఇంటిలో పొదుపు చేసుకున్న 80 వేలు నగదు ఎనిమిది తులాల బంగారం చోరీ జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నాగేశ్వరరావు తన సిబ్బంది గొరె సీతారాపురం గ్రామం క్లూస్ టీం తీసుకుని వెళ్ళారు. 80 మంది వ్యక్తులకు వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు. గతంలో ఇందే గ్రామంఓ రెండుసార్లు చోరీ జరిగినట్లు ఆయన తెఇయజేశారు. దీనిపిఐ పూర్తిస్థాయి దర్యాప్తు చేసి దోషులను శిక్షిస్తామని తెలియజేశారు.

# మంత్రి చొరవతో జంగిల్ క్లియర్స్‌కు నిధులు



పాచిపెంట, జూలై 25 ప్రభాతవార్త : మండలంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో కర్రివలస ఆనకట్ట ఎడమ కాలువలో పూడికతీతలు జంగిల్ క్లియరెన్స్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి 4.7 లక్షలు రూపాయలు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కేటాయించార న్నారు. పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్‌తో పాటు మోసూరు గ్రామానికి చెందిన రైతు కూలీలు సి.హెచ్.కనక పలువురు రైతులన్న ఆమెకు అభినందనలు తెలిపారు. నిధులు మంజూరు చేసి కాలువ పనులు క్లియరెన్స్ చేయడం హర్షదాయకమన్నారు. గత మూడు రోజులుగా పూడికలతీతతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నారు. అమ్మవలస, కోనవలస, విశ్వనాథపురం, మందాడవలస చెరుకుపల్లి తదితర రైతులకు ఊబాలు చేపట్టేందుకు అనువుగా ఉంటుంది.

# మంత్రి సంధ్యారాణిపై ఆరోపణలు తగదు



సాలూరు, జూలై 25 ప్రభాతవార్త : ఏకలవ్య పాఠశాలలో ఉపాధి కోల్పోయిన వారిలో అత్యధికులు గిరిజనులు ఉన్నప్పటికీ వారిని పక్కన పెట్టి గిరిజనేతరులను తీసుకున్నారని మహిళ, శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణిపై కొందరు గిరిజన సంఘాల నాకులు చేసిన ఆరోపణలలో నిజం లేదని గిరిజన నాయకుడు కోట లక్ష్మణరావు స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ 2014 టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు హయాంలో రాష్ట్రం మొత్తం 27 ఏకలవ్య పాఠశాలలు మంజూరు చేసి ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏ విధమైన టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. ఈ అంశాన్ని మంత్రి సంధ్యారాణి ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్ళానున్నారు. ఇది ఇలా ఉంటే గిరిజన సంఘాల నాయకులు మంత్రిని విమర్శించడం సరికాదని దీనిని త్రీవంగా ఖండిస్తున్నామన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం



రామభద్రపురం, జూలై 25 ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని రామభద్రపురం కార్యదర్శి బలస శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో గురువారం రామభద్రపురం కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్ల కేటాయించినట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రపంచ బ్యాంకు దగ్గర అమరావతి నిర్మానానికి అప్పు చేసేందుకు బడ్జెట్ అనుమతి ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులు, రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని రంగాలకు ప్రాధాన్యత తగ్గించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, చినరాజు, నాగరాజు పాల్గొన్నారు.

# రామారావుకు జ్యోతిష్య భూషణ్ అవార్డు



శృంగవరపుకోట, జూలై 25 ప్రభాతవార్త : ఎస్.కోట పట్టణానికి చెందిన జ్యోతిష్యులు డాక్టర ధ్రువ రామారావుఉక అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల తమినాడులో ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్ స్పిరిట్యుయల్ అస్ట్రాలేజర్ వెల్ఫేర్ ట్రస్టు నిర్వహించిన ఒక కార్యక్రమంలో ధ్రువ రామారావుకు జ్యోతిష్య భూషణ్, అచార్య బిరుదులతో అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు. తమిళనాడు రాష్ట్రంలో జ్యోతిష్య పండితులు, బహు గ్రంధ కర్తలు, మహానుభావులు చేతుల మీదుగా రామారావు బిరుదులను అందించడం విశేషం. అరుదైన గౌరవం దక్కడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు కంపెనీ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

### చంద్రబాబు సమర్థతతోనే

# రాజధాని అమరావతికి బడ్జెట్‌లో కేటాయింపులు



విజయనగరం, జూలై 25 ప్రభాతవార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అభివృద్ధి చేసే విధంగా కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని గంట్యాడ మండల తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు కొండపల్లి బాస్కరనాయుడు అన్నారు. తమ అధినేత చంద్రబాబు సమర్థతతోనే కేంద్రం నిధులను కేటాయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తెలుగుదేశం పార్టీలతో సాధ్యమన్నారు.

# మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వితరణ



కురుపాం, జూలై 25 ప్రభాతవార్త : విశాఖకు చెందిన మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష రూపాల విలువైన కంప్యూటర్ ఇతర సామాగ్రి విరాళంగా అంద జేశారు. గురువారం మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో మేనేజింగ్ డైరెక్టర డాక్టర్ వి.మురళీకృష్ణ ప్రధానోపాధ్యాఉలు తోట శంకరరావుకి ల్యేప్‌టాప్, ప్రింటర్, ఇన్వెర్టర్ అందజేశారు. కురుపాం గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకున్న మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి గతంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. డాక్టర్ మురళీకృష్ణ తండ్రి డాక్టర్ వి.సీతారామస్వామి కురుపాం పాఠశాల పూర్వ విద్యార్థి ఆయన పదోతరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థికి 10 వేల రూపాలు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఈస్ట్ క్రైమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సొండి ఆదాం, కురుపాం పాఠశాల దాతల కమిటీ అధ్యక్షుడు బెహరా దివాకర్, రిటైర్డ్ ప్రదానోపాధ్యాయులు పల్ల సింహచలంనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పశువులశాలలో విద్యాబోధన

గరుగుబిల్లి, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని కారివలస, సీమల వానివలస అత్యంత దయనీయంగా తయారయ్యాయి. గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో కారివలస పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు గురువారం పశువులశాలలో బోదన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాగూరు ఎంపిటిసి సభ్యుడు ద్వారపురెడ్డి సత్యనారాయణ పలుమార్లు ఎంఈఒ, ఎంపిడివోలు దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే శివ్వాం పంచాయతీ మధుర సీమలవానివలస గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 15 మంది విద్యార్థులు ఉన్నారు. వీరంతా గిరిజన విద్యార్థులే. పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉంటూ శ్లాబ్ దిగు బాఘం ఉన్న సిమ్మెంటు పెచ్చులు పడి స్లాబ్ గజాలు కనబడుతున్నాయి. వర్షకాలంలో ఎప్పడు స్లాబ్ పెచ్చలు పడి విద్యార్థులకు ప్రమాదం సంభవిస్తాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల ప్రమాదవశాత్తూ కూలితే ఎవరు బాధ్యత వహిస్తారని నాగూరు ఎంపిటిసి సభ్యుధు ప్రశ్నించారు. మండలంలో ఎంఈఓ అక్రమాలపై రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, జూలై 25 ప్రభాతవార్త : అమరావతి సెక్రటేయట్‌లో గురువారం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా రెండు జిల్లాలకు అనుసంధానం చేసి వేగావతి నది మీద పారాది బ్రిడ్జి త్వరితగతిన పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయా లని ముఖ్యమంత్రిని కలిసి నివేదిత పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా బొబ్బిలి, తెర్లాం రోడ్డు, పినపెంకి, ఆకులకట్ట రోడ్డు మరమ్మతులకు కూడా నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన వినతిపత్రంలో సమర్పించడం జరిగింది.

# అంటువ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



చీపురుపల్లి, జూలై 25 ప్రభాతవార్త : వర్షకాలం కారణంగా అంటువ్యాధులు ప్రబల కుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి యడ్ల ఝాన్సీ ప్రజలను కోరారు. జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు గురువారం చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో వెంకటేశ్వరనగర్, కుమ్మరి కానీ, హడ్కో పంచాయతీ సిబ్బందితో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో దోమల నివారణ కోసం మలాథిన్స్ స్ప్రేయింగ్ జరిపించారు. కాలనీ ప్రాంతాల్లో ఎక్కడ మురుగునీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

# చంద్రబాబును కలిసిన అశోక్ గజపతిరాజు





విజయనగరం, జులై 25 ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు సీఎం చంద్రబాబు నాయుడిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొద్దిసేపు ఆయనతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం అశోక్ గజపతి రాజు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడిని ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఈ భేటీలో ఇరువురూ పలు అంశాలపై చర్చించారు. పలువురు మంత్రులతో పాటు శాసనసభ్యులు రఘు రామ కృష్ణంరాజు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు, విజయనగరం టీడీపీ నాయకులు పూసపాటి రాజేష్ వర్మ తదితరులు కూడా అశోక్ గజపతి రాజు వెంట ఉన్నారు.

# కాలువలు కోతకు గురికాకుండా చూడాలి : కలెక్టర్



గరుగుబిల్లి, జూలై 27 ప్రభాతవార్త : తోటపల్లి ప్రాజెక్టు రక్షణ కట్టలు, ప్రదాన కాలువలు కోతకు గురికాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ జలవనరులశాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సర్దార్ గౌతు లచ్చన్న తోట పల్లి బ్యారేజ్ ప్రాజెక్టు ప్రదాన కుడికాలువ, స్పిల్‌వే రెగ్యులేటరీ నీటి ప్రవాహ స్థాయిని గురువారం పరిశీలించారు. తోటపల్లి ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వద్ద మిషనరీ కాంపోనెంట్స్ సాగు విడుదల చేసి గేటులను చూశారు. తదితర విషయాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి కాల్వ పనులకు సక్రమంగా నిధులు వినియోగానికి తగిన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర రఘు, జెఈ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన చీఫ్ విప్‌గా నాగమాధవికి పదవి పట్ల హర్షం



నెల్లిమర్ల, జూలై 25 ప్రభాతవార్త : జనసేన పార్టీ చీఫ్ విప్‌గా నెల్లిమర్ల ఎంఎల్ఎ లోకం నాగమాధవికి పదవి లభించడం పట్ల టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖం, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యాధికారులైన ఎంఎల్ఎ నాగమాధవి సమర్థత గల నాయకురాలని, ఈ పదవి ద్వారా నెల్లిమర్ల నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు,అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, పోలుబోతు సత్యనారాయణ,కాళ్ల సత్యవతి,గేదెల మహేష్, జనసేన నాయకుడు నల్లి బంగారు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ మాధవరెడ్డి ఆకస్మిక సందర్శన

మక్కువ, జూలై 25 ప్రభాతవార్త : మక్కువ పోలీస్టేషన్‌ను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి గురువారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను రికార్డులను పరిశీలించారు.

# కౌలు రైతులకు సిసిఆర్‌పి కార్డులు మంజూరు



దత్తిరాజేరు, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని కన్నాం గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా కౌలు రైతులకు తహశీల్దార్ సుదర్శనరావు సర్పంచ్ సన్యాసిరావు చేతుల మీదుగా సిసి ఆర్పీ కార్డులు రైతులకు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. కౌలు రైతులకు కూడా బ్యాంకు లోన్లు ఎరువులు పురుగు మందులు రైతుభరోసా పథకం కూడా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, విఆర్ఒ సత్యవతి పాల్గొన్నారు.

# మూడున్నర కేజీల గంజాయి పట్టివేత



పాచిపెంట, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని జాతీ రహదారి పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద బుధవారం ఒడిశా రాష్ట్రం నుంచి సాలూరు వైపు అక్రమంగా గంజాయిని తరలిస్తుండగా వాహన తనీఖీల్లో మూడున్నర కేజీలు గంజాయిని పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరూ వ్యక్తులు ఒడిసా రాష్ట్రానికి చెందిన ఒకరు ఉత్తరప్రదేశ్‌కి చెందిన మరోక వ్యక్తి నుంచి గంజాయి స్వాదీనం పరుచుకుని వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

# గనివాడలో గ్రామ సందర్శనలో పాల్గొన్న నోడల్ అధికారి



లక్కవరపుకోట, జూలై 25 ప్రభాతవార్త : మండలంలోని గనివాడ గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, ఎమ్మార్వో ప్రసాదరావు, ఎంపిడిఒ రూపేస్, స్థానిక టిడిపి నాకులు, ఎంఇఒ, ఏఈ ఎలక్ట్రికల్ పిఆర్ ఏఈ ఇరిగేషన్ ఏఈ, ఎపిఎం ఏపివో, సిహెచ్‌సి డాక్టర్ వెటర్నరీ డాక్టర్, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, మాజీ ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి పాఠశాలను అంగన్వాడీని సందర్శించి స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నభోజనంపై పరిశీలించి వారితో కలిసి భోజనం అధికారులు చేశారు.

### ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన

# పిల్లా విజయ్‌కుమార్, అవనాపు విజయ్



విజయనగరం, జూలై 25 ప్రభాతవార్త : నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీని గురువారం టీడీపీ నాయకులు పిల్లా విజయ్ కుమార్, అవనాపు విజయ్‌లు ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్కరించి అభినందనలు తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించాలని, విజయ నగరాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల భారి నుండి యువతను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు రైతు చంటి, సతీష్, గంట్రేటి శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన వీరజవాన్‌లకు కాగడాలతో నిరసన



**కోటబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త :**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరులైన వీరజవాన్లకు మద్ధతుగా గురువారం రైతు బజారు నుంచి ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు పార్కు వరకు మాజీ సైనికాధికారి మెట్ట మన్మధరావు ఆధ్వర్యంలో పలువరు మాజీ సైనికులు, గ్రామపెద్దలతో కలిసి కాగడ (కొవ్వొత్తులు) ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికాధికారి మన్మధరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ఎంతో మంది సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారని, అలాంటి వారికి మద్ధతుగా ఈ రోజు నివాళులర్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్, మాజీ సైనికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**వీరఘట్టం, జూలై 25 ప్రభాతవార్త :**

వీరఘట్టం పట్టణంలో ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ, చెట్లు తొలగించుట, ఇతర పనుల నిమిత్తం ఈ నెల 26వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.జి.కె.మూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. కావున వీరఘట్టం పట్టణ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దయచేసి విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## పాతపట్నం ప్రాంతంలో దొంగలతో బేజారు

### - జోరుగా వ్యవసాయ మోటార్లు అపహరణ
### - నిందితులను త్వరగా పట్టుకోవాలని రైతుల వేడుకోలు



**పాతపట్నం, జూలై 25 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలంలో దొంగలు పెట్రేగిపోతున్నారు. నిన్న మొన్నటి వరకు దేవాలయాల్లో దొంగతనాలకు తెగబడిన చోరులు గత నెల రోజులుగా తమ పంథా మార్చినట్టున్నారు. ఉపాధి రైతులు వ్యవసాయానికి నీరు పెట్టేందుకు ఉపయోగించే విలువైన విద్యుత్ మోటార్లను పొలాల నుంచి అపహరిస్తున్నారు. ఎప్పుడు ఎవరి మోటారు పోతుందన్న భయంతో మండలంలోని కొరసవాడ, కాగువాడ, హిరమండలం మండలంలోని గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. నెల రోజుల వ్యవధిలో సుమారు ఐదు లక్షల రూపాయల విలువ కలిగిన వ్యవసాయ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు. కాగువాడ గ్రామానికి చెందిన గణపతి ఆదినారాయణ, గణపతి మురళి అనే రైతులకు చెందిన టూపేస్ మోటార్లు, కొరసవాడ గ్రామానికి చెందిన బుగత తేజేశ్వరరావు, కర్రి రామదాసు, అమర రవి, గణపతి పాపినాయుడు, గణపతి గురింనాయుడు, మడ్డు అన్నంనాయుడులతో పాటు మరికొంత మంది రైతులకు చెందినమోటార్లు గత నెల రోజుల వ్యవధిలో చోరీకి గురైనట్లు ఆయా గ్రామాల రైతులు విలేకర్ల వద్ద వెల్లడించారు. ఇదిలా ఉండగా మరో వైపు ఇంటి ఆరుబయట పార్కింగ్‌లో ఉన్న మోటార్ బైకులు, సైకిళ్లను కూడా దొంగలు చాలా సులువగా అపహరిస్తున్నారు. దీనిపై ఇటీవల పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దొంగలను త్వరగా పట్టుకుని మా మోటార్లను రికవరీ చేయాలని రైతులు కోరుతున్నారు.

## రైతు సేవా భవనంలో రైతులకు ఎరువులు పంపిణీ



**నరసన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :**

నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో గురువారం నూతన రైతు సేవా భవనంలో రైతులకు ఎరువులు (డీఎపి) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కూటమి నాయకులు లుకలాపు రంజిత్‌కుమార్, రాడ శ్రీనివాసరావు, కలవల ఆనందరావు, వెలుగు శ్రీరాములు, రుక్కు శ్రీరామ్మూర్తి, రాడ సుహాసిని, రైతులు బాలయ్య, పద్దాన రామారావు, స్థానిక సర్పంచ్ ప్రతినిది, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ గోడౌన్ ఉద్యోగాలు కల్పించండి



**కంచిలి, జూలై 25 ప్రభాతవార్త :**

కంచిలి వ్యవసాయ మార్కెట్‌యార్డులో గల ఫుడ్ కార్పొరేషన్ గొడౌన్‌లో సరుకులు ఎగుమతి, దిగుమతు లకు కళాశీ ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర మత్స్యకార వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిన రామారావు, మద్దిల భాస్కరరావు, దుబ్బ రామయ్యలు కోరారు. కంచిలి పంచాయతీలో కొంత మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి కళాశీ ఉద్యోగాలు కల్పిస్తే వారికి జీవనాధారం అవుతుందన్నారు.

## ఒరిగిన విద్యుత్ స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం!



**రాజాం, జూలై 25 ప్రభాతవార్త :**

రాజాం పురపాలక సంఘం పరిధి కొండంపేట నుంచి బుచ్చంపేట వెళ్లే రహదారిలో వర్షాలు కారణంగా విద్యుత్ స్తంభం ఒరిగిపోయింది. వర్షాల ప్రభావంతో భూమి తడవడంతో ఈ విద్యుత్ స్తంభం ఎప్పుడైనా పడి పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారి వెంబడి ప్రముఖ సంస్థలకు చెందిన విద్యార్థులు, స్థానికులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే చుట్టుప్రక్కల పొలాలు ఉండడంతో రైతులు కూడా పంట పొలాల్లో వరినాట్లుకు సిద్ధం అవుతుండడంతో ఈ స్తంభం పడి ఎటువంటి పెను ప్రమాదం సంభవిస్తుందో ననే భయంతో రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులకు సమాచారం తెలియపర్చినా ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్లేదు. ఈ తీరుపై స్థానికులు విద్యుత్ అధికారులపై విరుచుకుపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఒరిగిపోతున్న స్తంభాన్ని సరి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### తొలి తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ ఇకోజెన్‌ను
## విడుదల చేసిన హిందూస్థాన్ జింక్

**గార, జూలై 25 ప్రభాతవార్త :**

హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ భారతదేశపు అతిపెద్ద మరియు ప్రపంచంలో రెండవ అతిపెద్ద సమీకృత జింక్ ఉత్పత్తిదారు ఇకోజెన్, దీని తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ బ్రాండ్‌ను ఈరోజు విడుదల చేసింది. ఎస్అండ్‌పి అంతర్జాతీయ సిఎస్ఎ ప్రకారం ప్రపంచంలోనే అత్యంత సుస్థిరమైన లోహాలు మరియు మైనింగ్ కంపెనీగా గుర్తించబడిన కంపెనీ ఆసియాలో మొదటి తక్కువ కార్బన్ గ్రీన్ జింక్ ఆఫరింగ్‌ను తమ కస్టమర్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా అందిస్తోంది. స్టీల్, మౌలిక సదుపాయాలు, ఆటోమోటివ్ మరియు పునరుత్పాదక శక్తి వంటి సన్‌రైజ్ రంగాలు, ఎలక్ట్రానిక్స్, హైటెక్ తయారీ, ఎనర్జీ నిల్వ, డిఫెన్స్ ఎలక్ట్రిక్ సంచారం వంటి రంగాల్లో దీని పాత్ర కీలకమైనది.ఇకోజెన్ తమ కార్యకలాపాలను డీకార్బోనైజ్ చేయడానికి మరియు తమ కస్టమర్స్‌కు సాటిలేని పోటీ ప్రయోజాన్ని కేటాయించడానికి తమ కస్టమర్స్‌కు మరింత సుస్థిరమైన ఎంపికలకు అందజేయడానికి హిందూస్థాన్ జింక్ వారి నిబద్ధతను చూపిస్తోంది.

## అప్పల అగ్రహారం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం



**సంతకవిటి, జూలై 25 ప్రభాతవార్త :**

మండలంలో గురువారం అప్పల అగ్ర హారం గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది. బి.సుధాకర్ నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో స్కూల్స్, అంగన్వాడీ సెంటర్స్, ఎఫ్‌పి షాప్స్ విజిట్ చేయడమైంది. పాఠ్య పుస్తకాలు చూసిన వెంటనే దారాళంగా చదివే విధంగా విద్యార్థులు ఉండాలని చెప్పారు. ఇంగ్లీష్ పుస్తకాలు కూడా చదివే విధంగా ఉండాలని సూచించారు. నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహాశీల్దార్, మండలస్థాయి అధికారులు, గ్రామపెద్దలు, గ్రామ కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### సంతోషం వీధి ఖాళీ స్థలం
## కళ్యాణమండపానికి కేటాయించండి



**ఇచ్ఛాపురం, జూలై 25 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 18వ వార్డు సంతోషంవీధిలో ఉన్న ఖాళీస్థలాన్ని కళ్యాణ మండపం నిర్మాణం కోసం కేటాయించాలని వార్డుకు చెందిన చిడి పోతు పితాంబర్‌రెడ్డి, గిన్ని సీతయ్యరెడ్డి, వాసు, చిడిపోతు భీమయ్య, దేవరాజు తదితరులు కోరారు. ఈ మేరకు తహాశీల్దార్ మరియు మున్సిపల్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. భిర్లంగి రోడ్డు సమీపంలో 36 సెంట్ల ఖాళీ స్థలం సంతోషం వీధి వినాయక యువజన సంఘం పేరుతో కేటాయించారని చెప్పారు. ప్రస్తుత స్థలంలో మురికినీటి శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసిందని దీని వల్ల ఇబ్బందులు ఎదురౌతాయని సదరు కర్మాగారాన్ని వేరే చోట నిర్మించాలని కోరారు.

## ప్రైవేట్ స్కూళ్లకు కూడా తల్లికి వందనం వర్తిస్తోంది



**మెళియాపుట్టి, జూలై 25 ప్రభాతవార్త :**

పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రైవేటు విద్యాసంస్థలకు కూడా తల్లికి వందనం వర్తిస్తుందని విద్యాశాఖామంత్రి నారా లోకేష్ శాసనమండలి సమావేశంలో ప్రకటించడం హర్షదాయకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నడపబడుతున్న బడ్జెట్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ఎంతో మేలు చేసినట్లు అయ్యిందని అలాగే బడ్జెట్ స్కూల్ మనుగడకు ఎంతో మేలు కాగలదని మెళియాపుట్టి మండలంలో గల ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్‌లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రైవేటు సంస్థల కరస్పాండెంట్లు జెజెఎస్ ప్రతాప్, కలమట శేఖర్, నల్ల కాంతం, చిన్నికృష్ణ, సుగ్గు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

### - టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల



**టెక్కలి, జూలై 25 ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని టెక్కలి జూని యర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల తెలిపారు. బుధవారం టెక్కలి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాఖ కూడలి వద్ద, జాతీయ రహదారి కూడలి మరియు జగతిమెట్ట కూడలిలో ఆయన న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహన దారుడు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో టెక్కలి ప్యానెల్ న్యాయవాది పి.మధుబాబు, న్యాయవాది పి.ఆనందరావు, టెక్కలి పట్టణ ఎస్సై వి.వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆముదాలవలస, జూలై 25 ప్రభాతవార్త :**

సరుబుజ్జిలి మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో 26వ తేదీ శుక్రవారం 11 కెవి రొట్టవలస పీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేయబడును, ఈ మేరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. రొట్టవలస, పాలవలస, కొండవలస, పెద్దపాలెం, వెంకటాపురం, పురుషోత్తపురం, అలమజీపేట పరిధిలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడుతుందని, ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.బయ్యనాయుడు తెలిపారు.

## కేజీబీవీ హాస్టల్‌కు త్రాగునీరు అందించిన రమణమూర్తి



**సంతబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త :**

ఏదైనా అవసరం ఉందని చెబితే నేనున్నానంటూ ముందుకొచ్చి వారిలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన తంగి రమణ మూర్తి ఒకరు. సామాజిక కార్యకర్త, తెలుగుదేశంపార్టీకి క్రియాశీలక నాయకుడైన రమణమూర్తి మండల కేంద్రం సంతబొమ్మాళిలో నిర్వహిస్తున్న కస్తూరిభా బాలికల వసతి గృహంలో ఇటీవల తాగునీటి ఇబ్బందులు వచ్చాయి. ఉన్న ఒక్క బోరుబావి నీరు అందించకపోవడంతో ఈ పాఠశాలలో చదవుతున్న విద్యార్థినిల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం స్థానిక పాఠశాల సిబ్బంది ద్వారా రమణమూర్తి దృష్టికి రాగా సుమారు నెల రోజులక పైగా తన సొంత ట్యాంకర్ ద్వారా రోజు ఉదయం, సాయంత్రం ఉచితంగా నీటిని అందించారు. ఇటీవల వర్షాలు పడడంతో బోరుబావి నుంచి నీరు అందడంతో ప్రస్తుతం ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా నిలిపి వేశారు. కష్టకాలంలో రమణమూర్తి సాయం చేయడం వల్ల త్రాగునీటి సమస్య నెరవేరిందని పాఠశాల బాలికలు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## 27న జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

### - జిల్లా పరిషత్ సిఇఓ వెల్లడి

**శ్రీకాకుళం, జూలై 25 ప్రభాతవార్త :**

జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల 27న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీచేశారు. శనివారం 27న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటలకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 10 గంటలకు 2వ స్థాయి, 11 గంటలకు 4వ స్థాయి, మధ్యాహ్నం 12 గంటలకు 1వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు 7వ స్థాయి, 3 గంటలకు 6వ స్థాయి, సాయంత్రం 4 గంటలకు 3వ స్థాయి, సాయంత్రం 5 గంటలకు 5వ స్థాయి సంఘ సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## ఢిల్లీలో జరిగిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, జూలై 25 ప్రభాతవార్త :**

ఏపీలో వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులపై టీడీపీ దాడులు చేస్తుందని ఇటువంటి దుశ్చర్యలు ఆపడా నికి వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నాయకులందరితో పాటు పాత పట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయులతో సహా కలిసి పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాలు తనిఖీ చేసిన డిఇఓ



**కంచిలి, జూలై 25 ప్రభాతవార్త :**

కంచిలి గ్రామంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బగాది శాంతి గురువారం కిరాణా దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. కిరాణా దుకాణాల్లో కందిపప్పు కేజీ 160 రూపాయలకు అమ్మాలని యజమానులను ఆదేశించారు. 160 రూపాయల కన్నా ఎక్కువ అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఎస్‌డిటి కూర్మారావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరరావు

**పాతపట్నం, జూలై 25 ప్రభాతవార్త :**

రొంపివలస 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మరమ్మతులు మరియు చెట్లు తొలగింపు నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్కలి జి.శంకరరావు తెలిపారు. రొంపివలస, రొమదల, రౌతు లక్ష్మీపురం, రౌతుపురం, ఎఎస్‌కవిటి, చాకిపల్లి, బైదాలపురం, సీది, తీమర, తామర, సోద, గూడలు ఎస్ఎస్ మనుగు, నల్లబొంతు తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

శ్రీకాకుళం వార్త



### నూతన క్రిమినల్ చట్టాలు వ్యతిరేకిస్తూ
## బార్ అసోసియేషన్ విధులు బహిష్కరణ



**ఇచ్ఛాపురం, జూలై 25 ప్రభాతవార్త :**

ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ సభ్యులు నూత నంగా ప్రవేశపెట్టిన క్రిమినల్ చట్టాలను వ్యతిరేకిస్తూ రెండు రోజుల పాటు విధులను బహిష్కరిస్తున్నట్లు అధ్యక్షులు నందికి రమణయ్యరెడ్డి చెప్పారు. ఈ మేరకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్‌విఎస్ రంగారావు, ఆర్.దేవరాజురరెడ్డి, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, గిన్ని సీతయ్యరెడ్డి, మనోజ్‌కుమార్ సామంతో, తారక రామారావు, జీరు కామేష్‌రెడ్డి, ఎ.బైరాగిరెడ్డి, పి.సూర్యనారాయణ, కె.ప్రసాద్‌రెడ్డి, ఎస్.ఎన్.పాడి, వరలక్ష్మి, కాళీప్రసాద్ పాల్గొన్నారు.

### రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయింపుపై
## హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు



**పాతపట్నం, జూలై 25 ప్రభాతవార్త :**

2024-25 వార్షిక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయింపుపై పాతపట్నం నియోజకవర్గం కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాజధాని అమరావతి అజరామరంగా వెలుగొందాలని 15వేల కోట్లు నిధులు మంజూరు చేస్తూ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వెనుకబడిన జిల్లాలు ఉత్తరాంధ్ర 3 జిల్లాలు, రాయలసీమ 4 జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాకి కూడా విభజన చట్టం ప్రకారం వెనుకబడిన జిల్లాల నిధులు కేటాయిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సహకారం అందిస్తామని ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి పూర్తిస్థాయి సహకారం అందిస్తూ వెంటనే పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లు కురిపించింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్‌చార్జ్ డాక్టర్ సలాన శరత్‌కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, టీడీపీ మండల అధ్యక్షులు పైల బాబ్జీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు నక్క వెంకటరావు, మండల ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు గోకవలస అశోక్, కలమట భుజంగరావు, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



**కోటబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త :**

ప్రస్తుత వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరు గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఎస్‌బిఎం ఐఈసీ డిఎస్ కె.అమ్మోజీరావు, జేజేఎం కె.మురళీ మోహనరావులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సూచనల మేరకు డయేరియాపై మండలం తిలారి పంచాయతీలో కె.అమ్మాజీరావు, జెజెఎం కె.మురళీమోహనరావులు ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు హెచ్ఎం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, డయేరియాకు ముందు జాగ్రత్త తీసుకోవడం, కాచి చల్లార్చిన నీళ్లు తాగడం, బోజనం ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం, మలమూత్ర విసర్జించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, ఇంటి దగ్గర గుంతలో నీరు నిల్వ లేకుండా చూడడం, నీరు కలుషితం కాకుండా చూడడం, మురికి కాలువల్ని శుభ్రపర్చడం, వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా పాటించడం, దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మరుగుదొడ్లు వినియోగించుకోవడం, దానిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు
## మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



**కొత్తూరు, జూలై 25 ప్రభాతవార్త :**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొ నాలని మండల విద్యా శాఖాధికారులు సిహెచ్. గోవింద ఎన్.శ్రీనివాసరావులు సంయుక్తంగా అన్నారు. శుక్రవారం మండలంలోని వసప కెజిబివిలో జరిగిన శిక్ష సప్తహ్ నాలుగోరోజు సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో వీరిరువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాశాఖాధికారులు మాట్లా డుతూ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల జీవన నైపుణ్యాలు మెరుగు పడతాయని విద్యార్థులకు సూచించారు. శిక్ష సప్తాహ్ నాలుగో రోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో వసప కెజిబివి విద్యార్థినిలు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో వసప కెజిబివి ప్రిన్సిపాల్ రాధిక, కెజిబివి సిబ్బంది, ఎమ్మార్సీ డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ పాల్గొన్నారు.

## సరుకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలి

**కోటబొమ్మాళి, జూలై 25 ప్రభాతవార్త :**

దుకాణాల్లో విక్రయిస్తున్న కందిపప్పు, బియ్యంలలో నాణ్యత లోపించిన, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి విక్రయాలు జరిపినా చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి బి.శాంతిశ్రీ అన్నారు. గురువారం స్థానిక డిప్యూటీ తహాశీల్దార్ కె.రాముతో కలిసి కోటబొమ్మాళిలో గల పలు కిరాణా షాపులు, సూపర్ మార్కెట్‌లో కందిపప్పు, బియ్యంలలో నాణ్యతను పరిశీలించారు. ఇక్కడి నుంచి తరచూ తనిఖీలు నిర్వహిస్తామని వారన్నారు. ప్రతి దుకాణంలోనూ ధరల పట్టిక ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. అయితే కందిపప్పు ప్రభుత్వం రూ.151ల నుంచి 160 రూపాయలకే విక్రయాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అలాగే సోనామసూరిబియ్యం 55 రూపాయల నుంచి 49 రూపాయలకు, బిపిటి 52 రూపాయల నుంచి 48 రూపాయలకే విక్రయాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ విక్రయాలు సంబంధించి ధరలు వివరాలు వినియోగదారుడికి తెలిసే విధంగా ప్లెక్సీ రూపంలో దుకాణం ముందు ఏర్పాటు చేయాలని వారు వివరించారు. అలాగే పలు రైస్ మిల్లుల్లో బియ్యం నిల్వలను పరిశీలించారు.

## క్యాన్సర్ బాధితునికి రూ.10 వేలు అందజేత



**కంచిలి, జూలై 25 ప్రభాతవార్త :**

కర్తలి గ్రామానికి చెందిన బుడ్డెపు ప్రవీణ్ రక్త క్యాన్సర్‌తో బాధ పడుతూ వైజాగ్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నాడు. అతని వైద్యానికి 25లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెల్పడంతో విషయం తెలుసుకున్న ఉద్దానం సేవా సమితి సంస్థ ముందుకు వచ్చి 10వేలు తల్లికి అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో బి.కామేష్‌రెడ్డి, ఉద్దానం సేవా సమితి సంస్థ వ్యవస్థాపకుడు తారక్ మరియు టీమ్ సభ్యులు, కర్తలి గ్రామం పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.

26-7pg10exHMNWJQEBKT.qxdo/p:26-7pg10exHMNWJQEBKT.qxd 1/1/02 7:13 AM Page 1





## మహిళల ఆసియా కప్‌లో
# సెమీ బెర్త్‌లు ఖరారు

### నేటి సెమీస్‌లో భారత్-బంగ్లాదేశ్
### పాకిస్థాన్-శ్రీలంక మధ్య మ్యాచ్
### 28న అంతిమ పోరు

**ఢిల్లీ:** క్రికెట్ పిచ్‌పై మరోసారి అతిపెద్ద పోరుకు రంగం సిద్ధమైంది. చిరకాల ప్రత్యర్థుల మధ్య మరో పోరు జరుగబోతోంది. క్రికెట్ మైదానంలో ఫైనల్స్‌లో భారత్, పాకిస్థాన్‌లు మళ్లీ తలపడే ఛాన్స్ కన్పిస్తోంది. ఇప్పటికే టీమిండియా శ్రీలంక టూర్‌లో ఉంది. అంటే ప్రస్తుతం భారత్ నక్రికెట్ పురుషుల జట్టు ఉన్న దేశంలోనే మహిళల జట్టు కూడా పర్యటనలో ఉంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో తాజాగా సెమీస్‌కు బెర్తులు ఖరారయ్యాయి. గ్రూప్ ఏ సెమీస్ బెర్త్‌లు ఇప్పటికే ఫైనల్ కాగా, ఇప్పుడు గ్రూప్ బిలో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. ఈ టోర్నీ నుండి మలేసియా, థాయ్‌లాండ్ జట్లు నిష్క్రమించాయి. దీంతో గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, గ్రూప్ బిలో బంగ్లాదేశ్, శ్రీలంక సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈ నెల 26వ తేదీ నుండి సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు జరగనున్నాయి. మధ్యాహ్నం భారత్-బంగ్లాదేశ్‌కు, రాత్రి పాకిస్థాన్-శ్రీలంక జట్ల మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో గెలిచే జట్ల మధయ ఈ నెల 28వ తేదీన తుది పోరు జరగుతుంది. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్ మహిళల జట్టు తొలి సెమీ ఫైనల్ బాంగ్లాతో ఆడనుంది. ఇక నిదా దార్ నాయకత్వంలోని పాక్ జట్టు రెండో సెమీ ఫైనల్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఇప్పుడు భారత్, పాకిస్థాన్ మహిళల జట్టు తమ తమ సెమీ ఫైనల్ మ్యాచ్‌లను గెలిస్తే, ఈ నెల 28వ తేదీన జరిగే ఫైనల్‌లో వారి మధ్య మరో భీకర పోరు జరిగే పరిస్థితి ఏర్పడనుంది. ఇదే జరిగితే మరో 48 గంటల్లో టీమిండియా, పాక్ మధ్య రెండో సారి హై ఓల్టేజ్ మ్యాచ్‌లో తలపడే ఛాన్స్ ఉంటుంది. శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఈ నెల 19వ తేదీన తొలి పోరు జరిగింది. ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థితో జరిగిన తొలి మ్యాచ్ ఇదే. మహిళల ఆసికప్‌లో భారత్ మహిళా జట్టు పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి విజయంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు అన్నీ ముగిసిన తర్వాత ఇప్పుడు మహిళల ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు సెమీ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

## ఛాలెంజర్ మ్యాచ్‌కు సూపర్ కింగ్స్‌కు అర్హత

### 9 వికెట్ల తేడాతో న్యూయార్క్‌పై ఘన విజయం
### టోర్నీ నుండి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్



**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో టెక్సాస్ సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఈ మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ భీకర ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్‌తో గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఫాఫ్ మరో అర్ధ సెంచరీ బాదాడు. ఫలితంగా సూపర్ కింగ్స్ 9 వికెట్ల తేడాతో ఎంఐ న్యూయార్క్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ రషీద్ ఖాన్ 30 బంతుల్లో 55 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లతో మ ఎరుపు హాఫ్ సెంచరీతో చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఎంఐ ఇన్నింగ్స్‌లో రషీద్‌తో పాటు, మెనాంక్ పటేల్ 48 పరుగులు, షయాన్ జహంగీర్ 26 పరుగులతో మాత్రమే రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో స్టోయినిస్, ఆరోన్ హార్డీ చెరో 2 వికెట్లు పడగొట్టగా, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్, బ్రావో తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఒక మ ఓస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ కింగ్స్ ఓపెనర్లు డుప్లెసిస్ 72 పరుగులు, డెవాన్ కాన్వే 43 బంతుల్లో 51 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా సత్తా చాటడంతో 18.3 ఓవర్లలో వికెట్ నష్టానికి అలవోకగా విజయం సాధించింది. బంతితో రాణించిన ఆరోన్ హార్డీ బ్యాట్‌తోనూ 22 బంతుల్లో 40 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్సర్లుతో నాటౌట్‌గా రాణించాడు.

ఈ మ్యాచ్‌లో గెలుపుతో సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్‌కు అర్హత సాధించగా, ముంబై ఇండియన్స టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ నెల 26వ తేదీన క్వాలిఫయర్ మ్యాచ్‌లో వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టుతో సూపర్ కింగ్స్ ఛాలెంజర్ మ్యాచ్ ఆడుతుంది. క్వాలిఫయర్ విజేత, ఛాలెంజర్ గేమ్ విజేత జూలై 28వ తేదీన జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి.

## ఒలింపిక్స్‌లో స్పెయిన్ తొలి బోణీ



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో స్పెయిన్ తొలిసారిగా బోణీ కొట్టింది. అనధికారికంగా ప్రారంభమైన ఫుట్‌బాల్ పోటీలో స్పెయిన్ ఈ విజయం సాధించింది. ఇటీవలే యూరో కప్ గెలిచిన జోష్‌లో ఉన్న స్పెయిన్ తొలి మ్యాచ్‌తోనే ఖాతా తెరిచింది. పశ్చిమ పారిస్‌లో ఉన్న పార్క్‌డెస్ ప్రిన్సెస్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 2-1తో ఉజ్బెకిస్థాన్‌ను చిత్తు చేసింది. స్పెయిన్ ఫుట్‌బాలర్ మార్క్ పుబిల్ ఆట 29వ నిముషంలో గోల్ కొట్టి ఒలింపిక్స్‌లో తొలి గోల్ కొట్టిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇక సారథి లియోనల్ మెస్సీ లేకుండా ఒలింపిక్స్ ఆడుతున్న అర్జెంటీనా, మొరాకోతో మ్యాచ్‌ను 2-2తో డ్రా చేసుకుంది. న్యూజిలాండ్ 1-0తో గినియాపై నెగ్గింది. రగ్బీ సెవెన్స్‌లో ఆస్ట్రేలియా, అర్జెంటీనా, ఫిజీ, ఐర్లాండ్ విజయాలు నమోదు చేశాయి.

## ఐటీఆర్ గడువు పొడిగింపుల్లేవ్: ఐటి శాఖ క్లారిటీ

**న్యూఢిల్లీ, జులై 25:** ఐటీఆర్ రిటర్న్లు గడువుకు సంబంధించి చక్కర్లు కొడుతున్న ఫేక్ న్యూస్ ఆదాయపు పన్ను శాఖ క్లారిటీ ఇచ్చింది. ఐటిఆర్ ఇ-ఫైలింగ్ తేదీని ఆగస్టు 31 వరకు పొడిగించినట్లు ఓ వార్త క్లిప్పింగ్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమ వుతోంది. ఈ వార్త ఫేక్ అని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి ఐటిఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ జులై 31 అని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. "ఐటిఆర్ ఇ-ఫైలింగ్ తేదీ పొడిగింపునకు సంబంధించి సందేశ్ న్యూస్ పేరు తో న్యూస్ క్లిప్పింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నట్లు మాకు తెలిసింది. ఇది ఫేక్ న్యూస్. ఇన్‌కమ్ టాక్స్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ నుంచి వచ్చే అప్‌డేట్‌లను మాత్రమే అనుస రించాలని పన్ను చెల్లింపుదారులకు సూచిస్తున్నాం" అని వివ రించింది.



అదేవిధంగా ఆదాయపు పన్నురీఫండ్‌లకు సంబం ధించి చేస్తున్న స్కామ్ గురించి కూడా ఐటి శాఖ హెచ్చరిం చింది. 'తమ రీఫండ్ కోసం ఎదురుచూస్తున్న వారికి, ఒక కొత్త రకమైన స్కామ్ ఆందోళ నలు లేవనెత్తింది. టాక్స్ రీఫండ్ పేరుతో స్కామర్లు ఎస్ఎంఎస్‌లు, మెయిల్ పంపుతూ ట్యాక్స్ పేయర్స్ బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును హరించడానికి ప్రయత్నిస్తున్నారు' అని అప్రమత్తం చేసింది.

## ఐపిఒకు ఏకమ్స్ డ్రగ్స్..

**ముంబై, జులై 25:** ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపిఒ జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు కొనసాగుతుందని కంపెనీ గురువారం ప్రకటించింది. ఐపిఒలో షేరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని నిర్ణయిం చింది. రూ.680 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచనుంది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను కంపెనీ తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించు కోనున్నట్లు కంపెనీ తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని స్పష్టం చేసింది. పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ మార్కెట్ కేపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని సంస్థలు అంచనా వేశాయి.

## ఒలింపిక్స్‌లో భారత్ మహిళల శుభారంభం
### ఆర్చరీలో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత



**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మహిళ ఆర్చర్లు శుభారంభం చేశారు. టీమ్ ఈవెంట్‌లో అంకితా భవత, భజన్ కౌర్, దీపికా కుమారి త్రయంతో కూడిన భారత్ ఆర్చరీ జట్టు క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టింది. గురువారం జరిగిన ర్యాంకింగ్ రౌండ్ ఈవెంట్‌లో ఈ భారత్ ఆర్చర్ల త్రయం నాలుగో స్థానంలో నిలవడంతో నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ ఈవెంట్లలో భారత్ ఓవరాల్‌గా 1983 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. భారత్ బృందంలో తొలిసారి ఒలింపిక్స్‌లో భాగమైన యువ అర్చర్ అంకిత భకత్ అద్భుతమైన ప్రదర్శన కనపరచింది. అంకిత 666 పాయింట్లతో 11వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. అంకితతో పాటు, భజన్ కౌర్ 659 పాయింట్లు, దీపికా కుమారి 658 పాయింట్లుతో వరుసగా 22, 23 స్థానాల్లో నిలిచారు. ఇక సీడింగ్ నిర్ణయాత్మక ఈవెంట్‌లో కొరియా 2046 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చైనా 1996 పాయింటున్న, మెక్సికో 1986 పాయింట్లతో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

# నేడే విశ్వ క్రీడా సంబరం

### అంగరంగ వైభవంగా ఏర్పాట్లు
### ఒలింపిక్స్‌కు 117 మందితో భారత్‌నబలగం సిద్ధం
### పతకాల పంటపై ఇండియన్స్ ఆశలు



ఢిల్లీ: అత్యంత ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న విశ్వ క్రీడా సంరంభం పారిస్ ఒలింపిక్స్‌కు తెరలేచింది. పారిస్ వేదికగా జరుగుతున్న 33వ ఒలింపిక్స్ పోటీలను అంగరంగ వైభవంగా ప్రారంభించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 26వ తేదీన జరిగే ప్రారంభత్సవం తర్వాత పారిస్ ఒలింపిక్స్ క్రీడలు అధికారికంగా మొదలవుతాయి. అయితే సాకర్, రగ్బీ సెవెన్స్ పోటీలు మాత్రం ఈ నెల 25వ తేదీనే ఆరంభమయ్యాయి. స్పెయిన్-ఉజ్బెకిస్తాన్ మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌తో అంతర్జాతీయ ఆటల పండగ మొదలైంది. ఇక భారత్ విషయానికి వస్తేగత మూడేళ్లుగా ఇండియా క్రీడాకారులు ఏ లక్ష్యంతోనైతే సాధన చేస్తున్నారో, ఆ ప్రయత్నాలను పతకాల రూపంలో మార్చేందుకు సమయం ఆసన్నమైంది. నేడు ఆర్చరీలో పురుషుల, మహిళల వ్యక్తిగత రికర్వ్ ర్యాంకింగ్ రౌండ్‌తో భారత్ క్రీడాకారుల సమరానికి తెర లేస్తుంది. ర్యాకింగ్ రౌండ్‌లో ఆయా ఆర్చర్లు సాధించిన పాయింట్లు, ర్యాంక్ ఆధారంగానే ఆర్చరీ ప్రధాన పోటీల డ్రాను ఖరారు చేస్తారు కరోనా మహమ్మారి కారణ:గా 2020 టోక్యో ఒలింపిక్స్ ఒక ఏడాది వాయిదా పడి 2021లో జరగ్గా, భారత్ నుండి 18 క్రీడాంశాల్లో 17 మంది బరిలోకి దిగారు. ఇందులో ఒక స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి 7 పతకాలు దక్కించుకుని భారత్ క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శనను కనపరచారు. ఫలితంగా పతకాల పట్టికలో భారత్ 48వ ర్యాంక్‌లో నిలిచింది. మూడేళ్ల తదుపరి మళ్లీ పారిస్ వేదికగా ఒలింపిక్స్ వచ్చాయి. ఈ సారి ఈ ఒలింపిక్స్‌లో 16 క్రీడాంశాల్లో మొత్తం 117 మంది క్రీడాకారులు పోటీ పడుతున్నారు.

ఒలింపిక్స్ సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులపై ఏకంగ 470 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. అథ్లెటిక్స్‌లో అత్యధికంగా 29 మంది అర్హత సాధించగా, ఇందులో పురుషుల విభాగంలో 18 మంది, మహిళల విభాగంలో 11 మంది పోటీ పడుతున్నారు. అలాగే షూటిషూటింగ్‌లో 21 మంది తమ గురికి పదును పెట్టనున్నారు. ఇందులో పురుషుల విభాగంలో 10 మంది, మహిళల విభాగంలో 11 మంది పాల్గొంటున్నారు. హాకీలో 16 మంది అర్హత సాధించగా, వీరిలో పురుషుల విభాగం నుండి 16 మంది పోటీలోకి దిగుతున్నారు. టేబుల్ టెన్నిస్‌లో 8 మంది పోటీ పడుతుండగా, మహిళ విభాగంలో 4 గురు, పురుషుల విభాగం నుండి 4 గురు, బ్యాడింటన్‌లో 7 గురు అర్హత పొందగా, పురుషుల విభాగం నుండి 4 గురు, మహిళల విభాగంలో 3 గురు, ఆర్చరీలో 6 పాల్గొంటుండగా, పురుషుల విభాగం నుండి 3 గురు, మహిళల విభాగంలో 3 గురు, బాక్సింగ్‌లో 6 గురు అర్హత పొందగా, పురుషుల విభాగం నుండి 2, మహిళల విభాగం నుండి 4 గురు, రెజ్లింగ్ పోటీల్లో 6 గురు ఎంపిక కాగా, వీరిలో పురుషుల విభాగం నుండి ఒక్కరు, మహిళ విభాగంలో 5 గురు, స్విమ్మింగ్‌లో పురుషుల, మహిళల విభాగాల నుండి ఒక్కొక్కరు, సెలియింగ్‌లో ఇద్దరు పోటీలో ఉండగా, మహిళల, పురుషుల విభాగాలకు ఒక్కొక్కరు గోదాలోకి దిగుతున్నారు. ఇక ఈక్వేస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల్లో ఒక్కొక్కరు చొప్పున, టెన్నిస్‌లో 3 గురు ఎంపిక కాగా వీరంతా పురుషుల విభాగంలో, గోల్ఫ్ క్రీడలో పురుషుల విభాగం నుండి 4 పోటీపడుతున్నారు.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు




**ముంబై, జులై 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు, మూలధన లాభాలపై బడ్జెట్‌లో పన్ను ప్రతిపాదించడం వంటి కారణా లతో గురువారం ఉదయం భారీ నష్టాలతో సూచీలు ట్రేడింగ్‌ను ఆరంభించాయి. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులో అమ్మకాలు సూచీలను పడేయ గా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి స్టాక్స్ దన్నుగా నిలిచాయి. దీంతో భారీ నష్టాల నుంచి సూచీలు గట్టెక్కాయి. నిఫ్టీ 24,400 స్థాయిని నిలుపుకొంది. సెన్సెక్స్ గురువారం ఉదయం 79,542.11 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభ మైంది. ఆద్యంతం నష్టాల్లో కొనసాగిన ప్పటికీ, నష్టాలు క్రమంగా తగ్గుముఖం పడుతూ వచ్చాయి. చివరికి 109.08 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 80,039 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 7.40 పాయింట్ల నష్టంతో 24,406.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.17గా ఉంది. టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.22 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధర కాస్త తగ్గుముఖం పట్టింది. ఇన్నాళ్లూ ఔన్సు బంగారం ధర 2400 డాలర్లకుపైన ట్రేడవుతూ రాగా, ప్రస్తుతం 2371 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయంగా కస్టమ్స్ సుంకం తగ్గించడంతో బంగారం ధరలు దిగివచ్చాయి.

# కెనరా బ్యాంకు లాభం రూ.3,905.28 కోట్లు



**ముంబై, జులై 25:** కెనరా బ్యాంకు మొదటి త్రైమాసిక ఫలితాలను గురు వారం విడుదల చేసింది. నికర లాభం యేడాది ప్రాతిపదికన 10.5శాతం పెరిగి రూ.3,905.28 కోట్లుగా ఉన్న ట్లు ప్రకటించింది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన బ్యాంకు నికర లాభం 4శాతం వృద్ధి చెందిం ది. ఇదే క్రమంలో కంపెనీ అసెట్ క్వాలిటీ మెరుగుపడింది. ఈ క్రమంలో బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 4.14 శాతంగా ఉంది. అయితే గత యేడాది ఇదే కాలంలో నిరర్థక ఆస్తులు 5.15 శాతంగా ఉన్నట్లు బ్యాంకు నివేదించింది. అలాగే నికర ఎన్‌పిఎ నిష్పత్తి మార్చి త్రైమాసికంలో 1.27 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గింది. జూన్ 30 నాటికి స్థూల నిరర్థక ఆస్తులు రూ.40,356.38 కోట్లుగా ఉన్నాయి. రిపోర్టింగ్ త్రైమాసికంలో బ్యాంకు మొత్తం దేశీయ డిపాజిట్ వార్షిక ప్రాతిపదికన 11.47శాతం పెరిగి రూ.12.31 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే బ్యాంకు టర్మ్ డిపాజిట్లు యేడాదికి 4.82 శాతం పెరిగి రూ.8.50 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందులో రిటైల్ టర్మ్ డిపాజిట్ రూ.5.15 లక్షల కోట్లుగా ఉన్నట్లుబ్యాంకు నివేదించింది.బ్యాంకు దేశీయ స్థూల అడ్వాన్సులు యేడాది కి 9.17 శాతం పెరిగి రూ.9.21 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యవసాయం, అనుబంధ అడ్వాన్సులు 8.14 శాతం పెరిగి రూ.2.53 లక్షల కోట్లకు చేరుకున్నా యి. ఈ క్రమం లో మార్కెట్లు ముగిసే సమయానికి కెనరా బ్యాంకు స్టాక్ ధర ఎన్ఎస్ఇలో రూ.112 వద్ద ప్రయాణాన్ని ముగించింది.

## క్షీణించిన యాక్సిస్ బ్యాంకు షేరు



**ముంబై, జులై 25:** దేశంలో ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీ పతనాన్ని చవిచూసింది. ఇంట్రాడేలో స్టాక్ ఎన్ఎసఇలో టాప్ లూజర్ స్టాక్‌గా కొనసాగింది. ఈ క్రమంలో స్టాక్ 7శాతానికిపైగా పతనాన్ని నమోదు చేసింది. వాస్తవా నికి గురువారం యాక్సిస్ బ్యాంకు షేర్లను ఇన్వెస్టర్లు విక్రయించడం షేర్లపై భారీ ఒత్తిడిని కలిగిస్తోంది. దీనికి కారణాలను పరిశీలిస్తే కంపెనీ బుధవారం స్టాక్ మార్కెట్లు ముగించిన తర్వాత ప్రక టించిన మొదటి త్రైమాసిక ఫలితాలని తెలుస్తోంది. ఈ ఫలితాల్లో మార్కెట్ల అంచనాలకు అనుగుణంగా లాభాలు వచ్చినప్పటికీ, కంపెనీ అసెట్ క్వాలిటీతగ్గడం పెద్ద ఆందోళ నలు కలిగిస్తోంది. దీని ఫలితంగా మొదటి త్రైమాసికం తర్వాత బ్యాంక్ క్రెడిట్ ఖర్చులు పెరుగుతాయని బ్యాంక్ అంచనా వేస్తోంది. కంపెనీ మొదటి త్రైమాసికం నివేదిక ప్రకారం కార్పొరేట్ లోన్ పోర్ట్‌ఫోలియోలో తక్కువ రికవరీలతో పాటు అప్‌గ్రేడ్‌ల కారణంగా క్రెడిట్ ఖర్చుల్లో దాదాపు 55శాతం పెరుగుదల జరిగిందని మేనేజ్‌మెంట్ సూచిం చింది. ప్రధానంగా రికవరీలు మందగించడం వల్ల బ్యాంకు ఆర్థిక దృకనపథంపై మరింత ఒత్తిడి పడుతుందని ఇన్వెస్టర్లు, మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. నికర నిరర్థక ఆస్తుల్లో పెరుగుదల వృద్ధిపై ఆందోళనలు పెంచుతోందని వారు అభిప్రాయపడు తున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.